జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 16 ఆగస్టు 2025 | సంపుటి: 18 | సంచిక: 161 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , శ్రావణ మాసము , దక్షణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:06 AM , సూర్యాస్తమయం : 06:41 PM. దిన ఆనందాది యోగము : వజ్ర యోగము , ఫలితము:దృడ సంకల్పముతో కార్యజయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఉక్రెయిన్ యద్ధం ఆపితేనే రష్యాతో వాణిజ్యం

**పుతిన్‌తో భేటీకి ముందు ట్రంప్ కీలక వ్యాఖ్యలు**

వాషింగ్టన్,ఆగస్ట్15(ప్రజాజ్యోతి): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అలాస్కా వేదికగా భేటీ-కానున్నారు. సమావేశం కోసం ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో బయల్దేరే ముందు మీడియాతో మాట్లాడుతూ ట్రంప్ కీలక వ్యాఖ్యలు

మిగతా1 2లో..

## మాదాపూర్‌లో ఫెర్టిలిటీ సెంటర్ల గుట్టురట్టు

**ఆంధ్రాకు చెందిన తల్లీ కొడుకుల అరెస్ట్**

హైదరాబాద్,ఆగస్ట్15(ప్రజాజ్యోతి): డాక్టర్ నమ్రత తరహాలోనే మరో ఆస్పత్రి గుట్టును పోలీసులు రట్టు చేశారు. హైదరాబాద్‌లోని మాదాపూర్ లో అక్రమంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఫెర్టిలిటీ-కేంద్రాల గుట్టు- రట్టయింది. మాదాపూర్‌లోని రెండు

మిగతా 2లో..



## ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌ను దెబ్బతీసాం



- రక్షణ విషయంలో కేంద్రం కీలక నిర్ణయం
- మిషన్ సుదర్శన్ చక్ర ప్రకటన
- యువతకు పిఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన
- దీపావళి నుంచి జిఎస్టీ సవరణలు అమలు
- ఎర్రకోటపై జెండా ఆవిష్కరించి ప్రసంగించిన ప్రధాని
- దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య వేడుకలు
- అభినందనలు తెలిపిన అమెరికా, రష్యా తదితర దేశాలు

న్యూఢిల్లీ,ఆగస్ట్15(ప్రజాజ్యోతి): రక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకొంది. భారత్‌ను ఎలాంటి ముప్పు నుంచైనా రక్షించేం దుకు వీలుగా మిషన్ సుదర్శన్ చక్రను ప్రధాని మోదీ ప్రకటించారు. వచ్చే పదేళ్లలో దేశీయ సాంకేతికతతో అభివృద్ధి చేయనున్న

మిగతా 2లో..

## రాజ్‌భవన్ ఎట్‌హోమ్‌కు సీఎం రేవంత్ హాజరు

హైదరాబాద్,ఆగస్ట్15(ప్రజాజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాజ్‌భవన్‌లో ఎట్‌హోం కార్యక్రమం జరిగింది. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఇచ్చిన తేనీటి విందుకు సీఎం రేవంత్‌రెడ్డి , డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్కతో పాటు- పలువురు మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. కార్యక్రమానికి హాజరైన వారి వద్దకు గవర్నర్, సీఎం వెళ్లి పలకరించారు. ఏటా స్వాంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇలా కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.



# సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన

- ఆలోచనలో స్పష్టత.. అమలులో పారదర్శకత
- రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యంతో పరిపాలన
- అధికారం చేపట్టగానే ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం
- ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలకు పెద్దపీట
- 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం
- 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ
- తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు
- డ్రగ్స్‌పై దాడితో యువతను మత్తు నుంచి విముక్తి చేస్తున్నాం
- గోల్కొండ కోటలో త్రివర్ణ పతకాం ఎగురేసిన సీఎం రేవంత్

సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన అని, దీనికి చరిత్రే సాక్ష్యం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ.. తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్‌గా నిలబెట్టాం అని చెప్పారు. ద్విముఖ విధానంతో తమ ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. తమ ఆలోచనలో స్పష్టత ఉందని, అమలులో పారదర్శకత ఉందన్నారు. అందరినీ కలుపుకుని, అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని తాము ఎంచుకున్నాం అని సీఎం చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని సీఎం రేవంత్ ఆవిష్కరించారు. పోలీసుల గౌరవవందనం స్వకీరంచారు. అంతకుముందు అమరవీరులకు నివాళి అర్పించారు.

హైదరాబాద్,ఆగస్ట్15(ప్రజాజ్యోతి): భారత ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..దేశ స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలు త్యాగం చేసిన మహనీయులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది. అహింసే అస్త్రంగా మహా సంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసింది. మహాత్ముడి సారథ్యంలో బయట శత్రువులైన బ్రిటీషర్లపై యుద్ధం గెలిచాం. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ

మిగతా 2లో..



## నీటి వాటాల విషయంలో రాజీలేదు

- కృష్ణ,గోదావరి జలాలను పూర్తిగా వినియోగిస్తాం
- హైడ్రాతోనే హైదరాబాద్‌కు రక్షణ
- కాళేశ్వరంతో అప్పులకుప్ప చేసిన గత ప్రభుత్వం
- గోల్కొండ కోటపైనుంచి సీఎం రేవంత్ ప్రసంగం

హైదరాబాద్,ఆగస్ట్15(ప్రజాజ్యోతి): కృష్ణా గోదావరి జలాల్లో మన వాటాల సాధనలో రాజీ పడబోమని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యంతో జరిగిన నష్టాన్ని భర్తీ చేస్తూనే.. శాశ్వత హక్కుల సాధనలో విజయం సాధించేలా ప్రభుత్వం వ్యూహాత్మక ప్రణాళికతో పని చేస్తుందన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటా విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. నీటి కోసమే ప్రత్యేక రాష్ట్రాన్ని

మిగతా 2లో..



# పారదర్శకతతోనే అభివృద్ధి పరుగులు

- హైదరాబాద్ అభివృద్ధిలో ఎందరిదో పాత్ర
- పెట్టుబడుల కోసం తిరుగుతూ..సొంతవారిని వదులుకుంటామా
- క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్

హైదరాబాద్,ఆగస్ట్15(ప్రజాజ్యోతి): ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలని, అప్పుడే అభివృద్ధి పరుగులు పెడుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ హైటెక్స్‌లో క్రెడాయ్ ప్రాపర్టీ షోను ఆయన ప్రారంభించారు. మూడు రోజుల పాటు- ఈ ప్రాపర్టీ షో కొనసాగనుంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. శతాబ్దాలుగా సాగిన హైదరాబాద్ అభివృద్ధిలో ఎంతో మంది పాత్ర ఉందన్నారు. పాలకులు మారినా పాలసీ పెరాలసిస్ లేకపోవడంతో అభివృద్ధి కొనసాగిందని చెప్పారు. రాష్ట్రాభివృద్ధిని పణంగా పెట్టే ఎలాంటి నిర్ణయాలను ఈ ప్రభుత్వం తీసుకోదు. పెట్టుబడులకు రక్షణ కల్పించడమే కాదు.. లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత నాది. దేశ విదేశాలు తిరుగుతూ పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తున్నాం. స్వదేశీ పెట్టుబడుల విషయంలో

మిగతా 2లో..



## కాశ్మీర్ క్లౌడ్ బరస్ట్ ఘటనలో 60కి చేరిన మృతులు

**మరో వందమందికి తీవ్ర గాయాలు**

**కొనసాగుతున్న సహాయక చర్యలు**

శ్రీనగర్,ఆగస్ట్15(ప్రజాజ్యోతి): జమ్మూకశ్మీర్ కొండల్లో ఆకస్మిక వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 60కి చేరుకుంది. గురువారం అమాంతంగా వరద ఉధృతి రావడంతో ప్రజలు కొట్టుకు

మిగతా 2లో..

## నాగాలాండ్ గవర్నర్ గణేశన్ మృతి

చెన్నై,ఆగస్ట్15(ప్రజాజ్యోతి): నాగాలాండ్ గవర్నర్ లా గణేశన్ కన్నుమూశారు. శుక్రవారం చెన్నైలోని అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తన 80వ ఏట మృతి చెందారు. ఇటీవలే ఆగస్టు 8న చెన్నైలోని తన ఇంట్లో కిందపడటంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. అప్పటి నుంచి అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన తుదిశ్వాస విడిచారు. గణేషన్ తమిళనాడు బీజేపీకి చెందిన సీనియర్ నేత. ఆర్ఎస్ఎస్ నేపథ్యం కూడా ఉంది

మిగతా 2లో..

# రాహుల్‌కు కనీస అవగాహన లేదు

- ఓట్ల చోరీ జరిగితే బిజెపి సీట్లు ఎందుకు తగ్గుతాయి
- ఇండియా కూటమి సీట్లు ఎలా పెరిగాయి
- తెలంగాణ, కర్నాటకలో కాంగ్రెస్ ఎలా గెలుస్తుంది
- కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటు విమర్శలు



హైదరాబాద్,ఆగస్ట్15(ప్రజాజ్యోతి): ఓట్ల చోరీకి, భాజపాకు ఏం సంబంధమని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. తాము ఓట్ల చోరీ చేస్తే తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచేదా అని నిలదీశారు. హైదరాబాద్ యూసుఫ్‌గూడలో భాజపా సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగా'ర్యాలీలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావుతో కలిసి బండి సంజయ్ పాల్గొన్నారు. ఓట్ల చోరీ జరిగితే.. ఇండి కూటమికి 230 ఎంపీ సీట్లు- వచ్చేవా? భాజపాకు 240 ఎంపీ సీట్లు- మాత్రమే ఎందుకు వస్తాయన్నారు. ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. అందుకే కాంగ్రెస్ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా మారిందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. తెలంగాణలో తిరంగా ర్యాలీలు ఘనంగా నిర్వహించారని మంత్రి బండి సంజయ్ తెలిపారు. ఈ ర్యాలీలో విద్యార్థులు,

మిగతా 2లో..

# సంపాదకీయం

## ప్రకృతి ప్రకోపానికి బలవ్వాల్సిందేనా!

క్లౌడ్ బరస్ట్ ..ఈ మధ్య కొత్తగా వింటున్నదేమీ కాదు. క్యుములో నింబస్ మేఘాలు ఉరుము ఉరిమినట్లుగా కురియడంతో ఒకేచోట కుండపోత వానగా వస్తోంది. ఉమ్మడి ఎపిలో ఈ క్యుములో నింబస్ మేఘాల వల్లనే అప్పటి సిఎం రాజశేర్ రెడ్డితో పాటు, అయన పరివారం మృత్యువాత పడింది. ఇదంతా కేవలం ప్రకృతి విధ్వంసం వల్ల జరుగుతున్న విపరిణామంగా చూడాలి. మనం నిత్యం కొండలను గుట్టలను కొట్టేస్తున్నాం. అడవులను నరికేస్తున్నాం. కాశ్మీర్ ,ఉత్తరాఖండ్, కేరళ, హిమాచల్, ఎపి, తెలంగాణ ఇలా రాష్ట్రం ఏదైనా ప్రకృతిని నాశనం చేయడం వల్లనే ఉత్పాతాలు జరుగుతున్నాయి. వాటినుంచి మనం గుణపాఠం నేర్చుకోవడం లేదు. అడ్డుకునే ప్రయత్నాలు చేయడం లేదు. ఈక్రమంలో తాజాగా జమ్మూకశ్మీర్ కొండల్లో ఆకస్మిక వరదల కారణంగా 60 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 100 మందికి గాయాల పాలయ్యారు. జమ్మూలో గురువారం మేఘ విస్ఫోటం విరుచుకుపడింది. ఫలితంగా మచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులు బలయ్యారు. ఒక్కసారిగా వచ్చి పడిన ఆకస్మిక వరదతో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గల్లంతయ్యారు. పలు భవనాలు, దుకాణాలు తుడిచిపెట్టుకుపోయాయి. వరదల కారణంగా తీవ్ర విషాదం నెలకొనడంతో మచైల్ మాతా దేవి యాత్రను నిలిపివేశారు. ఇకపోతే ఉత్తరాఖండ్‌లో ఖీర్‌గంగా నది మెరుపు వరదతో ధరాలీ పట్టణంపై విరుచుకుపడిన తీరును కూడా చూశాం. ఎగువ ప్రాంతాల్లో జరిగిన క్లౌడ్ బరస్ట్ కారణంగా అనూహ్య స్థాయిలో భారీ వరద చోటుచేసుకుంది. వరద ధాటికి ధరాలీ పట్టణంలోని దాదాపు సగభాగం కొట్టుకుపోయింది. కొన్ని అడుగుల మేర పేరుకుపోయిన బురద తప్ప అక్కడ ఉన్నట్టి ఇళ్లు, హోటళ్లు, దుకాణాలు వంటివి ఏవీ ప్రస్తుతం కనిపించడం లేదు. వరద ధాటికి మూడు నాలుగు అంతస్తుల భవనాలు పేకమేడల్లా కూలిపోయాయని, యాత్రికుల కోసం నిర్మించిన 20-25 హోటళ్లు, పలు హోం స్టేలు ప్రస్తుతం కనపడటం లేదని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. అధికారిక సమాచారం ప్రకారం 40 నుండి 50 ఇళ్లు కొట్టుకుపోయాయి. ఐదుగురు మరణించారు. ఉత్పాతం చోటు-చేసుకున్న సమయంలో పర్యాటకులు ఎవరైనా ధరాలీలో ఉన్నారా ఉంటే వారి పరిస్థితి ఏమిటి? అన్న దానితో పాటు-, స్థానికులందరూ క్షేమంగా ఉన్నారా అన్న అంశంపై కూడా స్పష్టత రావడం లేదు. దుర్ఘటన జరిగిన వెంటనే సమీపంలోని హర్సిల్‌లో ఉన్న సైనిక బృందాలు అక్కడికి చేరుకున్నాయి. ఆ సైనిక క్యాంపునకు చెందిన వారే 10 మంది వరద ధాటికి గల్లంతు కావడం గమనార్హం. మిగిలిన సైన్యం తమ శక్తి మేరకు సహాయ కార్యక్రమాలు చేపట్టారు. క్లౌడ్ బరస్ట్ కారణంగా రహదారులు ధ్వంసం కావడం, నిరవధికంగా కురుస్తున్న వర్షంతో హెలికాప్టర్ ప్రయాణానికి వాతావరణం అనుకూలించకపోవడం వంటి పరిస్థితులు దాపురిస్తున్నాయి. దుర్ఘటన జరిగిన తరువాత కూడా ఆ ప్రాంతంలో అధిక వర్షపాతం కురవడం కానీ, క్లౌడ్ బరస్ట్ వంటి ఉత్పాతాలు చోటు చేసుకోవడం చూస్తున్నాం. ఖీర్‌గంగ ఇలా ఉప్పొంగడం ఇదే మొదటిసారి కాదు. ఇటీవల కాలంలో 2018లో, 2021లో కూడా ఈ నదికి భారీగా వరదలు వచ్చి, తీవ్ర నష్టం వాటిల్లింది. 1835లో అతి పెద్ద వరద ఈ నదికి వచ్చినట్లు చెబుతున్నారు. ఇప్పటి మాదిరే బురద వరద అప్పుడు కూడా ధరాలీని ముంచెత్తిందని, దాంతో అప్పటి పట్టణం పూర్తిగా ధ్వంసం అయిందని చెబుతున్నారు. ఆ శిధిలాలపైన ప్రస్తుత పట్టణం నిర్మాణ మైంది. ధరాలీకి ఎగువన ఖీర్ గంగా ప్రవాహాన్ని ఆనుకుని పెద్ద గడ్డిమైదానాలు, కొండలు, పాతకాలపు హిమాని నది శిధిలాలు ఉండటంతో వరదలు వచ్చిన ప్రతిసారీ బురద వెల్లువెత్తుతోందని జిల్లా అధికార యంత్రాంగం నిర్ధారించింది. మరోవైపు అభివృద్ధి పేరుతో పెద్దఎత్తున సాగుతున్న అడవుల విధ్వంసం కూడా ఉత్తరాఖండ్‌లో కొనసాగుతోంది. ఒక్క గత సంవత్సరంలోనే 998 హెక్టార్లలోని అటవీ ప్రాంతం నష్టపోయినట్లు అధికారిక నివేది వెల్లడించింది. 2021-24 మధ్య అటవీ ప్రాంతాల్లో 41 శాతం చెట్లను కోల్పోయినట్లు తాజాగా విడుదలైన ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా నివేదిక పేర్కొంది. విచ్చలవిడిగా సాగుతున్న ఈ తరహా విధ్వంసం కూడా ప్రకృతి ప్రళయాలకు కారణమౌతోంది. అదే విధంగా ఖీర్‌గంగా పొడవునా రక్షిత గోడ నిర్మించాలని స్థానిక ప్రజలు కొన్ని సంవత్స రాలుగా కోరుతున్నారు. అధికార యంత్రాంగం ఈ విషయాలపై దృష్టి సారిస్తే స్థానిక ప్రజలకు కొంత మేర ఊరట లభిస్తుంది.ఉమ్మడి ఎపిలోనూ వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వర్షం నీరు వస్తే పోయే దారులను ఆక్రమించి ఇళ్లు కట్టుకుంటున్నాం. దీంతో ఆకస్మిక వరదలు వస్తున్నాయి. మొన్నటికి మొన్న వరంగల్‌లో మరోమారు వర్షబీభత్సం సృష్టిం చింది. ఖమ్మంలో జోరుగా వర్షాలు పడుతున్నాయి. హైదరాబాద్ నగరంలో రోడ్లు చెరువులను తలపి స్తున్నాయి. చెరువులను మాయం చేసిన పాపానికి ఇలా తయ్యారయ్యింది. ఇకపోతే మూసీ ఆక్రమణల కారణంగా హైదరాబాద్‌లో మూసీ ఉధృతంగా ప్రవహించింది. పురానాపూల్ శ్మశాన వాటిక మునిగి పోయింది. గత రెండు రోజులుగా ఈ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా ఉమ్మడి ఎపిలో పలు ప్రాంతాలు మళ్లీ వరదలకు గురవుతున్నాయి. వివిధ జిల్లాల్లో చిన్నా పెద్దా జలపాతాలు పొంగి ప్రవహిస్తున్నాయి. ఇప్పుడు మనం చూస్తున్న వరదలు, వానలు సకాలంలో కురవక పోవడం, క్లౌడ్ బరస్ట్‌లు అన్నీ కూడా ప్రకృతి విధ్వంసానికి నిదర్శనాలు. పాలకులు వీటిపట్ల నిర్లక్ష్యంగా ఉంటున్నారు. ప్రజల్లో కూడా చైతన్యం రావడం లేదు. అందుకే వీటి విధ్వంసానికి మనం బలవ్వాల్సిందే.

## పారదర్శకతతోనే అభివృద్ధి పరుగులు

మొదటిపేజీ తరువాయి..

కొందరు అపోహాలు సృష్టిస్తున్నారు. విదేశీ సంస్థలను ప్రోత్సహించిన మేము.. ఈ దేశ వాసులను ఎందుకు ప్రోత్సహించమో ఆలోచించాలని అన్నారు. నేను మధ్యతరగతి మనస్తత్వం ఉన్న వ్యక్తిగా ఆలోచిస్తాను. ప్రజల సంపద కొల్లగొట్టి విదేశాలకు తరలించి దాచుకునే ఆలోచన నాకు లేదు. గత ప్రభుత్వం అధిక వడ్డీ రేట్లకు భారీగా రుణాలు తెచ్చింది. మేం హామీ ఇచ్చారు. ప్రతీ వ్యక్తిని సంతోష పెట్టకపోవచ్చు. నేను మధ్యతరగతి ఆలోచన ఉన్న వాణ్ణి, ఉన్నంతలో సర్దుకుపోయే తత్వం నాది. నేను ఓపెన్ మైండ్తో ఉన్నా. నాకు 10 ఆప్షన్స్.. మీకు ఒకటే ఆప్షన్. వైఎస్ ఔటర్ వేసినప్పుడు కూడా ఆరోపణలు చేశారు, అపోహలు సృష్టించారు. ఎవరు ఏం ఆలోచన చేసినా దాని వెనక ఎవరో ఒకరు బెనిఫిట్ అవుతారు. ఫోర్త్ సిటీ- అంటే.. కొందరు



పాత రుణాలను తక్కువ వడ్డీ రేట్లకు రీషెడ్యూల్ చేయించాం. మెట్రో రైలు విస్తరణ కోసం ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నాం. మహారాష్ట్రలో 40 విమానాశ్రయాలుంటే.. మనకు ఒక్కటే ఉంది. గత ప్రభుత్వం కొత్త విమానాశ్రయాల గురించి పట్టించుకోలేదు. మేం కేంద్రాన్ని ఎన్నోసార్లు సంప్రదించి రెండు విమానాశ్రయాలు సాధించాం. త్వరలోనే వరంగల్, ఆదిలాబాద్‌కు విమానాశ్రయాలు సాధిస్తాం. రీజినల్ రింగ్‌రోడ్డు, రీజినల్ రింగ్‌రోడ్డు రైలు రింగ్ కోసం కృషి చేస్తున్నామని రేవంత్ తెలిపారు. విదేశీ సంస్థలను ప్రోత్సహించిన తాము.. ఈ దేశ, రాష్ట్ర సంస్థలను ఎందుకు ప్రోత్సహించమో ఆలోచించాలన్నారు. మిమ్మల్ని ఎందుకు వదులుకుంటాం అని, అపోహాలు సృష్టించే వాళ్లతో ప్రయాణిస్తే ఇలాగే ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలని, అప్పుడే అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. పెట్టు-బడులకు రక్షణ కల్పించడమే కాదు, లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత తనది అని సీఎం ఫోర్ బ్రదర్స్ అంటున్నారు. మీరే కదా నా ఫోర్ బ్రదర్స్. మెట్రో విస్తరణ చేయకపోవడం వల్ల పదేళ్లు వెనక పడ్డం. డిల్లీ పోతున్నారు అని లెక్కలు వేస్తున్నారు. అనుమతులు ఇచ్చే వారు డిల్లీలోనే కదా ఉన్నది. సీఎంకి డిల్లీలో బంగ్లా ఎందుకు ఇచ్చారు. ఫార్మ్ హౌస్ లాగ వాడటానికి ఇవ్వలేదు' అని అన్నారు. కాళేశ్వరం కోసం 11.50కి వడ్డీకి అప్పులు తెచ్చారు. మనం తెస్తమా..?. కాళేశ్వరంపై తెచ్చిన అప్పులో 29 వేల కోట్ల అప్పు కట్టిన ఇప్పటి వరకు. డెట్ రిస్ట్రాక్షన్ ఇవ్వండి అని అడిగా. ప్రధాని మోదీతో మాట్లాడి 7.5 ఇంట్రెస్ట్ కి తగ్గించా. అది నా కమిట్‌మెంట్. జపాన్లో ఏ కంపెనీతో మాట్లాడినా పోర్ట్ కనెక్టివిటీ- అడుగుతున్నారు. 45 కిమీ మేర రింగ్ రోడ్డు ఉంది, 11 రేడియల్ రోడ్డులు ప్లాన్ చేస్తున్నాం. హైడ్రా ఎందుకు తెచ్చాం. చెరువులు మనమే మూసేస్తిమి. నీళ్ళు ఇంట్లకు రాకుంటే ఎటు- పోతాయి. యుద్ధం వచ్చినప్పుడు సైనికులే కాదు.. అక్కడక్కడ సామాన్యులు కూడా చనిపోతారు' అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.



## రాహుల్‌కు కనీస అవగాహన లేదు

మొదటిపేజీ తరువాయి..

ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారని చెప్పారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మూర్ఖత్వంతో జెండాలు ఎగురవేయనీయ లేదని ఆయన మండిపడ్డారు. ప్రధాని మోదీ వచ్చిన తరువాత ప్రతి ఒక్కరూ జెండా ఎగురవేసే కార్యక్రమాన్ని చేపట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం ప్రధాని మోదీ ఆలోచన అని పేర్కొన్నారు. మోదీ పాలనకు ముందు పరిస్థితి.. ఆ తర్వాత ఏమిటనేది ప్రజలు చూస్తున్నారని చెప్పారు. అవినీతి రహిత పాలన అందిస్తున్నారంటూ ప్రధాని మోదీపై ప్రశంసల వర్షం కురిపించారు. రెండు రాజ్యాంగాలు అవసరం లేదంటూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ పోరాటం చేశారని వివరించారు. ఓట్లు- గల్లంతు విషయంలో ఎన్నికల సంఘానికి, బీజేపీకి, ప్రధాని మోదీకి ఏం సంబంధమంటూ ఆయన ప్రశ్నించారు దీనిపై ఫిర్యాదు చేస్తే.. ఈసీ చర్యలు తీసుకుంటుందన్నారు. ఎన్నికల సంఘాన్ని తాము మేనేజ్ చేసేలా ఉంటే 240 ఎంపీ సీట్లకు ఎందుకు పరిమితమవుతామంటూ ప్రతిపక్షాలను బండి సంజయ్ సూటిగా ప్రశ్నించారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో ఒక్క ఇంట్లోనే 300 ఓట్లు ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ వాళ్లు 60 ఏళ్ళు దేశాన్ని దోచుకున్నారని.. దీనిపై తాము మీరు రిగ్గింగ్ చేశారని ఎప్పుడైనా అన్నామా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ వ్యవహారంతో కాంగ్రెస్ పార్టీ కుక్కలు చింపిన విస్తరి అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీహార్‌లో మీ పార్టీని నమ్మరని.. అక్కడ గెలిచేది బీజేపీనే అంటూ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వానికి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఇక మార్వాడీలు గో బ్యాక్ అనేది కొంతమంది కమ్యునిస్టులు, కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలతో కలిసి నేతలు ఆడుతున్న నాటకమని ఆయన అభివర్ణించారు. గుజరాతీలు, మార్వాడీలు సంపద దోచుకునేందుకు రాలేదన్నారు. వారు వ్యాపారాలు చేసుకుని రాష్ట్ర సంపదను పెంచేందుకు వస్తున్నారని వివరించారు. దమ్ముంటే నగరంలో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాల గురించి మాట్లాడాలంటూ రాజకీయ పార్టీలకు ఆయన సవాల్ విసిరారు. వాళ్ళ వల్లే బాంబు పేలుళ్లు జరుగు తున్నాయని ఆరోపించారు. మైనారిటీ-లు.. అన్ని వృత్తులలోని బీసీల పొట్ట కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్వాడీలు ఎవరి ఉత్పత్తులు దోచుకోవడం లేదని పేర్కొన్నారు. ఇది ఒక కుట్ర అని ఆయన అన్నారు. హిందూ సమాజం జాగృతం అవుతుందని.. ఆ క్రమంలో రోహింగ్యాలు గో బ్యాక్ అని తాము అంటామని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.



## ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌ను దెబ్బతీసాం

మొదటిపేజీ తరువాయి..

ఈ వ్యవస్థ కీలక ప్రదేశాలను కాపాడనుంది. 79వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధాని..ఇటీవలి ఆపరేషన్ సిందూర్, జీఎస్టీ, యువత కోసం కొత్త పథకం వంటి అనేక విషయాలను ప్రస్తావించారు. ఇది 140 కోట్ల మంది సంకల్ప పండగ అని, 75 ఏళ్లుగా రాజ్యాంగం మనకు మార్గదర్శనం చేస్తోందని దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. దేశ 79వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ... శుక్రవారం ప్రధాని మోడి న్యూఢిల్లీలో ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. దీనికిముందుగా త్రివిధ దళాల నుంచి ప్రధాని గౌరవ వందనం స్వీకరించారు. రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పించారు. జెండా ఆవిష్కరణ అనంతరం ప్రధానమంత్రి మాట్లాడుతూ .... ఇది సమైక్య భావనతో దేశం ఉప్పొంగే సమయం అని అన్నారు. కోట్ల మంది త్యాగాలతో మనకు స్వాతంత్య్రం వచ్చిందన్నారు. 75 ఏళ్లుగా రాజ్యాంగం మనకు మార్గదర్శనం చేస్తోందని, రాజ్యాంగ నిర్మాతల సేవలు మరువలేనివి అని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ధైర్యసాహసాలు ప్రదర్శించిన వీరజవాన్లకు సెల్యూట్ చేస్తున్నామన్నారు. మన సైనికులు ఊహకందనంత దారుణంగా శత్రువులను దెబ్బతీశారని ప్రశంసించారు. పహల్గాంలో దాడి చేసిన ఉగ్రవాదులకు గట్టి గుణపాఠం చెప్పాం అని మోడీ అన్నారు. సుదర్శన చక్రం గురించి వివరిస్తూ..ప్రతి పౌరుడు దీని కింద సురక్షితంగా ఉన్నట్లు భావిస్తారని ప్రధాని భరోసా ఇచ్చారు. మహాభారతంలోని శ్రీ కృష్ణుడి స్ఫూర్తితో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో దేశంలోని కీలకమైన మౌలిక వసతులను ముప్పు నుంచి రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో సాంకేతికత అభివృద్ధి విదేశాలపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గిస్తోందన్నారు. 2008 ముంబయి దాడులు సమీకృత భద్రతా ప్రణాళిక అవసరాలను పెంచాయన్నారు. దేశంపై దాడులు జరిగినప్పుడు మాత్రమే స్పందించేలా కాకుండా.. ముందే సంసిద్ధతతో ఉండాలన్నారు. పదేళ్ల క్రితం రక్షణరంగంలో స్వయంసమృద్ధిపై మన దేశం దృష్టిపెట్టిందని.. ఇప్పుడు దాని ఫలితాలను చూస్తోందని ప్రధాని మోదీ తెలిపారు. ప్రసంగం ముగిసిన అనంతరం ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాలలను కలిశారు. సుదర్శన్ చక్రను బహుళ అంచెల భద్రతా వ్యవస్థగా భావిస్తున్నారు. అత్యాధునిక నిఘా, సైబర్, పలు కీలక ప్రదేశాల రక్షణలు ఇందులో ఉండనున్నాయి. దీనిలో ప్రభుత్వ రక్షణ పరిశోధన సంస్థలు, ప్రైవేటు- కంపెనీల భాగస్వామ్యం ఉండనుంది.

## నీటి వాటాల విషయంలో రాజీలేదు

మొదటిపేజీ తరువాయి..

సాధించుకున్నామని కృష్ణా, గోదావరి నదుల్లో తెలంగాణ వాటాలోని ప్రతి చుక్కా నీటిని తీసుకుంటామని పేర్కొన్నారు. ఎవరి ఒత్తిడికి లొంగేది లేదు.. బెదిరేది లేదని.. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటాను తీసుకుని తీరుతామని తేల్చి చెప్పారు. 4 కోట్ల ప్రజల పక్షాన తెలంగాణ హక్కులను సాధించుకుంటామన్నారు. తెలంగాణకు నీరు ఇచ్చాకే మిగితా ఎవరి-కై-నా ఇచ్చేదన్నారు. ఎవరెన్నీ కుట్రలు చేసిన తిప్పికొట్టే బాధ్యత మాదని అన్నారు. హైదరాబాద్ తెలంగాణకు బలమని.. రాష్ట్ర రాజధానిలో సగర్వంగా మిస్ వరల్డ్ కాంపిటిషన్ నిర్వహించుకున్నామని గుర్తు చేశారు. ప్రపంచ నగరాలతో పోటీ- పడేలా హైదరాబాద్‌ను మరింత తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. తెలంగాణ గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేయాలని.. ఇందు కోసం తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంటరీని రూపొందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 డాక్యమెంటరీని ఈ ఏడాది డిసెంబర్ కల్లా రిలీజ్ చేసి జాతికి అంకితమిస్తామని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం గోదావరిలో కలిసిపోయిందని విమర్శించారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు హైడ్రాను అస్త్రంగా వాడుకుంటున్నాయని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు కురుసినప్పుడు గతంలో పరిస్థితికి, ఇప్పటి పరిస్థితికి భేరీజు వేడుకోండన్నారు. ఎంత భారీ వర్షం పడినా గంటా, రెండు గంటల వ్యవధిలోనే ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించి.. వరద నీటిని మళ్లించడంలో హైడ్రా బాగా పని చేస్తోందని ప్రశంసించారు. అక్రమ నిర్మాణాల విషయంలో చర్యలు తీసుకోవడం, చెరువుల పునరుద్ధరణలో హైడ్రా సమర్థవంతంగా పని చేస్తోందన్నారు. హైడ్రా అవసరాన్ని హైదరాబాద్ గుర్తిస్తోందని, హైడ్రాను బూచిగా చూపి రాజకీయ లబ్ది పొందాలనుకోవడం దుర్మార్గం అని విమర్శించారు. పేదలు మురికి కూపంలో జీవితాలు వెల్లదీయాలని సంకుచితంగా ఆలోచించే వాళ్లే హైడ్రాను వ్యతిరేకిస్తూ దానిని ఒక బూచిగా చూపిస్తూ పేదల్లో అలజడి సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని సీఎం మండిపడ్డారు.

# సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన

మొదటిపేజీ తరువాయి..

సారథ్యంలో ప్రజాస్వామ్య పాలనకు పునాదులు వేసుకున్నాం. ఆనాడు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చేసిన ప్రసంగం కోట్ల మంది భారతీయులను ఐక్యం చేసి, లక్ష్యం వైపు నడిచేలా చేసింది. కేవలం ప్రసంగాలు ఇవ్వడంతోనే సరిపెట్టలేదు, ఆ దిశగా కార్యచరణ తీసుకుని దేశ పురోగతికి బలమైన పునాదులు వేశారు. దృఢమైన ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద, గణతంత్ర దేశంగా భారత్‌ను నిలబెట్టడంలో గొప్ప రాజనీతిజ్ఞత ప్రదర్శించారు. పంచవర్ష ప్రణాళికల ద్వారా వ్యవసాయ, పారిశ్రామిక, వైజ్ఞానిక, సాంకేతిక రంగాల్లో దేశాన్ని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దారు. ఆ నాటి స్ఫూర్తిని, ఆ మహనీయుల వారసత్వాన్ని కొనసాగిస్తూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంలోనే అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యాలతో మేం పరిపాలన సాగిస్తున్నాం. స్వాతంత్య్రం సిద్ధించే సమయానికి దేశం అల్లకల్లోల పరిస్థితుల్లో ఉంది. శూన్యం నుండి మన ప్రయాణం మొదలైంది. శిఖరాలే లక్ష్యంగా సంకల్పం తీసుకుని మన పెద్దలు ఈ దేశాన్ని ముందుకు నడిపించారు. ఈ రోజు మనం చూస్తున్న ఆధునిక భారతం ఐదేళ్లలోనో, పదేళ్లలోనో సాధించిన విజయం కాదు. దీని వెనుక 79 ఏళ్ల కఠోర శ్రమ ఉంది. ఎందరో గొప్ప నాయకుల త్యాగం, చెమట, రక్తం ఉంది. ఈ సుదీర్ఘ ప్రస్థానం తర్వాతే నేడు మనం ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తున్నాం. వారు అందించిన ఈ ఘనమైన వారసత్వాన్ని విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లడం మన ముందున్న కర్తవ్యం. ఆ బాధ్యత నిర్వర్తించడంలో నేను సదా సిద్ధంగా ఉంటాను. ఆ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని సీఎం రేవంత్ చెప్పారు. 2023 డిసెంబర్ 7న మేము బాధ్యతలు స్వీకరించగానే రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం. ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలు, ఆశయాలకు అనుగుణంగా విధాన నిర్ణయాలు తీసుకున్నాం. రైతులు, మహిళలు, యువత భవితకు పెద్దపీట వేశాం. సామాజిక తెలంగాణ ఆవిష్కరణకు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నాం. కుల గణనతో బలహీనవర్గాల వందేళ్ల కలను నిజం చేశాం. ఎస్సీ వర్గీకరణతో దశాబ్ధాల నిరీక్షణకు తెరదించాం. ఇవి గొప్ప నిర్ణయాలు మాత్రమే కాదు.. అత్యంత సాహసోపేత నిర్ణయాలు కూడా. ఒక వైపు ప్రపంచ నగరాలతో పోటీ-పడే లక్ష్యాలు నిర్దేశించుకున్నాం. మరో వైపు పేదల ఆకాంక్షలు తీర్చే సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం. ద్విముఖ విధానంతో మా ప్రభుత్వం పాలన సాగిస్తోంది. మా ఆలోచనలో స్పష్టత ఉంది, అమలులో పారదర్శకత ఉంది. అందరినీ కలుపుకుని, అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని మేం ఎంచుకున్నాం. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్ గా నిలబెట్టాం. సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన, దీనికి చరిత్రే సాక్ష్యం. 70 ఏళ్లుగా పీడీఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తోంది. అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించింది. 13 వేల కోట్ల రూపాయల వ్యయంతో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం. ఈ రోజు ధనికులతో సమానంగా పేదవారు సన్న బియ్యంతో భోజనం చేస్తున్నారు. ఇది కేవలం ఆకలి తీర్చే పథకం కాదు.. ఆత్మగౌరవాన్ని చాటి చెప్పే పథకం. ఈ పథకం అమలు తీరును నేను స్వయంగా పర్యవేక్షించా. ఆ రోజు వారి కళ్లలో కనిపించిన ఆనందం, ఆత్మగౌరవం నాకు శాశ్వతంగా గుర్తుంటుంది. రేషన్ కార్డు ప్రజల ఆత్మగౌరవానికి మరో ప్రతీక. ఒక భరోసా.. భావోద్వేగం. ఆ భరోసా కోసం రాష్ట్ర ప్రజలు పదేళ్లు కళ్లు కాయలు కాచేలా ఎదురు చూశారు. ప్రజా ప్రభుత్వం వచ్చాకే ఆ ఎదురుచూపులకు పరిష్కారం లభించింది. ఈ ఏడాది జూలై 14 నుంచి రాష్ట్రం వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించాం. పదేళ్ల తర్వాత చేతిలో రేషన్ కార్డుతో రేషన్ షాపుల వద్ద సందడి కనిపిస్తోంది. పాడుబడి, మూతబడిన రేషన్ షాపుల తలుపులు మళ్లీ తెరుచుకున్నాయి. పేదవాడి ఆశలు, ఆకలి తీర్చే భరోసా కేంద్రంగా నేడు గ్రామాల్లో రేషన్ షాపు పూర్వ వైభవాన్ని సంతరించుకుంది. ఇది మేం తెచ్చిన మార్పు' అని సీఎం తెలిపారు. తెలంగాణ రైతుకు 2022 మే 6న వరంగల్ వేదికగా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని మేం మాట ఇచ్చాం. గత ఏడాది ఇదే ఆగస్టు 15న రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలోని 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి కొత్త చరిత్ర రాశాం. ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా, గత పాలకుల పాపాలు శాపాలై వెంటాడుతున్నా.. రైతుల విషయంలో రాజీ పడలేదు. తెలంగాణ రైతును రుణ విముక్తి చేసి, దేశంలో అత్యధిక పంట పండిచే దిశగా ప్రోత్సహించాం. ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయం ప్రకటించాం. కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు- రైతుల ఖాతాల్లో వేశాం. రాష్ట్రంలోని 70 లక్షల 11 వేల 184 మంది రైతులకు ఈ సాయం అందించాం. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 1.2 లక్షల మంది రైతులకు కూడా పెట్టు-బడి సాయం అందించాం. పండించిన పంటను కొనుగోలు చేస్తూ మేం ఉన్నామన్న భరోసా ఇస్తున్నాం. 7,178 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు- చేసి చివరి గింజ వరకు ధాన్యం కొన్నాం. సన్నాలకు క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తున్నాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. వ్యవసాయానికి ఉచిత విద్యుత్లో భాగంగా 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. దీని కోసం రూ.16,691 కోట్ల సబ్సిడీని విద్యుత్తు సంస్థలకు చెల్లిస్తున్నాం. ఇది రైతుల పట్ల, వ్యవసాయం పట్ల మాకున్న చిత్తశుద్ధి. మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యవసాయ చరిత్రను తిరగ రాశాం. అన్నదాతల సంక్షేమానికి రూ.1 లక్ష 13 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేశాం. తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. దీనికి రూ.22,500 కోట్లు- వెచ్చిస్తున్నాం. రాష్ట్రంలోని నాలుగు ఐటీ-డీఏ ప్రాంతాల్లో 22,016 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. సామాజిక న్యాయం కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉంది. స్థానిక సంస్థలలో, విద్యా, ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లులను శాసనసభలో ఆమోదించుకున్నాం. 50 రోజుల పాటు- సమగ్ర కులగణనను యజ్ఞంలా చేపట్టాం. దీని ఆధారంగా వారికి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించాం.

## మాదాపూర్‌లో ఫెర్టిలిటీ సెంటర్ల గుట్టురట్టు

మొదటిపేజీ తరువాయి..

ఆస్పత్రుల్లో అక్రమంగా సరోగసి, ఎగ్ ట్రేడింగ్ నిర్వహిస్తున్నట్లు- పోలీసులకు సమాచారం అందింది. ఈ క్రమంలోనే ఫెర్టిలిటీ- కేంద్రాలపై పోలీసులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ఏపీకి చెందిన నర్రెద్దుల లక్ష్మి, ఆమె కుమారుడు నరేందర్‌రెడ్డిని అరెస్టు చేశారు. లక్ష్మి గతంలో ఎగ్ డోనర్, సరోగేట్ మదర్‌గా పని చేసినట్లు- సమాచారం. డబ్బు అవసరం ఉన్న పేద మహిళలను ఎంచుకున్న తల్లీ కొడుకులు ఎగ్ డోనర్, సరోగసి మదర్‌గా ఒప్పందాలు చేసి డబ్బు సంపాదిస్తున్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు. లక్ష్మి రెడ్డి మహారాష్ట్రలో మానవ అక్రమ రవాణా కేసులో నిందితురాలిగా ఉన్నారు.

## ఉక్రెయిన్ యుద్ధం ఆపితేనే రష్యాతో వాణిజ్యం

మొదటిపేజీ తరువాయి..

చేశారు. ఉక్రెయిన్‌తో యుద్ధం ఆపే వరకు రష్యాతో వ్యాపారాలు చేయబోమని స్పష్టం చేశారు. సమావేశానికి పుతిన్ కొంతమంది రష్యా వ్యాపారులను వెంటతీసుకొస్తున్నట్లు- తెలిసింది. వాళ్లు అమెరికాతో వ్యాపారం చేయాలని భావిస్తున్నారు. ఇది చాలా మంచి విషయం. అయితే, ఉక్రెయిన్‌తో యుద్ధానికి ముగింపు పలికిన తర్వాతే వ్యాపారాల గురించి చర్చలుంటాయి. చర్చలు సాఫీగా సాగనిస్తే తప్పకుండా పురోగతి ఉంటు-ంది. లేదంటే చర్చలు తొందరగా ముగుస్తాయి. మేమిద్దరం చాలాకాలంగా రాజకీయాల్లో ఉన్నాం. ప్రస్తుతం దేశాధ్యక్షులుగా కొనసాగుతున్నాం. ఈ చర్చల ద్వారా కచ్చితంగా మంచి ఫలితాలు ఉంటాయని భావిస్తున్నా అని ట్రంప్ అన్నారు. మరోవైపు రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రస్తుతం మగడాన్‌లో స్థానిక ప్రభుత్వాధికారులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. మాస్కో నుంచి మగడాన్‌కి 8 గంటలు విమానంలో ప్రయాణించాల్సి ఉంటు-ంది. అక్కడి నుంచి అలాస్కాకు మరో నాలుగు గంటల సమయం పడుతుంది. -టైమ్ జోన్ వల్ల పుతిన్ రెండుసార్లు శుక్రవారంలోనే ఉండనున్నారు. ప్రస్తుతం మగడాన్‌లో శుక్రవారం సాయంత్రం 6 గంటలు అవుతుండగా.. అలాస్కాలో శుక్రవారం ఉదయం 7 గంటలు అవుతోంది. ట్రంప్-పుతిన్ భేటీ-పై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మరోసారి స్పందించారు. 'ఇది యుద్ధాన్ని ముగించాల్సిన సమయం. దీనికి అవసరమైన చర్యలను రష్యా చేపడుతుందని భావిస్తున్నాం. అమెరికా మంచి విషయం చెబుతుందని ఆశిస్తున్నాం'అని జెలెన్‌స్కీ సోషల్‌మీడియాలో పోస్టు పెట్టారు.

## కాశ్మీర్ క్లౌడ్ బరస్ట్ ఘటనలో 60కి చేరిన మృతులు

మొదటిపేజీ తరువాయి..

పోయారు. ఈ ఘటనలో మరో 100 మందికి గాయాలైనట్లు- సీఎం ఒమర్ అబ్దుల్లా వెల్లడించారు. గల్లంతైన వారి కోసం రెండోరోజు ఆపరేషన్ కొనసాగుతోందన్నారు. ప్రధాని మోదీ ఫోన్ చేసి పరిస్థితుల గురించి ఆరా తీసినట్లు- చెప్పారు. అయితే, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు- భావిస్తున్నారు. జమ్మూలో గురువారం మేఘ విస్ఫోటనం విరుచుకుపడింది. ఫలితంగా మచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులు బలయ్యారు. ఒక్కసారిగా వచ్చి పడిన ఆకస్మిక వరదతో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గల్లంతయ్యారు. పలు భవనాలు, దుకాణాలు తుడిచిపెట్టు-కుపోయాయి. వరదల కారణంగా తీవ్ర విషాదం నెలకొనడంతో మచైల్ మాతా దేవి యాత్రను నిలిపివేశారు. అయితే స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఘటనా సమయంలో అక్కడ దాదాపు 1200 మంది ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. కిశ్త్వాడ్‌లో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరం చేయడంలో భాగంగా ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అక్కడకు చేరుకున్నాయి. ప్రతికూల వాతావరణం కారణంగా హెలికాప్టర్లు వెళ్లడం లేదని అధికారులు వెల్లడించారు. దీంతో సహాయక బృందాలు రోడ్డు మార్గాన్ని ఎంచుకున్నాయన్నారు. పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్, స్థానిక స్వచ్ఛంద సంస్థలతోపాటు- దాదాపు 300 మంది సైనిక బృందం రెస్క్యూ ఆపరేషన్‌లో నిమగ్నమైంది. ఇప్పటివరకు లభ్యమైన మృతదేహాల్లో 21 మందిని గుర్తించినట్లు- అధికారులు వెల్లడించారు.

## నాగాలాండ్ గవర్నర్ గణేశన్ మృతి

మొదటిపేజీ తరువాయి..

ఆయనకు. 2023 ఫిబ్రవరి 19 నుంచి నాగాలాండ్ గవర్నర్ గా పనిచేస్తున్నారు. నాగాలాండ్ కు పనిచేసిన వారిలో ఆయన 19వ గవర్నర్. అంతకు ముందు ఆయన మణిపూర్ కు 17వ గవర్నర్ గా కూడా పనిచేశారు. 2021 ఆగస్టు 27 నుంచి 2023 ఆగస్టు 19 మధ్య కాలంలో మణిపూర్ గవర్నర్ గా పనిచేశారు. అదే విధంగా 2022 జులై 18 నుంచి 2022 నంబర్ 17 మధ్య కాలంలో వెస్ట్ బెంగాల్ గవర్నర్ గా అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. గవర్నర్ పదవులు చేపట్టక ముందు ఆయన రాజ్య సభ సభ్యునిగా పనిచేశారు. మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభ ఎంపీగా కొనసాగారు. గణేషన్ 1945 ఫిబ్రవరి 16న బ్రాహ్మణ కుటు-ంబంలో ఇలక్కుమిరకవన్, అలమేలు దంపతులకు జన్మించారు. చిన్నతనంలో తండ్రి మరణించడంతో అతని అన్న దగ్గర ఉండి చదువుకున్నారు. ఆ తర్వాత ఆర్ఎస్ఎస్ లో జాయిన్ అయ్యి ప్రచారక్ గా పనిచేశారు. తమిళనాడులో బీజేపీ పార్టీ బలోపేతానికి నిర్విరామంగా కృషి చేసిన గణేషన్ మృతి తీరని లోటని బీజేపీ వర్గాలు భావిస్తున్నాయి.

## ఖానాపూర్‌లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

– అలరించిన చిన్నారుల ర్యాలీ – పాఠశాలల్లో సాంస్కృతి కార్యక్రమాలు



**ఖానాపూర్ ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)** : 79వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్ క్యాంపు కార్యాలయంలో తహసిల్ కార్యాలయంలో ఎమ్మార్వో సుజాత మున్సిపల్లో కమిషనర్ సుందర్ సింగ్ మండల పరిషత్‌లో ప్రత్యేక అధికారి జీవరత్నం పోలీస్ స్టేషన్లో సిఐ అజయ్ ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ వంశీతో పాటు వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో బిజెపి టిఆర్ఎస్ యువ జన సంఘాలు కుల సంఘాలు మెడికల్ కిరాణా అసోసియేషన్ ఆటో యూనియన్ కార్మిక సంఘాలు ఆయా ముఖ్యులచే త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థుల ర్యాలీ వివిధ రకాలుగా స్వతంత్ర అమరవీరులు గాంధీ సుభాష్ చంద్రబోస్ వివేకానంద తో పాటు భారతమాత వేషాధారణతో పట్టణంలోని పలు వీధుల్లో బోలో స్వతంత్ర భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ ఆయా స్కూల్ యూనిఫాంలో విద్యార్థిని విద్యార్థులు ఆకట్టుకున్నారు అనంతరం ఆయా పాఠశాలల్లో సంస్కృత కార్యక్రమాలు పాటల పాటల పోటీలలో గెలుపొందిన విద్యార్థుల విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## యువత సామాజిక సేవలో ముందుండాలి

– తహసిల్దార్ సరిత



**లక్ష్మణ చాంద, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)** : యువత సామాజిక సేవలో పాల్గొని ముందుండాలని తహసిల్దార్ సరిత అన్నారు. శుక్రవారం రోజున 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఇటీవల శ్రమదానం తో రోడ్లపై పడిన గుంతలను పూడ్చివేసి నేటి యువతకు ఆదర్శంగా నిలిచిన లక్కల రజనీకాంత్ ను గ్రామపంచాయతీ తరఫున నాయకులు, గ్రామస్తులతో కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**లక్ష్మణ చాంద, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)** : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో శుక్రవారం రోజున ఎస్సై జి. శ్రీనివాస్ 79వ స్వాతంత్ర దినోత్సవ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసు బలగాల సత్కార గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతు స్వాతంత్రం కోసం పోరాడిన యోధుల త్యాగాలను కొనియాడారు. దేశం కోసం ఎంతోమంది ప్రాణాలు అర్పించిన మహనీయుల రుణం ఎప్పటికీ తీర్చలేమని వారి ఆశయ సాధన కోసం పాటుపడాలని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని చట్టవ్యవస్థను కాపాడటం మన అందరి బాధ్యత. ప్రతి పోలీసు ఉద్యోగి ప్రజల భద్రత కోసం, న్యాయ పాలన కోసం, కట్టుబడి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## 34వ వార్డ్ శాంతినగర్‌లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)** : అదిలాబాద్ పట్టణంలోని ని 34 వ వార్డు శాంతినగర్లో లో శుక్రవారం రోజున 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. 34 వ వార్డ్ కాంగ్రెస్ నాయకులు మన్సూర్ అహ్మద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతు స్వాతంత్రం కోసం పోరాడిన యోధుల త్యాగాలు మరువలేనివని, దేశం కోసం ఎంతో మంది ప్రాణాలు అర్పించిన మహనీయుల రుణం మనం ఎప్పటికీ తీర్చలేమని, కానీ వారి ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు పాటు పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ కార్యదర్శి అడేల్లు, విలాస్ రెడ్డి, జీవన్ రెడ్డి, అనుముల ఊషన్న, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మగదుం అహ్మద్, షేక్ సాజిద్, అబ్బాస్ అహ్మద్ పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాల ఝురి పూనాగూడలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)** : అదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని ఝురి పూనాగూడ బాలుర ఆశ్రమ పాఠశాల లో శుక్రవారం రోజున 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రధాన ఉపాధ్యాయురాలు సరస్వతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతు స్వాతంత్రం కోసం పోరాడిన యోధుల త్యాగాలు మరువలేనివని, దేశం కోసం ఎంతో మంది ప్రాణాలు అర్పించిన మహనీయుల రుణం మనం ఎప్పటికీ తీర్చలేమని, కానీ వారి ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు పాటుపడాలని అన్నారు. విద్యార్థులకు మిఠాయిలు చాక్లెట్లు పంచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఫిజికల్ డైరెక్టర్ రాథోడ్ శ్రీనివాస్, సాంబన్న రాథోడ్ కిషన్, పోతాన్న, భోజరెడ్డి, రాములు, ఆడే ధర్మ సింగ్, గంగయ్య కమలాకర్, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

### జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు







**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15, (ప్రజాజ్యోతి)** : జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జాతీయ జెండాను ఎగురవేశారు. పాఠశాల విద్యార్థులతో కలిసి జాతీయ గీతాలపన చేశారు. అంతకుముందు పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కలెక్టర్ మిఠాయిలు, బహుమతులు అందజేశారు. అనంతరం జిల్లా పరిషత్ కార్యాలయంలో కలెక్టర్ జాతీయ జండాను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో అదనపు కలెక్టర్‌లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, కలెక్టర్ క్యాంపు కార్యాలయ అధికారులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి

కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15, (ప్రజాజ్యోతి)** : భారీ వర్షాలు కురిసి ప్రాజెక్టులు నిండితే అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. గురువారం సాయంత్రం కడెం ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, రాబోవు రోజుల్లో అధిక వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిందని, ప్రాజెక్టు అధికారులు భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రాజెక్టు మట్టాన్ని ఎప్పటికప్పుడు గమనిస్తూ అవసరమైన మేరకు గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదలని సూచించారు. ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం, ప్రస్తుతం ప్రాజెక్టులో ఉన్న నీరు, ప్రాజెక్టులోకి వచ్చి చేరుతున్న నీరు, దిగువకు వదులుతున్న నీటి వివరాలను ప్రాజెక్టు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని గేట్లను ఎత్తవలసిన పరిస్థితి ఏర్పడినట్లయితే, ప్రాజెక్టు దిగువన ఉన్న అన్ని గ్రామాలను అప్రమత్తం చేయాలన్నారు. ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో భారీ వర్షాలపై టామ్ టామ్ చేసి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. గేట్లను ఎత్తే ముందు ప్రజలకు తెలిసేలా పరిచేలా సైరన్ మోగించాలని సూచించారు. తప్పకుండా పోలీసు వారికి సమాచారం అందించాలన్నారు. ప్రాజెక్టు సమీపంలోకి ప్రజలను, చేపలు పట్టే వారిని, రైతులను, పశుకాపరులను, సందర్శకులను, అనుమతించవద్దని అన్నారు. రాత్రి, పగలు అన్నివేళల అధికారులు, సిబ్బంది షిఫ్టులవారీగా ప్రాజెక్ట్ వద్ద ఉండి పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రాజెక్టు పరివాహక ప్రాంతాలలో అలుగులు పారే ప్రదేశాలలో పోలీసు సిబ్బంది గస్తి కాయాలని అన్నారు. ఇప్పటికే అన్ని శాఖల అధికారులు సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉన్నారని, విపత్కర పరిస్థితులు ఎదురైతే ఎన్డిఆర్ఎఫ్ బృందం జిల్లాలో సిద్ధంగా ఉందని తెలిపారు. అనంతరం ప్రాజెక్టు పవర్ హౌస్ లో ఏర్పాటు చేసిన స్క్రీన్ లో ప్రాజెక్టు పై అమర్చిన కెమెరాల ద్వారా ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా గమనించారు. ప్రతిక్షణం ఈ కెమెరాల ద్వారా ప్రాజెక్టు పరిసర ప్రాంతాలలోనికి ప్రజలు ఎవరైనా వస్తున్నారేమో గమనిస్తూ వారిని అప్రమత్తం చేయాలన్నారు. కడెం ప్రాజెక్టు సందర్శనలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ఏఎస్పీ రాజేష్ మీనా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తహసిల్దార్ ప్రభాకర్, డిఎఫ్ఓ నాగిని భాను, ఎస్ఈ వెంకట రాజేంద్రప్రసాద్, ఈఈ విటల్, డిఈఈ లు నవీన్, వీరన్న, కె.గనేష్ ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

జిల్లా కేంద్రంలోని జిల్లా పరిపాలన కార్య భవనంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15, (ప్రజాజ్యోతి)** : శుక్రవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక కలెక్టరేట్ లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు వైభవోపేతంగా జరిగాయి. ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ కు అధికారులు పూల మొక్కలు అందజేసి ఘన స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఎగరవేశారు. జాతీయ గీతాలాపన, తెలంగాణ రాష్ట్ర గీతాలాపన చేసిన తర్వాత కార్య క్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించి వివరాలను ఆయన కూలంకషంగా వివరించారు. అధికారుల పనితీరుతో జిల్లా అన్ని రంగాల్లో ముందు వరుసలో నిలుస్తుందని చెప్పారు. జిల్లా అధికారులు సిబ్బంది మరింత ఉత్సాహంతో పని చేస్తూ, జిల్లా అభివృద్ధికి మరింత కృషి చేయాలని అన్నారు. వేడుకల్లో భాగంగా పాఠశాలల విద్యార్థులచే దేశభక్తి ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నా. ఫైనాన్స్ కమిషనర్ కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి సాంస్కృతిక కార్యక్ర మాల్లో పాలుపంచుకున్న విద్యార్థులకు బహుమతులను అందజేశారు. గత సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిన పలువురు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన బాలబాలికలకు ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున నగదు బహుమతిని అందజే శారు. జిల్లా ప్రణాళిక శాఖ, జిల్లా పౌర సమాచార శాఖ ఆధ్వర్యంలో వినూత్నంగా నిర్మల్ జిల్లాకు సంబంధించి మాసపత్రికను విడుదల చేశారు. విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిచిన జిల్లాలోని పలు శాఖల ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందించారు. పలు వురు పోలీసులకు సేవా పతకాలను అందజేశారు. అవార్డులు ఉత్తమ పనితీరుకు నిదర్శనమని, అవార్డులు లభించిన అధికారులు మరింత ఉత్సా హంతో పనిచేయాలని అన్నారు. పలువురు దివ్యాంగులకు ఉపకరణా లను అందించారు. కలెక్టరేట్ ఆవరణలో వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, అదనపు ఎస్పీలు రాజేష్ మీనా, అవినాష్ కుమార్, బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కుంటాల విజయ సాయిలో విజయోత్సవం



**కుంటాల, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)** : విజయ సాయి పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ పి.స్వప్న గారు మాట్లాడుతూ స్వాత్రంత్ర దినోత్సవం యొక్క ప్రాముఖ్యతని పిల్లలకు చాలా చక్కగా వివరించారు. ఎందరో ప్రాణ త్యాగమే ఈ స్వాతంత్రం అని వివరించారు. ప్రభాతబేరి, త్రివర్ణ పతాక ఆవిష్కరణ, సాంస్కృతిక కార్యక్రమాలు, ఉపన్యాసాలు మరియు స్వీట్ల పంపిణీ చేయడం జరిగింది. పిల్లలు ఎల్లవేళలా "దేశాన్ని ప్రేమిద్దాం –దేశాన్ని కాపాడుదాం "అనే నినాదంతో ముందుగు సాగాలి అని తెలియజేశారు. అదే విధంగా చదువు లోనూ విజయాలను అందించడమే లక్ష్యంగా ఈ సారి కూడా నవోదయ పోటీ పరీక్షలో మంచి ఉత్తీర్ణత సాధించాలి అని గణిత ఉపాధ్యాయుడు సిర్ల గజేందర్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయసాయి పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు పోషకులు ఈ వేడుకలో పాల్గొన్నారు.

### రెబ్బెన మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవం వేడుకలు పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**రెబ్బెన ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)** : రెబ్బెన మండల కేంద్రం యందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు రెబ్బెన బస్టాండ్ వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లావు డ్యా రమేష్ జాతీయ పతాకం ఆవిష్కరించారు, కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, ఆటో యూనియన్ నేతలు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు-ప్రశంసా



**జన్నారం, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)** : జన్నారం మండలానికి చెందిన పలువురు అధికారులు విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను ప్రశంసా పత్రాలు అందుకున్నారు. 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ సలహాదారులు వేణుగోపాలరావు, కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదుగా మండలంలోని తపాలపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి మేక లావణ్య,జన్నారం ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ లు విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను ప్రశంసా పత్రాలు అందుకున్నారు. జన్నారం డివిజన్లోని మహమ్మదాబాద్ సెక్షన్ ఆఫీసర్ నహేద పర్వీన్, అనిమల్ ట్రాకర్ ప్రశాంత్‌లు ఎఫ్‌డిపిటి శాంత రామ్, డి.ఎఫ్.ఓ శివ్ ఆశిష్ సింగ్ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రాలతో పాటు మూడు వేల రూపాయల నగదు,డ్రైవర్ వాసీన్ షరీఫ్ ప్రశంసా పత్రం అందుకున్నారు. జన్నారం ఎఫ్డిఓ రామ్మోహన్ చేతుల మీదుగా అటవీ శాఖ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ షమీముద్దీన్, జూనియర్ అసిస్టెంట్ క్రాంతి, దొంగ పెల్లి సెక్షన్ ఆఫీసర్ జాడి శివకుమార్, ఇంధనపెల్లి సెక్షన్ ఆఫీసర్ రవి, బీట్ అధికారులు రుబీన, సాయికుమార్, డిపివో యాద రమేష్ బాబు, బేస్ క్యాంప్ సిబ్బంది చిన్నయ్య ఇందూరు లో ఉత్తమ సేవలకు గాను ప్రశంసా పత్రాలు అందుకున్నారు.



# సరండి ఆదర్శ అంగన్వాడీ కేంద్రం సీతా కష్టాల కడలిలో శిథిలావస్థలో

# నూతన ఆదర్శ అంగన్వాడీ కేంద్రం భవనం నిర్మించాలి: గ్రామ పటేల్ మెంఘుజి

**ఆసిఫాబాద్, ఆగస్టు15 (ప్రజాజ్యోతి)** : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, వాంకిడి మండల మండలం సరండి గ్రామపంచాయతీలోని ఆదర్శ అంగన్వాడీ కేంద్రం అంగన్వాడీ భవనం వద్ద 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ విక్కుబాయి, గ్రామ పటేల్ మెంఘుజి జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ గీతం ఆలపించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ విక్కుబాయి. మాట్లాడారు.. ప్రజలందరూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను నిరంతరం స్మరించుకుకోవలన్నారు. అనంతరం గ్రామ పటేల్, గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు కొట్రాంగే మెంఘుజి మాట్లాడుతూ.. గతనిర్లక్ష్యం తప్పిదాలతాలతో నేటికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు కావస్తున్న నేటికీ మారని ఆదర్శ అంగన్వాడీ కేంద్రాల భవనాలని ఆరోపించారు. ప్రతిరోజూ నిత్యం బడిబుడి పిల్లలను ఎత్తుకుని తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రానికి రావడానికి భయపడి పోయి, జంకుతున్నారన్నారు. సరండి గ్రామంలో ఆదర్శ అంగన్వాడీ కేంద్రం భవనం సగానికిపైగా శిథిలావస్థకు చేరిందని ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ఆదర్శ అంగన్వాడీ కేంద్రం భవనం శిథిలావస్థలో చేరి, భవనంపై నుంచి పెంకులకు రంధ్రాలు పడి వర్షపునీరు భవనంలోపలా విపరీతంగా పడుతుందన్నారు.అనంతరం వర్షాలు వచ్చిన రోజున ఆయమ్మ, ఇతరులు ఆ వర్షపునీరుని చేతులతో, గిన్నెలతో, భకెట్లతో బయటకు తీసేస్తున్నారని, ఎక్కువగా నీరు ఉంటే కింద నుంచి గోడకు రంధ్రాన్ని ఏర్పాటు చేసి భవనం లోపల ఉన్న నీరంతా భయటకు పోయేలా రంధ్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మిగిలిన వర్షపునీరుని పారద్రోలి, భవనం లోపలా స్థలాన్ని శుభ్రపరిచిన తర్వాత పిల్లలను కూర్చోపెడుతున్నట్లు సమాచారం అందించారు. ఇక భవనం గోడల పెచ్చులూడిపోతున్నాయని, దీంతో ఎక్కడ ప్రమాదాల బారిన పడాల్సి వస్తోందని బిక్కుబిక్కుమంటూ భవనం లోపల గడపాల్సి, ఉండాల్సి వస్తుందని, పిల్లల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఈ విధంగా భవనం మరింతగా అధ్వాన్నంగా శిథిలావస్థకు చేరి దారుణంగా తయారవుతుందని, అంగనవాడీ పిల్లల తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారని తెలిపారు.

**ఆదర్శ అంగన్వాడీ కేంద్రం భవనం మీద గోడకు పాకురుతో కూడిన గడ్డిపోరక** : సరండిలోని ఆదర్శ అంగన్వాడీ కేంద్రం కష్టాల కడలిలో కొట్టుమిట్టాడుతుందని, భవనం రూపురేఖలు చెబుతున్నాయి. భవనం మీద గోడపై పాకురుతో కూడిన గడ్డిపోరక తయారవరవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది.కనీసం భవనము గోడలకు కూడ మోక్షం లేనట్లే అభివృద్ధి






ఉందని,ఇది 79వ స్వాతంత్రం దినోత్సవం రోజని గ్రామ పటేల్, గ్రామస్థులు గమనించి ఆచార్య పోయారు. ఈవిధంగా పిల్లల ఆదర్శ అంగన్వాడీ కేంద్రాల భవనాలు ఉంటే.. పిల్లలను బాల్ బడికి పంపేందుకు మనసేందుకు వస్తుంది.భవిష్యత్తు ఏమో అనుకుంటే పొరపాటున భవనం లోపల ఉన్నప్పుడు పిల్లలకు ప్రమాదానికి బాధ్యులు ఎవరని పిల్లల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మరి ఇంత దారుణంగా భవనాలు ఉండటం ఏంటని పలువురు సంకోచిస్తున్నారు.

**నూతన ఆదర్శ అంగన్వాడీ కేంద్రం భవనం నిర్మించాలి : గ్రామ పటేల్ మెంఘుజి**

గ్రామంలోని ఆదర్శ అంగన్వాడీ కేంద్రం భనవము నిర్మించి ఏండ్లు గడవడంలో భవనం సగానికిపైగా శిథిలావస్థకు చేరిందని, భవనం పెంకులకు రంధ్రాలు పడ్డాయని,భవనంలో లోపల వర్షాలు వస్తే.. ఊరుస్తున్నాయని అన్నారు.భవనం పెచ్చులుడి పోతున్నాయని తెలిపారు. ఉన్నతాధికారులు, ప్రభుత్వం స్పందించి గ్రామంలో నూతన భవనానికి త్వరితగతిన మోక్షం కలిగించాలని, నూతన భవనాన్ని మంజూరు చేయాలని కోరారు. లేనియెడల గ్రామంలో ఉన్న శిథిలావస్థకు చేరిన ఆదర్శ అంగన్వాడీ కేంద్రం ఎప్పుడు కూలిపోతుందో, ఏమవుతుందో, పిల్లలకు, తల్లితండ్రులు, టీచర్, ఆయాకు, ప్రజలకు. ప్రాణహాని లేకపోలేదని పేర్కొన్నారు. మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణను పాలకులు, అధికారులు విస్మరించడంతో మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల భవనాలు శిథిలావస్థకు చేరాయని తెలుస్తుంది. కొన్ని గ్రామాల్లో అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నట్లు సమాచారం. శిథిలావస్థకు చేరిన అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు తెగ ఇబ్బందులు తప్పడం లేదు. చిన్నవయసులోనే బడిబాట చిన్నారులకు కష్టాలను సైతం తెలియజేస్తున్నాయి. శిథిలావస్థకు చేరిన అంగన్వాడీ భవనములు. కొన్ని అంగన్వాడీ కేంద్రాల భవానవములు శిథిలావస్థకు చేరాయని చెబితే పైస్థాయి అధికారులు తమని ఉద్యోగం నుంచి ఎక్కడ తీసేస్తారని కొంతమంది అంగన్వాడీ టీచర్లు ఆరోపిస్తున్నారు. నెలకొన్న సమస్యలను చెప్పలేకపోతున్నామని, తమలో తాము నరకాన్ని చూస్తున్నామని మనోవేదనను గుర్తు చేస్తున్నారు.





**అరులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయి** : సరండి గ్రామపంచాయతీలో నార్లాపూర్, సరండిలో అరులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సహకారంతో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అవుతాయని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేంఘుజి తెలిపారు. మొదటి విడతగా జిపిలో 11వరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయినట్లు తెలిపారు. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, దఫాలుగా ఇందిరమ్మ ఇండ్లలు కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇస్తుందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం పేదలకు పెన్నిధని పేదల కళ నెరవేరబోతుందని హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను ఇతర హామీలను తప్పకుండా నెరవేరుస్తుందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని దానికి కాంగ్రెస్ నాయకులు నిరంతరం ప్రజలకు న్యాయం చేయడంతో అందుబాటులో ఉంటారని తెలిపారు. గ్రామంలో కొందరు అరులైన పేదలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అలాంటి వారువేరవు ఆందోళన చెందొదని అన్నారు. మంజూరులో అవకతవకలు జరిగితే విచారణ జరిపించాలని పైస్థాయి నాయకులు, అధికారులకు చేరవేస్తామన్నారు.

# దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల త్యాగాలు మరువలేనివి

– వారి ఆశయాలను కొనసాగిద్దాం: జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు – జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు






**గద్వాల ఆగస్టు15(ప్రజా జ్యోతి ప్రతినిధి):** దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల త్యాగాలు మరువలేనివి అని,వారి ఆశయాలను మనమందరం కొనసాగించి దేశ అభివృద్ధిలో పాటు పడాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు అన్నారు. 79వ,స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం 08.00గంటలకు జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ జాతీయ జెండాను ఎగరవేసి,సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, సిబ్బందికి, జిల్లా ప్రజలకు 79వ, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. మాతృ భూమి కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలేసి బ్రిటిష్ వారితో పోరాడి, మనకు సమకూర్చి పెట్టిన ఈ స్వాతంత్ర్య భారత్ నేటితో 78 వసంతాలను పూర్తి చేసుకుందని,ఈ సందర్భంగా ఆ మహనీయులు ఏ స్ఫూర్తిని ఆశించి భారతదేశానికి స్వాతంత్ర్య%శీ% తీసుకు వచ్చారో,ఆ స్ఫూర్తిని మనం నిలబెట్టాలిసిన అవసరం ఎంతగానో ఉ ందన్నారు.ప్రస్తుతం మనం గీసుకున్న గీతలు అయిన కులం,మతం,ప్రాంతం,వంటి వాటిని వొదిలి పెట్టి ప్రతి ఒక్కరు దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని తెలిపారు. ముఖ్యంగా సొసైటీలో ఉన్న ప్రజలందరికీ పోలీస్ స్టేషన్ అంటే ప్రజలందరికీ నిష్పక్షపాతంగా సేవ చేసే ఒక వ్యవస్థ లాగా ప్రజలందరిలో ఆ భావన కలగాలని,గద్వాల జిల్లాలో ఉన్నటువంటి అనేక రకమైన లా అండ్ ఆర్డర్ సమస్యలు కానీ,ఆర్గనైసేడ్ సమస్యలు గాని చట్ట ప్రకారం పరిష్కరించడంలో ముందుండాలని,ప్రతి పిర్యాదు దారునికి పోలీస్ స్టేషన్ లో న్యాయం జరుగుతుందనే నమ్మకం కల్గించాలని అన్నారు. మహిళలకు రక్షణ కల్పించాల్సిన భరోసా,షీ టీమ్స్ మరింత మెరుగ సేవలందించాలని, ప్రజలకు ఎక్కడైనా చిన్న అవాంతరం కలిగిన మాకు పోలీసులు సహాయం చేస్తారనే భరోసా కల్పించాలని,పోలీస్ స్టేషన్లో మన వృత్తిపరమైన ప్రవర్తన మరియు వ్యక్తిగత ప్రవర్తన రెండు కూడా చాలా చక్కగా ఉండాలని,మనం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నామంటే అది అధికారం కాదని,బాధ్యత అని గుర్తుంచుకోవాలి అని అన్నారు.అనంతరం నూతన సంవత్సర%శీ%, తెలంగాణ రాష్ట్రఆవిర్భవ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సేవ, ఉత్తమ సేవ పతకాలలో జిల్లా నుండి సేవ పతకాలకు ఎంపిక అయిన పది మంది అధికారులకు జిల్లా ఎస్పీ పతకాలు అందజేశారు. సేవ పతకాలు అందుకున్న అధికారులలో టి.వెంకట్రాములు ఎస్సై, టి.ఆంజనేయులు ఎస్సై,లకు వరించాయి. సేవ పతకాలు టి.అమర్నాథ్ ఏ ఎస్సై, ఆర్.రాజవర్ధన్ రెడ్డి(హెచ్ సి),కె.పురెందర్(హెచ్ సి),యమ్.నారాయణ(హెచ్ సి),కె. ప్రభాకర్(హెచ్ సి), యస్.రవీందర్ గౌడ్,(హెచ్ సి),వెంకటస్వామి గౌడ్(హెచ్ సి), పి.తులసియా నాయక్ ఎ ఆర్ హెచ్ సి,లకు వరించాయి. అనంతరం విధులలో ప్రతిభ కనబరిచ డీఎస్పీ వై.మొగలయ్య,సాయుధ దళ డి.ఎస్.పి టి. నరేందర్ రావు, కార్యాలయ ఏ.వో బి.సతీష్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి,గద్వాల్ సిఐ టి.శ్రీను,అలంపూర్ సిఐ జి.రవిబాబు శాంతినగర్ సిఐ టాటా బాబు తో పాటు 72 మంది అధికారులకు మరియు సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వై.మొగిలయ్య,సాయుధ దళ డి.ఎస్.పి టి.నరేందర్ రావు, కార్యాలయ ఏవో బి.సతీష్ కుమార్,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి,గద్వాల్ సిఐ టి.శ్రీను,అలంపూర్ సిఐ జి రవిబాబు శాంతినగర్ సిఐ టాటా బాబు,ఆర్ ఐ.వెంకటేష్, ఐటీ,డిసి ఆర్బి,ఎస్బి,భరోసా విభాగాల అధికారులు,సిబ్బంది అన్ని పోలీస్ స్టేషన్స్ ఎస్సై లు పాల్గొన్నారు.

## అలంపూర్ నియోజకవర్గంలో ఘనంగా 79వ, స్వాతంత్ర్య దినోత్సవం




**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు15:** అలంపూర్ నియోజకవర్గంలో అలంపూర్ చౌరస్తాలో 100 పడకల ఆసుపత్రి దగ్గర ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ దగ్గర ఎర్రవల్లి మండలం ఇటిక్యాల మండలం గ్రామాలలో గోపల్ దిన్నే,ఇటిక్యాల, పూటన్ దొడ్డి,గ్రామాలలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించారు.

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగం యువతకు స్ఫూర్తి

– వివక్షలేని సమాజమే మహనీయులకు నిజమైన నివాళి
–నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ ఆగస్టు 15 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ ప్రాంగణంలో జరిగిన వేడుకల్లో మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలతో నివాళు లర్పించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉ ద్యమంలో తమ ప్రాణాలను త్యాగం చేసిన మహనీయుల నుండి యువత స్ఫూర్తి పొందాలని, ఆ స్ఫూర్తితో నవభారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఆ మహనీయుల కృషి వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా భవిష్యత్ తరాల అభివృద్ధి కోసం జరిగిందని, వివక్షలకు తావులేని సమాజ నిర్మాణమే వారికి మనం అందించే నిజమైన నివాళి అవుతుందని అన్నారు. జిల్లా అభివృద్ధి, పునరాంకితానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి ప్రతి పేద ప్రజలకు చేరేలా అధికార యంత్రాంగం కృషి చేయాలని సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవం అనేది అనేక మహనీయుల కృషి, పోరాటం, త్యాగం ఫలితమని గుర్తు చేస్తూ, అందరూ దేశభక్తితో దేశ అభివృద్ధి పథంలో ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అమరేందర్, ఏవో చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాత్రికేయులు, కలెక్టరేట్ లోని వివిధ శాఖల సిబ్బంది అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ

కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**గద్వాల (ప్రజా జ్యోతి)ఆగస్టు 15:** గద్వాల పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గద్వాల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు,అలంపూర్ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జాతీయ జెండా ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బ్రిటిష్ వారు భారతదేశానికి వ్యాపార సామ్రాజ్య విస్తరణ కోసం వచ్చి భారతీయులపై పెత్తనం చెలాయించారు. దేశ సంపదను కొల్లగొట్టడమే కాకుండా ప్రజల మాన ప్రాణాలను బలి తీసుకోవడంతో ఎందరో వీరులు తమ ప్రాణలను పణంగా పెట్టి దేశ స్వాతంత్రం కోసం పోరాటం సాగించారన్నారు. ఈ పోరాటంలో ఎంతోమంది దేశ నాయకులు తమ ప్రాణాలను అర్పించి దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చారన్నారు. గాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, అల్లూరి సీతారామరాజు వంటి వీరుల త్యాగాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని దేశం కోసం సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ దొడ్డి వెంకట రాములు, మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల,జి.రాఘవేంద్ర రెడ్డి, ఆర్.కిషోర్, ఆతుకూరి రెహమాన్, రాజా రెడ్డి,పచర్ల శ్రీనివాసులు, సోమశేఖర్ రెడ్డి, కురవ పల్లయ్య, డి.శేఖర్ నాయుడు, గంజిపేట రాజు,ఎస్.రాము నాయుడు, రామకృష్ణ ముదిరాజు, టవర్ ఆటో ముక్బల్, చక్రధర్ రెడ్డి, వెంకటేష్ నాయుడు, ఎండి.మాజ్, మహదేవప్ప, వీరేష్ గౌడ్, జగదీష్, ముని మౌర్య, పరశు రాముడు, అబ్రహం, నరసింహులు, గోవిందు, రజిని బాబు, గొనుపాడు రాము, నాగరాజు, వీరేష్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంక్‌ని ప్రారంభించిన చల్లా





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 15:** అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలంలోని కొండేరు గ్రామం దగ్గర ఆర్ గార్లపాడు మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి పెట్రోల్ బంక్ ని ప్రారంభించిన ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి. ఆవిష్కరించారు. ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ పతాక ఆవిష్కరించిన మంత్రి వాకిటి శ్రీహరి




**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి):** 79 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహాత్మాగాంధీ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూజలు నిర్వహించి రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులకు మంత్రి పెన్నులు పుస్త కాలు పంపిణీ చేసి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ 79 వ జాతీయ దినోత్సవం సందర్భంగా దేశంలోని అన్ని వెనుకబడ్డ జాతులు అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగఫలమే దేశానికి స్వాతంత్ర్యం

– డీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి
– కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఆగస్టు 15:** ఎందరో మహనీయుల పోరాటం, త్యాగపలమే దేశానికి స్వాతంత్రం సిద్ధించిందని డీసీసీ అధ్యక్షుడు. దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నాడు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు జాతీయ జెండాను ఎగుర వేసి ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. హరిత విప్లవం. క్షీర విప్లవం. ఎన్నో భారీ ప్రాజెక్టులను నిర్మించి దేశాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపి ప్రపంచంతో పోటీపడేలా అద్భుతంగా తీర్చిదిద్దారని అన్నారు. మాజీ ప్రధాని ఇందిరిగాంధీ హయాంలో బ్యాంకుల జాతీయకరణ రాజీవ్ గాంధీ నేతృత్వంలో సాంకేతిక విప్లవం మన్మోహన్ సింగ్ తన హయాంలో ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని ఆయన తెలిపారు. వారి బాటలో రైజింగ్ తెలంగాణ నినాదాంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ గౌడ్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత నాయకులు ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షుడు ఎన్ పి వెంకటేశ్ చంద్రకుమార్ గౌడ్ అన్వర్ పాష సీజే బెనహర్ సిరాజ్ ఖాద్రీ, అరవింద్ రెడ్డి, రాఘవేందర్ రాజు సాయిబాబా రాములు యాదవ్.అవేజ్. అజ్మత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## పూడూర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఆధ్వర్యంలో జడ్పీ హై స్కూల్ 270 మంది విద్యార్థులకు టై, బెల్ట్, ఐ డికార్డ్ పంపిణీ




**గద్వాల (ప్రజా జ్యోతి) ఆగస్టు 15:** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం పూడూర్ గ్రామములో జడ్పీ హై స్కూల్ విద్యార్థులకు 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా 270 మంది విద్యార్థులకు టై,బెల్ట్, ఐడి కార్డు అంబేద్కర్ యూవజన సంఘ అధ్యక్షుడు అయ్యన్న ఆధ్వర్యంలో పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆనంద్ రావు,ఉషన్, చెన్నయ్య,తిమప్ప గౌడ్,అచ్చన్న గౌడ్, రమేష్ గౌడ్,గంగన్న, తదితరులు పాల్గొన్నారు.

## 10వ బెటాలియన్‌లో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవం

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 15:** ఎర్రవల్లి మండల కేంద్రం లో 10వ బెటాలియన్ లో 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా బెటాలియన్ ఇంచార్జ్ కమాండెంట్ జయరాజు ముఖ్యఅతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఇంచార్జ్ కమాండెంట్ జయరాజు మాట్లాడుతూ,బ్రిటిష్ వారు వ్యాపార నిమిత్తం మన దేశం వచ్చి సుమారుగా రెండు వందల సంవత్సరాలు భారత దేశాన్ని తమ గుప్పెట్లో ఉ ంచుకుని, భారతీయులకు ఎన్నో ముప్పుతిప్పలు పెట్టారు. ఎంతోమంది స్వాతంత్ర సమరయోధులు తమ ప్రాణాలు సైతం పణంగా పెట్టి మనల్ని బ్రిటిష్ వారి నుంచి బ్రిటిష్ వారి నిరంకుశ,రాక్షస పాలన నుంచి విముక్తి కలిగించి మనకు స్వాతంత్రాన్ని తీసుకురాగలిగారు. అలాంటి మహనీయులు స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటు బార్డర్లో ఉండి దేశ రక్షణ చేస్తు దేశభక్తిని చాటుతున్న సైనికులను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఈ మధ్యకాలంలో దేశ పౌరులు సోషల్ మీడియా,ఆన్లైన్ బెట్టింగ్లకు పాల్పడి, అప్పుల బారిన పడుతున్నారు,ఎంతోమంది తమ ప్రాణాలను సహితం కోల్పోతున్నారు కావున ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నేటి బాలలే రేపటి పౌరులు కావున వారికి మంచి మార్గంలో నడిపిస్తూ దేశాభివృద్ధిలో భాగం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ లు శ్రీనివాసులు,పాణి ఆర్ ఐ లు నరసింహరాజు, ఆదినారాయణ,తిరుపతి రాజేశం,శ్రీనివాస్, మరియు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. అదేవిదంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ఈ సందర్భంగా కమాండెంట్ సేవా పథకాలు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు.





## సమరయోధుల అడుగుజాడల్లో కలిసి నడుద్దాం

– డీసీసీ మీడియా సెల్ కన్వీనర్ మాజీ కౌన్సిలర్ సీజే బెనహర్




**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఆగస్టు 15:** స్వాతంత్ర్య సమరయోధుల అడుగుజాడల్లో కలిసి నడుద్దామని డిసిసి మీడియా సెల్ కన్వీనర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సీజే బెనహర్ అన్నారు. జిల్లా కేంద్రం క్రిస్టియన్ పల్లి కాలనీ లోగల కమ్యూనిటీహాల్ ఆవరణలో శుక్రవారం నాడు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీజే బెనహర్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య కోసం ఎంతోమంది ప్రాణాలను త్యాగం చేశారని అన్నారు. సమరయోధుల ఆశయ సాధన కోసం పనిచేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సిబి శ్రీ పూజిత.ఆర్ పి దివ్య. అంగన్ వాడి టీచర్లు కళారంజని. పద్మ. సువర్ణ లలిత. ప్రమీల. ఇర్ఫానా. మహముదా. వనజ నజీర పావని. అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

**అడ్డాకుల. ఆగస్టు 15(ప్రజాజ్యోతి)** భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పుర స్కరించుకొని శుక్రవారం అడ్డాకుల మండల పరిధిలోని వర్నె గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మన్ సూర్, తన సొంత డబ్బులతో నోటు పుస్తకాలను పంపిణీ చేశారు.



ఈ కార్యక్రమంలో జనార్దన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, విజయ్ కుమార్ శెట్టి,హాకళ్యాణ్ రెడ్డి, అంజన్న, బుసిరెడ్డి, బొంబాయి కొండన్న, బాలనాగన్న, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నాగారం గ్రామంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



హసన్‌పర్తి, ఆగస్టు-15 (ప్రజాజ్యోతి) : హసన్‌పర్తి మండలం నాగారం గ్రామంలో 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే మనం స్వేచ్ఛాయుత భారతదేశంలో జీవిస్తున్నాం. వారి సేవలను ఎప్పటికీ మరిచిపోకూడదు" అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, సమగ్రాభివృద్ధి, సమానత్వ లక్ష్యాలతో కృషి చేస్తోందని, రైతులు, యువత, మహిళల తదితర వర్గాల అభ్యున్నతికి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని వివరించారు. "జాతీయ పతాకం కింద మనమంతా ఐక్యంగా ఉన్నామనే సందేశాన్ని గుండెల్లోనూ, చర్యల్లోనూ నిలుపుకోవాలి. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి పాత్ర అమూల్యం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షుడు నక్క రవి, మైనార్టీ అధ్యక్షుడు అన్వర్, బండారి మొగిలి, చందరాజు సంతోష్, వెంకటేశ్వర్లు, మల్లాడి తిరుపతిరెడ్డి, కుక్కమూడి మల్లయ్య, మాదం దేవేందర్, మల్లాడి లింగారెడ్డి, బైరి సునీల్, పోరెడ్డి దేవేందర్ రెడ్డి, రాజయ్య, సంజీవ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సుజాత విద్యా నికేతన్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





హసన్‌పర్తి, ఆగస్ట్-15(ప్రజాజ్యోతి) : హసన్‌పర్తి మండల కేంద్రం లోని సుజాత విద్యా నికేతన్ ఉన్నత పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ పతాకావిష్కరణ చేసి, విద్యార్థులకు స్వాతంత్ర్యం ప్రాధాన్యం గురించి అవగాహన కల్పించారు. ఎన్నో త్యాగమూర్తులు ప్రాణత్యాగం చేసి సాధించిన స్వేచ్ఛను కాపాడుతూ దేశ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారాం కర్త అధ్యక్షతన జరిగిన సభలో, పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. చెట్లు నాటడం, ప్లాస్టిక్ వినియోగం మానుకోవడం ద్వారా భావి తరాల భవిష్యత్తును సురక్షితం చేయాలని ఆయన కోరారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, ఉపన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో దేశభక్తి వాతావరణం అలుముకున్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు జూపాక నాగరాజు, ఏ.వెంకట్, వి.అక్షిత్ రెడ్డి, పి.వెంకటేశ్వర్లు, ఈ.ప్రవీణ్, చి.సంధ్య, సుచిత్ర, ఎస్. సంధ్య, సబిహాబేగం, రాధా కుమారి, ప్రవళిక, దేవిక, అఖిల, గీత తదితరులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హెడ్‌మాస్టర్ సురేందర్ రెడ్డికి "ఉత్తమ" అవార్డు



దామెర, ఆగష్టు 15 (ప్రజాజ్యోతి) : 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా దామెర క్రాస్ రోడ్డులోని గిరిజన ఆశ్రమ పాఠశాల హెడ్‌మాస్టర్ సురేందర్ రెడ్డి కి "ఉత్తమ ప్రతిభ ప్రశంస" ప్రదానం చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో ఉత్తమ హెడమాస్టర్ గా ఎంపిక చేశారు. విద్యా రంగంలో విశిష్ట సేవలు, పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల శిక్షణలో కొత్త పద్ధతుల ప్రవేశం, మరియు సమాజ సేవలో చూపిన కృషిని గుర్తించి ఈ అవార్డు అందజేశారు. ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ 'చిత్ర మిశ్రా' ప్రశంసాపత్రం అందజేస్తూ, "విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో సురేందర్ రెడ్డి కృషి ఆదర్శప్రాయం" అని అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## ఏకశిలా ప్రైమ్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



దామెర, ఆగష్టు 15 (ప్రజాజ్యోతి) : ఏకశిలా ప్రైమ్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. దామెర మండలంలోని ఏకశిలా ప్రైమ్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి, ప్రిన్సిపాల్ గోకుల్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ దీప, స్టాఫ్ ఇంచార్జ్ విజయకుమార్ పాల్గొన్నారు. బేతి కొండల్ రెడ్డి మాట్లాడుతూ.. స్వాతంత్ర దినోత్సవం నాటి విషయాలు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో చిన్నపిల్లలు స్వాతంత్రం ఉద్యమంలో పాల్గొన్న మహనీయుల వేషధారణలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఆటపాటలతో పాటు విద్యార్థుల డ్యాన్సులతో చాలా అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిల్లలు పెద్దలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



రాయపర్తి ఆగస్టు 15 ప్రజా జ్యోతి : రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్దబీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ ఎగురావేసి మండల ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన రాయపర్తి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్. ఈ కార్యక్రమంలో రాయపర్తి పాక్స్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, పాక్స్ వైస్ చైర్మన్ చేల్లోజు వెంకట చారి,మాజీ ఎంపీపీ నాగపూరి రాంబాబు,మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ జాజు నాయక్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, దేవస్థానం మాజీ డైరెక్టర్ చిన్నల ఉప్పలయ్య, పాక్స్ డైరెక్టర్ లు గబ్బేట యాకయ్య, యాదగిరి,మండల పార్టీ నాయకులు కుందూరు యాదగిరి రెడ్డి, పనికిర మల్లయ్య, గుడ్ల గురునాథం, ఎనగందుల యాదగిరి, బల్లెం యాదగిరి, సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, చిలువేరు సాయి గౌడ్, మైస వెంకటేశం, పెద్దగోని జీవన్, శ్రీనివాస్ నాయక్, చందు లక్ష్మన్, ఐత జంపి, ఎండీ యకూబ్, పిరని రవీందర్, పిరని రాజు, గుండె రాకేష్,తదితరులు పాల్గొన్నారూ.

## స్కూల్ పిల్లలకు ఎగ్జామ్ ప్యాడ్స్ బ్యాగులు బహుకరణ



శాయంపేట ఆగస్టు 15 ప్రజాజ్యోతి : మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నెక్స్ట్ జనరేషన్ యూత్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు మునుగండ్ల సందీప్ రెడ్డి చేతుల మీదుగా పిల్లలకు స్కూల్ బ్యాగ్స్ ఎగ్జామ్ ప్యాడ్స్ బుక్స్ ఐడి కార్డ్స్ బహుమతులుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను విని మంచి స్థాయికి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బోనపల్లి రఘుపతి రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు కూరాకుల రాజు ఉపాధ్యక్షులు అభిలాష్ వైదిలా ఆదిరెడ్డి మోర రాజయ్య, మోర శీను, గంగాడి ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దామెర పోలీసులకు ఉత్తమ అవార్డులు



దామెర, ఆగష్టు 15 (ప్రజాజ్యోతి) : 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీస్ విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిమ కనబరిచినందుకు గాను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ దామెర పోలీసులకు ఉత్తమ అవార్డులు అందించారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఈ అవార్డులు అందజేశారు. అందులో భాగంగా ఉత్తమ ఎస్సైగా దామెర ఎస్సై కొంక అశోక్, ఉత్తమ కానిస్టేబుల్‌గా కొట్టె శ్రీని వాస్ ఎంపిక అయ్యారు. వరంగల్ సీపీ, హన్మకొండ కలెక్టర్ స్నేహ శబరిష్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. దామెర ఎస్సైకి ఉత్తమ ఎంప్లాయ్ అవార్డు వచ్చినందుకు గాను దామెర ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

### అభివృద్ధి పనులకు నిధుల హామీ





రాయపర్తి, ఆగస్టు 15 ప్రజాజ్యోతి : పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలసి, నియోజకవర్గంలోని పలు మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపు అంశాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, రాయపర్తి మండలం మైలారం గ్రామంలో డ్రైనేజ్ కాలువ నిర్మాణానికి రూ. 2 కోట్లు 60 లక్షల నిధులు మంజూరు చేయాలని అభ్యర్థించగా, మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించి, పనులు ప్రారంభం కావడానికి కావలసిన నిధులను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే, రాయపర్తి మండలంలోని సూర్య తండా గ్రామంలో డ్రైనేజ్ మరియు పైప్‌లైన్ నిర్మాణ పనులకు రూ. 1 కోటి నిధులు మంజూరు చేయాలని కోరగా, దీనిపైనా మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించి, నిధుల మంజూరుకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో డ్రైనేజ్, తాగునీటి పైప్‌లైన్, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం వంటి పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు సౌకర్యాలు అందించాలన్నది మా లక్ష్య అన్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలకు తక్షణం నిధులు మంజూరు చేయడానికి అంగీకరించిన మంత్రి సీతక్క కు నా హృదయపూర్వక కృతజ్ఞతలు, అని పేర్కొన్నారు. ఈ భేటీ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రాధాన్యాలు, గ్రామీణ మౌలిక సదుపాయాల మెరుగుదల, శానిటేషన్ సదుపాయాల విస్తరణపై విస్తృత చర్చ జరిగినట్లు సమాచారం..ఎమ్మెల్యే వెంట తొర్రురు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయక్, రాయపర్తి మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఉళ్ళెంగుల యాదగిరి, చిర్రా మల్లయ్య, పెంటయ్య, తదితరులు, ఉన్నారు.

## ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు



శాయంపేట ఆగస్టు 15 ప్రజాజ్యోతి : దేశ స్వతంత్రతకు 79 ఏళ్లు పూర్తైన సందర్భాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించరు. ఈ సందర్భంగా నరహరిశెట్టి రామకృష్ణ జాతీయ జెండా ఎగరవేసి అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు అనేకమంది మహానుభావులు తమ ప్రాణాలను అర్పించారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ, దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు కోడెపాక స్వరూప, జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, సీనియర్ నాయకులు వనం దేవరాజు, గంగుల రమణారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కోమటి రాజ శేఖర్, కార్యదర్శి మేకల సుమన్, మండల కోశాధికారి మహేష్, బూత్ అధ్యక్షులు బాసాని నవీన్, బత్తుల రాజేష్, పైడిమల్ల సుధాకర్, బత్తుల రవి, నూటంకి మురళి, బత్తుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



శాయంపేట ఆగస్టు 15 ప్రజాజ్యోతి : మండలంలోని మాందారిపేట గ్రామంలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 79 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన అనంతరం సంస్కృతిక కార్యక్రమాలు జరిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈ పాఠశాలకు అండగా నిలిచిన పూర్వ విద్యార్థులకు మరియు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. వారి తోడ్పాటుతో పాఠశాల మొదటి అంతస్తులో కోతుల బెడద నివారణ కోసం ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆటస్థలం చదును చేయడం విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ మొదలగు అభివృద్ధి పనులు దాతల సహకారంతో చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారిని ఏవో గంగాజమున కార్యదర్శి అజయ్, గ్రామస్తులు పాల్గొన్నారు.పాఠశాల అభివృద్ధి కోసం పాటుపడిన ఆది రెడ్డి, మల్లారెడ్డి ఇంద్రసేనారెడ్డి,వీరారెడ్డి, వెంకటరమణారెడ్డి, యాదవ రెడ్డి, రాఘవ రెడ్డి, మహేందర్ రెడ్డి, ఈశ్వరయ్య, కడారి రమేష్, భూపతి రెడ్డి, రమణయ్య, కొమురయ్య, రోహిణి, సాయి దత్త కన్స్ట్రక్షన్ వీరందరి సహాయంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బీద విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటున అందించిన దాతలు అందరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు మరోసారి గుర్తు చేసుకున్నారు.

## కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### మహనీయుల త్యాగాలు చిరస్మరణీయము



రాయపర్తి ఆగస్టు 15 ప్రజాజ్యోతి : వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా శుక్రవారం రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణంలో స్వాతంత్ర సాధనకోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకొని, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా దేశ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపిన రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు హమ్యా నాయక్, మాజీ టిపిసిసి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, ఎండి నయం, సురేందర్ రావు, సీనియర్ నాయకులు యాదగిరి, మాచ్చ నీలయ్య, మండల ముఖ్య నాయకులు, టౌన్ అధ్యక్షుడు, ఎంపీటీసీ క్లస్టర్ కోఆర్డినేటర్లు, అనుబంధ సంఘాల నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ, కార్యకర్తలు అందరూ స్వాతంత్ర అమరవీరుల త్యాగాలను స్మరించుకొని, తమకున్న దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలం నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్రం, బ్రిటిష్ బానిస సంకెళ్లను తెంచుకొని భారతమాత స్వేచ్ఛ వాయువులను పీల్చుకుంటూ స్వతంత్ర దేశంగా వెలసిన చారిత్రాత్మక రోజు ఆగస్టు 15 అని స్వాతంత్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలు చిరస్మరణీయమని,వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం పునరంకితం కావాలని అన్నారు, గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం, మహిళా సాధికతకు పెద్దపీట వేస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో మహిళా శక్తి క్యాంటీన్లలో ప్రారంభించింది అని తెలిపరు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ఆత్మకూరు, ఆగష్టు 15 (ప్రజాజ్యోతి) : ఆత్మకూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం ఆత్మకూరు మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్బంగా జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, మాజీ వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కాంతాల కేశవరెడ్డి, మండల కోఆప్షన్ మెంబర్ ఎండి అంకూస్, మాజీ సర్పంచ్ సావురే రాజేశ్వరరావు, నాయకులు వంగాల భగవాన్ రెడ్డి, పాండవుల గోవర్ధన్, మాజీ ఉపసర్పంచ్ రేవూరి సంపత్ రెడ్డి, మాజీ గ్రామ అధ్యక్షుడు బాషబోయిన సాగర్, పొగాకుల సంతోష్, నత్తి కరుణాకర్, కొమ్ము కుమారస్వామి,పెరుమాండ్ల భిక్షపతి, తిరుపతి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సిరికొండ ప్రశాంత్ జన్మదిన వేడుకలు



శాయంపేట ఆగస్టు 15 ప్రజాజ్యోతి: శుక్రవారం సిరికొండ ప్రశాంత్ పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తోలి శాసన సభాపతి ప్రస్తుత శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, తనయుడు సిరికొండ ప్రశాంత్ జన్మదిన వేడుకలను జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సినియర్ నాయకులు బగ్గి రమేష్.నిమ్మల మహేందర్ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు పోడిశెట్టి గణేష్ సారయ్య రాజామహ్మద్ యువ నాయకులు బెరుగు రాకేష్ కొత్తగట్టు సాయి తరుణ్ గోపి రజింత్ మనికేష్ గుర్రం ఆకాష్ రాజు గజ్జి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల మదర్సాలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



మరిపెడ, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి) : మరిపెడ మున్సిపల్ కేంద్రం లో హౌసింగ్ బోర్డ్,సీతారాంపురం శివారులో ఉన్న మదర్సా-యే- ఇస్లామియా రౌజతుల్ బనాత్ బాలికల అరబ్బీ మదర్సా లో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవము ను పురస్కరించుకొని మదర్సా వైస్ ప్రిన్సిపల్ షేక్ సాజిద్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆటల పోటీల్లో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ మదర్స విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమములో మదర్సా కమిటి అధ్యక్షులు సయ్యద్ సర్వర్,కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఇందులో షేక్ రజబ్‌అలీ, యాకుబ్ పాషా, సలీం, గౌసొద్దీన్, ఖాజపాషా, అహ్మద్, హుస్సేన్ సాబ్, యాకుబ్ జానీ, జేఏసీ సలీం, అక్బర్, లాల్ సాబ్, మన్సూర్ అలీ, వాజిద్, రషీద్, ఫజల్, హాఫిజ్, బాసిత్, ఖాదర్,ఖాజా పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నరసింహ నాయక్ జన్మదిన వేడుకలు



రాయపర్తి ఆగస్టు 15 ప్రజాజ్యోతి : రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శుక్ర వారం వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోబీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్ జన్మదినం సందర్భంగా శాలువతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపినరాయపర్తి పాక్స్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, పాక్స్ వైస్ చైర్మన్ చేల్లోజు వెంకట చారి,మాజీ ఎంపీపీ నాగపూరి రాంబాబు, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్ దేవస్థానం మాజీ డైరెక్టర్ చిన్నల ఉప్పలయ్య, పాక్స్ డైరెక్టర్ లు గబ్బేట యాకయ్య, యాదగిరి, మండల పార్టీ నాయకులు కుందూరు యాదగిరి రెడ్డి, పనికిర మల్లయ్య, గుడ్ల గురునాథం, ఎనగందుల యాదగిరి, బల్లెం యాదగిరి, సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, చిలువేరు సాయి గౌడ్, మైస వెంకటేశం, పెద్దగోని జీవన్, శ్రీనివాస్ నాయక్, ఉబ్బని మధు, చందు లక్ష్మన్, ఐత జంపి, ఎండీ యకూబ్, పిరని రవీందర్, పిరని రాజు, గుండె రాకేష్,తదితరులు పాల్గొ న్నారు.

## లహరి పాఠశాలలు స్వతంత్ర దినోత్సవ వేడుకలు

- కరస్పాండెంట్ రవిచందర్



రాయపర్తి ఆగస్టు 15 ప్రజాజ్యోతి : రాయపర్తి మండల కేంద్రంలోని లహరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల వేషధారణలతో స్వతంత్ర సమరయోధులను గుర్తు చేశారు. భరతమాతగా వర్షిత, రుద్రమదేవిగా నవ్యశ్రీ, మాజీ ప్రధాని ఇందిరా గాంధీగా హతీయ, తెలంగాణ తల్లిగా దీక్షిత, సావిత్రిబాయి పూలే గా తేజశ్రీ, చత్రపతి శివాజీ గా రియాన్సిక, తిరంగ జెండాగా మనశ్రీ, మహాత్మా గాంధీ గా రిశివర్ధన్ వేషధారణ తో పలువురిని ఆకర్షిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ఉమారాణి, ఉపాధ్యాయులుగా సబితా, భాగ్యలక్ష్మి జ్యోతి, శ్వేత, అన్నపూర్ణ, స్వాతి ,ప్రవంతి, రవళి ,స్వర్ణలత ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

## ఊరూరా 79 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అధికారులు, నాయకులు

తుంగతుర్తి, ఆగస్టు 15,(ప్రజా జ్యోతి): భారత 79 వ గణతంత్ర దినోత్సవాన్ని మండల వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గాంధీజీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలు వేసి నివాళులర్పించి భారత జాతికి చేసిన మేలును ప్రజలు శ్లాఘించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, పార్టీ కార్యాలయాలు, యువజన సంఘాల కార్యాలయాలు, వివిధ కార్మిక సంఘాలు,ప్రధాన కూడళ్ల వద్ద మూడు రంగుల జెండాను అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు ఎగురవేశారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు, జూనియర్ సివిల్ కోర్టు ఆవరణంలో జడ్జి ఎండి గౌస్ పాషా, తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో దయానందం త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందన స్వీకరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శేష్ కుమార్, ఎంఈఓ కార్యాలయంలో మండల విద్యాధికారి, బోయిని లింగయ్య, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏడిఏ రమేష్ బాబు, ఐకెపి కార్యాలయంలో ఏపీఎం అశోక్, ఉపాధి హామీ కార్యాలయంలో ఏపీఓ కృష్ణ, పంచాయతీరాజ్ కార్యాలయంలో డి ఈ లింగ నాయక్, వెటర్నరీ ఆసుపత్రిలో డాక్టర్ రవి ప్రసాద్, ఏరియా హాస్పిటల్ లో సూపరింటెండెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్, ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ రజిత, ఎస్ టి ఓ కార్యాలయంలో ఎస్ టి ఓ వెంకన్న గౌడ్,వ్యవసాయ మార్కెట్ కమిటీ




కార్యాలయంలో చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, సొసైటీ కార్యాలయంలో సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, గ్రంథాలయం లో లైబ్రరియన్ రంగారావు, మండలంలోని వివిధ గురుకుల పాఠశాలలో ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్ లు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, లైన్స్ క్లబ్ కార్యాలయంలో కేదారి, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు ఈగ నాగన్న,కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పిసిసి సభ్యులు గుడిపాటి నరసయ్య, మండలంలోని వివిధ గ్రామపంచాయతీ కార్యాలయాల్లో కార్యదర్శులు,బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గోపగాని శ్రీను, బిజెపి కార్యాలయంలో నారాయణదాసు నాగరాజు, సిపిఎం పార్టీ కార్యాలయంలో బుర్ర శ్రీనివాస్, వివిధ యువజన సంఘాల అధ్యక్షులు జాతీయ జెండాను ఎగురవేసి పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు.

## ఉత్తమ అంగన్వాడీ టీచర్‌గా శోభ

### కలెక్టర్‌చే ప్రశంసా పత్రం

తుంగతుర్తి, ఆగస్టు 15,(ప్రజా జ్యోతి): తుంగతుర్తి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్ గా విధులు నిర్వహించి నాటి 79 వ ,స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ చే శుక్రవారం జిల్లా కలెక్టరేట్



సమీకృత భవనంలో ఉత్తమ అంగన్వాడి టీచర్ గా ప్రశంసా పత్రం అందించారు. అంగన్వాడీ టీచర్ గా పోషన్ అభియాన్ ,పోషణ మాసంలో పిల్లలకు, గర్భవతులకు బాలింతలకు, పౌష్టికాహారం అందించడంలో అంగన్వాడీ సెంటర్ నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు గుర్తించి ఉత్తమ అంగన్వాడి టీచర్ గా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ డిప్యూటీ కలెక్టర్ రాంబాబు,ఎస్పీ నరసింహల ఆధ్వర్యంలో ప్రశంసా పత్రం అందించారు. ఉత్తమ అంగన్వాడీ టీచర్ గా ఎంపికైన శోభకు తుంగతుర్తి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని సిడిపిఓ మరియు సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు అభినందనలు తెలియజేశారు.

## మల్లేపల్లి లో ఘనంగా 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మల్లేపల్లి,ఆగస్టు 15, (ప్రజాజ్యోతి):





మండల కేంద్రంలో 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మల్లేపల్లి లో పలు ప్రభుత్వ కార్యాలయంలో, బంజార భవన్ లో, మల్లేపల్లి గ్రామపంచాయతీ లో జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు, ప్రభుత్వాధికారులు మాట్లాడుతూ.మన స్వాతంత్ర్యం అనేకమంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితం. ఈ రోజు





మనం పొందిన హక్కులు, స్వేచ్ఛను కాపాడుకోవడం ప్రతి పౌరుని ధర్మం. అభివృద్ధి, సమానత్వం, ఐక్యత పథంలో దేశం ముందుకు సాగేందుకు అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పౌరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవాన్ని మరిచిన కెనరా బ్యాంకు కార్యాలయం

తుంగతుర్తి, ఆగస్టు 15,(ప్రజా జ్యోతి): తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని కెనరా బ్యాంకు సిబ్బంది స్వాతంత్ర దినోత్సవం జరుపుకోకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు విమర్శిస్తున్నారు. పట్టణంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు జెండా ఎగరేయగ,కెనరా బ్యాంకు వారు జెండా ఎగురవేయకపోవడం పట్ల విమర్శ లకు దారి తీస్తుంది.



# రెచ్చిపోయిన వీధి కుక్కలు...

### ఒకే రోజు ఐదుగురుపై దాడి.. భయాందోళనకు గురవుతున్న తుంగతుర్తి ప్రజలు

తుంగతుర్తి, ఆగస్టు 15,(ప్రజా జ్యోతి): తుంగతుర్తి మండలంలో వీధి కుక్కలు



రెచ్చిపోతున్నాయి. వీధుల్లో స్వైర విహారం చేస్తూ.. వచ్చిపోయే వారిపై దాడి చేస్తూ గజగజ వణికిస్తున్నాయి. శుక్రవారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఒకే రోజు ఐదు మంది పై దాడి చేసి రక్తం కళ్ళ చూశాయి. తుంగతుర్తి మండల కేంద్రంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఐసిడిఎస్ కార్యాలయంలో పనిచేసే ఓ మహిళా సిబ్బందిపై సుమారు 10 వీధి కుక్కలు దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. జెండా ఎగరవేసే పనిలో భాగంగా ఎదురుగా ఉన్న ఇసుకను తీసుకువచ్చే క్రమంలో ఆమెపై పది వీధి కుక్కలు ముప్పేట దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమెను తోటి సిబ్బంది స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈమెతో పాటు మరో ఐదు మంది క్షతగాత్రులకు వైద్యం అందిస్తున్నట్లు డాక్టర్లు తెలిపారు.ఈ సందర్భంగా తుంగతుర్తి తహసిల్దార్ దయానందం ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీజ ఆస్పత్రికి వెళ్లి ఆమెను పరామర్శించారు. వీధి కుక్కలు ఆమెతోపాటు మరో ఐదుగురుపై దాడి చేసినట్లు తెలిపారు. కుక్కల బెడదతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, కుక్కలను తరలించేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# రైతు పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి

### ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసిన తుంగతుర్తి సొసైటీ సభ్యులు

తుంగతుర్తి, ఆగస్టు 15,(ప్రజా జ్యోతి): రైతు సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతిని లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు తెలిపారు. 79 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సొసైటీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం సహకార సంఘాల పదవీ కాలాన్ని మరో ఆరు నెలలు పొడిగించిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క,రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే మందుల సామెల్, డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి ల చిత్రపటాలకు సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ గుడిపాటి సైదులు ఆధ్వర్యంలో పాలకవర్గం తో కలిసి శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. పాలకవర్గం గడువును ప్రభుత్వం మరో ఆరు నెలలు పొడిగించడం పై పాలకవర్గ




సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ గుడిపాటి సైదులు మాట్లాడుతూ... రైతులకు మరో ఆరు నెలలు సేవచేసే అవకాశం ప్రభుత్వం కల్పించ చదం హర్షనీయమన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఈ పొడిగింపు కాలంలో రైతులకు మెరుగైన సేవలు అందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు మోదం శ్రీలత,యాదగిరి, రామచంద్రు,మజీదు, బిక్షం రెడ్డి, రామనరసమ్మ, ఇదప్ప, యాకయ్య, రవీందర్ రెడ్డి సొసైటీ ఇన్చార్జి కార్యదర్శి యాదగిరి, మహేష్,ఉమేష్, రైతులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి మంత్రుల ఫ్లెక్సీ లకు పాలాభిషేకం

### డిసిసిబి చైర్మన్ మరియు పాలకవర్గం పదవీకాలం పొడిగించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

### ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

నలగొండ ఆగస్టు 15(ప్రజా జ్యోతి) : ప్రాథమిక సహకార సంఘాల పాలకవర్గాలను ,జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ పాలకవర్గాలను ,రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు పాలకవర్గాన్ని ,మరో ఆరు నెలలు పొడిగించడంతో హర్షం వ్యక్తం చేస్తూ నల్లగొండ డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి డైరెక్టర్లు శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఫ్లెక్సీ లకు పాలాభిషేకం చేసి సంబరాలు నిర్వహించారు. ,ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి




మాట్లాడుతూ ..మరో ఆరు నెలలు పొడిగింపు చేసినందుకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ ఆరు నెలల కాలంలో ఈ సహకార వ్యవస్థను ఎంతో అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని పేర్కొన్నారు.సహకార కేంద్ర బ్యాంకు ను లాభాల బాటలో నడిపిస్తామని అన్ని రకాల రుణాలను రైతులకు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీ ఏసి రెడ్డి దయాకర్ రెడ్డి , పాలకవర్గ సభ్యులు శ్రీ పాశం సంపత్ రెడ్డి ,శ్రీ గుడిపాటి సైదులు ,శ్రీ కొండ సైదయ్య ధనావత్ జయరాం ,బంటు శ్రీనివాస్ , కందరబోయిన వీరస్వామి , గొల్లగూడ పి ఎ సి ఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగ రత్నం రాజు ఇతర పి ఎ సి ఎస్ చైర్మన్ లో పాల్గొన్నారు.

## స్వయంభు దుర్గాదేవి అమ్మవారికి శ్రావణ శుక్రవారం అభిషేకం

### గానుగబండ గ్రామంలో 108 జలబింద లతో జలాభిషేకం చేసిన భక్తులు

తుంగతుర్తి, ఆగస్టు 15,(ప్రజా జ్యోతి): శ్రావణమాసం మూడో శుక్రవారం సందర్భంగా మండల పరిధిలోని గనుగబండ గ్రామంలో కనకదుర్గమ్మ ఆలయంలో స్వయంబు దుర్గాదేవి అమ్మవారికి 108 జలబిందలతో భక్తులు జలాభిషేకం నిర్వహించారు.



ఈ సందర్భంగా గుండగాని వెంకటేశ్వర్లు-స్వప్న దంపతుల ఆధ్వర్యంలో అమ్మవారిని ఆలయ అర్చకులు శ్రీకాంత్ పట్టుచీరలతో అలంకరించగా, భక్తులు అమ్మవారిని దర్శించుకుని వివిధ రకాల పూజలు చేశారు అనంతరం అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ నల్లు రామచంద్ర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాయం ఝాన్సీ రాజి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహిళా మండల కమిటీ అధ్యక్షురాలు సత్తెమ్మ, పొట్ల శ్రీను, హనుమాన్ భక్తులు అబ్బ గాని రవి, వీరబోయిన లింగయ్య, భాష బోయిన వెంకన్న, శీగ శ్రీనివాస్, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రైవేట్ ఎలక్ట్రీషన్ యూనియన్ ఆధ్వర్యంలో 79 వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

నార్కట్ పల్లి, ఆగస్టు 15 ( ప్రజా జ్యోతి ): మండల కేంద్రంలో 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నార్కట్ పల్లి ప్రైవేట్ ఎలక్ట్రీషన్ యూనియన్ అధ్యక్షుడు మర్రి యాదగిరి ఆధ్వర్యంలో శు



క్రవారం జాతీయ పథకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు బోడ వెంకన్న గౌడ్, బెల్లి దశరథ, ఉ పాధ్యక్షుడు దొప్పేటి కనకరావు, బత్తిని రవి, కోశాధికారి కొప్పు అంజన్ కుమార్ గౌడ్, ఆర్గనైజర్ వీరబాబు, ప్రచార కార్యదర్శి చిరంజీవి, శ్రవణ్, సంపత్, శంకర్, సురేందర్ రెడ్డి, ప్లంబర్ అధ్యక్షుడు ఈశ్వర్ పాల్గొన్నారు.

## పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

నార్కట్ పల్లి, ఆగస్టు 15 ( ప్రజా జ్యోతి): పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆటో యూనియన్ నార్కట్ పల్లి ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నల్గొండ చౌరస్తా



లో ఆటో యూనియన్ అధ్యక్షుడు షేక్ జానీ శుక్రవారం జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దండు ఎల్లయ్య, వాకాటి మారయ్య, సిగ యాదయ్య, ఆమనగంటి సైదులు, వాకోటి నరసింహ, మర్రి రమేష్, వెంకట్ రెడ్డి, మట్టిపల్లి రవి, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## స్వతంత్ర దినోత్సవం రోజున జాతీయ జెండాకు అవమానం!

– తప్పును సరి దిద్దుకోకుండ దబాయించిన ఎంపిడిఓ రవిశ్వర్ గౌడ్!



**నస్రుల్లాబాద్ 15 ఆగస్టు (ప్రజా జ్యోతి)** నసురుల్లబాద్ మండలకేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవం రోజున సాక్షాత్తు తాహసిల్దార్ చేతిలోనే జాతీయ జెండా కు అవమానం జరిగింది. ఈ ఘటన కామారెడ్డి జిల్లా, నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయం ఆవరణలో జరిగింది. 79వ జాతీయ జెండా పండగ సందర్భంగా రెవిన్యూ కార్యాలయం లో తాహసిల్దార్ సువర్ణ జాతీయ పథకాన్ని పై వరకు ఎగురవేసి మళ్లీ కిందికి దించి అనంతరం మళ్లీ జాతీయ జెండాను ఎగురవేసే క్రమంలో జెండా పూర్తిగా పైకి వెళ్లకుండానే మధ్యలోనే జెండాను ఎగరవేశారు. ఈ దృశ్యాన్ని చిత్రీకరిస్తున్న జర్నలిస్టులను స్థానిక మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి రవిశ్వర్ గౌడ్ ఫోటోలు తీయరాదని దబాయించడం, చర్చనీయాంశం అయింది. అనంతరం నాయకులతో మాట్లాడించి వార్త ప్రచురితం కాకుండ చూడండని చెప్పడం కోసమెరుపు.

### 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో

## ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం





**బాన్సువాడ ఆర్ సి ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)** భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బాన్సువాడ శాసనసభ్యులు క్యాంపు కార్యాలయంలో మరియు ఆటోనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వద్ద జాతీయ జెండాను ఎగురవేసిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి పాల్గొన్న రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి ,బాన్సువాడ డీఎస్పీ విఠల్ రెడ్డి లు పాల్గొన్నారు. అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, విద్యార్థులు, ప్రజలతో కలిసి బాన్సువాడ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద అశోక స్థూపాన్ని ఆవిష్కరించిన పోచారం ఉదయం బాన్సువాడ పట్టణంలోని తన నివాసం వద్ద జాతీయ జెండాను ఎగురవేసిన పోచారం ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, ఆటోనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థులు,ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

– త్రిబుల్ ఐటీలో సీటు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులకు నగదు ప్రధానం





**సదాశివనగర్ ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలంలోని ఉత్తునూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. శ్రీనివాసరెడ్డి జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు చేసిన వివిధ సంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఇదే పాఠశాలలో చదివి బాసర త్రిబుల్ ఐటీ లో టి. శ్రీకాంక్ష్, కె. కిరణ్ సీటు సాధించారు. స్వతంత్ర దినోత్సవ%శీ% సందర్భంగా వారి తల్లిదండ్రులను అభినందించారు. సొసైటీ ఛైర్మన్ కే. ప్రభాకర్ రావు, విజయ డైరీ ఛైర్మన్ దొడ్లే నరేందర్ రావు, ఆకిటి ప్రభాకర్ రెడ్డి, సాఫ్ట్వేర్ ఇంజనీర్ నవీన్ లు త్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులకు నగదును అందజేశారు. కెవికె గ్రూప్ కె.విజయ్ స్పోర్ట్స్ యూనిఫాంలను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల స్ఫూర్తిని, ఆశయాలను కొనసాగించాలి



**ఎల్లారెడ్డి ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)** మహనీయుల స్ఫూర్తిని, ఆశయాలను కొనసాగించాలని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మదన్మోహన్, ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో కార్యాలయంలో జెండా వందనం చేశారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ, దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు త్యాగాలు చేశారని.. వారి త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు పోరాటం చేశారని, వారి త్యాగాలకు ప్రతిరూపకంగా దేశానికి స్వాతంత్రం వచ్చిందని గుర్తుకు చేశారు. మహనీయుల స్ఫూర్తిని, ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ ప్రజలందరికీ 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా, ఏఎంసి ఛైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి, పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ ప్రశాంత్ గౌడ్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ సత్యనారాయణ,పద్మ శ్రీకాంత్, పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, మాజీ జెడ్పిటిసిలు ఉషా గౌడ్, నాగిరెడ్డిపేట మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



### 79 స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో

## మెకానిక్ మైనారిటీ సంఘాలు!





**బీర్కూర్ ఆగస్టు 15 ప్రజాజ్యోతి** కామారెడ్డి జిల్లా బీర్కూరు మండల కేంద్రంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో కుల మతాలకు అతీతంగా మైనారిటీలు మెకానిక్ యూనియన్స్ ఘనంగా జరుపుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ అందరం అహింసా మార్గంలో నడుచుకుంటూ సోదర భావంతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రబ్బాని , మైముద్ సద్దాం ,తదితరులు పాల్గొన్నారు.

### డోంగ్లి తహసీల్దార్ కార్యాలయంలో

## 79 స్వాతంత్ర దినోత్సవం జెండా ఆవిష్కరణ





**మద్నూర్ ఆగస్టు 15 ప్రజా జ్యోతి** డోంగ్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

### ఎమ్మెల్యే క్యాంపు

## కార్యాలయంలో స్వాతంత్ర వేడుకలు



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 15.(ప్రజాజ్యోతి)** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఎగరవేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ కానిస్టేబుల్‌గా..

**సదాశివనగర్ ఆగస్టు15 (ప్రజాజ్యోతి)**



సదాశివనగర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ శశికాంత్ విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు, స్వాతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా కామారెడ్డిలో కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్, ఎస్పీ రాజేష్ చంద్ర, చీఫ్ గెస్ట్ కోదండ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు టై బెల్టులు అందజేత

– లావణ్య మల్లేష్ మాజీ సర్పంచ్



**రామారెడ్డి ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)** రామరెడ్డి మండల పరిధిలో గల గొల్లపల్లి గ్రామములో ప్రాథమిక పాఠశాలలో 15 ఆగస్టు 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించిన ప్రాథమిక ప్రదనోపాధ్యాలు రాజు కుమార్, ఉపాధ్యాయులు అశ్విక్ వారు పాఠశాల కు ప్రయివేటు కు ధీటుగా వారికి ప్రోత్సాహము ఉండాలి.పిల్లలను ప్రైవేటుకు వెళ్లే వారి కంటే ప్రభుత్వం పాఠశాల లోనే తీర్చిదిద్దుతామని పాఠశాల సిబ్బంది అన్నారు. పిల్లలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తాము అనగానే వారు పిల్లలకు టై బెల్టు డొనేషన్ చేసిన గ్రామ మాజీ సర్పంచ్ లావణ్య మల్లేశ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీడిసి అధ్యక్షులు వీడిసి సభ్యులు గ్రామ పెద్దలు గ్రామ యువత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**రామారెడ్డి ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో ఆయా గ్రామాలలో ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్, ఆయా గ్రామ పంచాయతీలలో, ప్రభుత్వ హాస్పిటల్, మండల ఎంపీడీవో కార్యాలయం లో నాగేశ్వర్, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఉమలత, స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ లావణ్య, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఘనంగా జెండా ఆవిష్కరణ జరిపారు. తదుపరి అంగన్వాడి, ఐకెపి, వ్యవసాయ శాఖ, వెటర్నరీ హాస్పిటల్, వివిధ యువజన సంఘాలు, కుల సంఘాల ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, అనధికారులు, స్పెషల్ గ్రామపంచాయతీ అధికారులు, యువకులు, గ్రామ పెద్దలు, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నగదు బహుమతి అందజేత

**కమ్మర్‌పల్లి ఆగస్టు 15,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండలం ఉప్లూర్ హైస్కూల్‌లో 2024-25 విద్య సంవత్సరము టెన్త్ క్లాస్ లో మొదటి, రెండవ స్థానం లో పాస్ ఐనా విద్యార్థుల కు నగదు బహుమతి అందచేశారు.ఎనుగద్దుల చక్రవర్తి మొదటి15000, రెండవ 10000 లను ప్రకటించగ శుక్రవారం రోజున చక్రవర్తి తరపున దయానంద్ వచ్చి మొదటి బహుమతి కండ్లి అబిలాష్, రెండవ బహుమతి మొగిలి అక్షయ్ కు అందచేశారు .అలాగే పోతు చిన్న రాజేశ్వర్ తరుపున విద్యార్థులకు మరో 500 చొప్పున నగదు బహుమతి అందచేశారు. ఈ కార్యక్రమం లో హెడ్ మాస్టారు రాజన్న. ఉపాధ్యాయ లు శ్రీమల్ల దేవన్న. సల్లూరు కిషన్, గ్రామ పెద్దలు పాలుగోన్నారు.



## నాగపూర్‌లో జెండా వేడుకలు

**కమ్మర్‌పల్లి ఆగస్టు 15,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండల ము నాగపూర్ గ్రామంలో శుక్రవారం రోజున 79 వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామ సచివాలయం లో జాతీయ జెండాను ఎగురావేశారు. విద్యార్థులు జాతీయ గీతని పాడారు. అలాగే అంగన్వాడీ, పాఠశాల లో జెండను ఎ గురవేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ శ్రీనివాస్, కార్యదర్శి సంధ్య, మార్కెట్ చెర్మన్ నర్సయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## ఘనంగా స్వాతంత్ర వేడుకలు

**మాక్లూర్ ఆగస్టు 15 (ప్రజా జ్యోతి ).** మాక్లూర్ మండల ప్రభుత్వ కార్యాలయాలలో 79 వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శేఖర్,పోలీస్ స్టేషన్ లో ఎస్సై రాజశేఖర్, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బ్రహ్మానందం, విద్యుత్ సబ్ స్టేషనలో ఏ ఈ మిథున్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, విద్యుత్, మండల సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర వేడుకలు





**కమ్మర్ పల్లి ఆగస్టు 15 ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండల ప్రభుత్వ కార్యాలయాలలో 79 వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రసాద్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై అనిల్ రెడ్డీ, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్, విద్యుత్ సబ్ స్టేషనలో ఏ ఈ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండలం లోని అన్ని గ్రామ సచివాలయం లో జెండా ను ఏ గురవేశారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి లు, రెవెన్యూ, విద్యుత్, మండల సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.



# ఆర్మీ జవాన్ తోట అనిల్‌ను వెతికించాలి

- రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలి



కొమురవెల్లి,ఆగస్టు 15,(ప్రజాజ్యోతి) అయినా పూర్ గ్రామంలో వారి కుటుంబం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి ధైర్యాన్ని చెప్పారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి గారు మాట్లాడుతూ గ్రామంలో గుంట భూమిలేని నిరుపేద కుటుంబం అయినా అనిల్ కుటుంబం వారు వారి తండ్రి ట్రాక్టర్ నడుపుకుంటూ కొడుకును చదివించి ఆర్మీ ఉద్యోగం 11 సంవత్సరాల నడుస్తున్న క్రమంలో ఈ నెల ప్రమోషన్ సికింద్రాబాద్లో లో ట్రైనింగ్ చేసి అయినాపూర్ గ్రామానికి వచ్చి 18 రోజులు ఇక్కడ ఉండి తేదీ 6/08/2025 పంజాబ్ రాష్ట్రానికి సికింద్రాబాద్లో ట్రైన్ ద్వారా పోయి ఉద్యోగం 08/08/2025 రోజున ఉద్యోగం చేసి రాత్రి సమయంలో లేడు అని ఆర్మీ వాళ్లు సమాచారం ఇవ్వడంతో వీరి కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని పంజాబ్ రాష్ట్రం తో మాట్లాడి ఆర్మీ అనిల్ ఎక్కడున్నాడో వెతికించి వారి కుటుంబానికి భరోసా ఇవ్వాలని తెలపడం జరుగుతుంది ఇతడికి 11 నెలల బాబు శివన్స్ తల్లి అనిల్ భార్య అనూష మరియు వారి తండ్రి నరసింహులు మంగమ్మ గార్లను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అత్తిని శారద మండల కార్యదర్శి తాడూరి రవీందర్ తేలు ఇస్తారీ పుల్లంపల్లి సాయిలు ఆరుట్ల రవీందర్ తదితరులు ఉన్నారు.

# 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేసిన సంభోగ యాదగిరి





రాయపోల్ ఆగస్టు 15 ప్రజా జ్యోతి సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం ఇందుప్రియల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర వేడుకలు జరిగాయి, ఈ కార్యక్రమంలో సంబంగ యాదగిరి గత స్వాతంత్ర వేడుకల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీ ని 2024-25 సంవత్సరానికి సంబంధించిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు 10వ తరగతిలో మొదటి ర్యాంక్ వచ్చిన వారికి 10000 రూపాయల సహాయం అలాగే రెండవ ర్యాంకు వచ్చిన వారికి 5000 రూపాయల సహాయం చేస్తానని, ఇచ్చిన మాట ప్రకారం ఇందుప్రియల్ గ్రామం నుండి దౌల్తాబాద్ మండలంలో మొదటి ర్యాంక్ వచ్చిన అన్ను (547) 10000/-రూపాయల సహాయం మరియు రెండవ ర్యాంక్ వచ్చిన క్రిష్ణేశ్వరికి (505) ,5000/- సహాయం అందించడం జరిగింది, 2024-25 లో ఉత్తీర్ణులైన అందరి విద్యార్థిని విద్యార్థులకు డిక్షనరీలను అందజేశారు, సంభోగ యాదగిరి మాట్లాడుతూ పాఠశాల గతంలో కూడా విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్స్ కి ప్యాడ్స్ మధ్యాహ్నం పూట అల్పాహారం గేమ్స్ కీ బహుమానాలు ఇలా కార్యక్రమాలు చాలా కార్యక్రమాలు చేశారని వారు కొనియాడారు, ఈ కార్యక్రమంలో పి హెచ్ సి డాక్టర్ కిరణ్ కుమార్ జడ్పిహెచ్ఎస్ హెచ్ఎం ఎండి అబ్దుల్ హుస్సేన్ ,ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ శ్యామల కుమార్ ,మాజీ ఎంపీటీసీ వీరమ్మ మల్లేశం , అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ గడ్డమీద రేఖ పోతురాజు యాదమ్మ కిష్టయ్య అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు సంబగ రాజేందర్, నూరంపల్లి ప్రవీణ్ ,మేడ్చల్ నవీన్ గజిబింకర్ ప్రభాకర్ పాఠశాల ఉపాధ్యాయులు మరియు గ్రామ ప్రజలు యువత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





చిన్నకోదూరు ప్రజా జ్యోతి ఆగస్టు 15 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని అన్ని గ్రామాలలో జాతీయ జెండాను ఘనంగా అవిష్కరించారు. మండల కేంద్రమైన చిన్న కోదూరు తహసిల్దార్ కార్యాలయం వద్ద సలీం జెండా ఆవిష్కరించి విద్యార్థులకు బుక్స్ పెన్నులు అందజేశారు , మండల పరిషత్ కార్యాలయం వద్ద మండల ప్రత్యేక అధికారి, పిడి జయదేవ్ ఆర్య,ఎంఈఓ యాదవ రెడ్డి, వెలుగు కార్యాలయం వద్ద సమైక్య అధ్యక్షురాలు ఇబ్రహీం నగర్ మోడల్ పాఠశాలలో ప్రిన్సిపల్ సతీష్ కుమార్ స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద సంఘ అధ్యక్షులు హనుమంతు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై సైఫ్ అలీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఐశ్వర్య,మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల వద్ద ప్రత్యేక అధికారులు, ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కుల సంఘాల వద్ద అధ్యక్షులు జెండాలను పరిష్కరించారు. ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను గ్రామీణ ప్రాంతాలలో ఘనంగా జరుపుకున్నారు.

# ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

- రాయపోల్ మండలంలోని రెపరెపలాడిన జాతీయ జెండా



రాయపోల్ ఆగస్టు 15 (ప్రజా జ్యోతి): రాయపోల్ మండలంలోని 79 వస్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాయపోల్ మండలంలోని వివిధ గ్రామాలలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా వేడుకలు ఘనంగా జరిగాయి. రాయపోల్ మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద కృష్ణమోహన్ , మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో బాలయ్య పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై మానస, ఎంఈఓ కార్యాలయం వద్ద మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి,గ్రామ పంచాయతీ వద్ద స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో బాలయ్య , ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ బల్ల మహారాజు,ఐకెపి కార్యాలయం మండల, కార్యదర్శి కవిత, సౌందర్యజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలవద్ద ప్రధానోపాధ్యాయులు నాగరాజు, రైతు వేదిక వద్ద మండల వ్యవసాయ అధికారి నరేష్,బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద గ్రామ అధ్యక్షులు కొంగరి స్వామి, బిజెపి పార్టీ కార్యాలయం వద్ద అందిపూర్ రాజు గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భాగన్నగారి రాజిరెడ్డి, ప్రాథమిక పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు హనుమంత రెడ్డి, అంగన్వాడి సెంటర్ల వద్ద అంగన్వాడి టీచర్లు, వెలుగు గ్రామ సంఘం వద్ద సౌందర్య, అంబేద్కర్ సేవాసమితి ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ వద్ద అంబేద్కర్ సేవా సమితి సభ్యులు ,కేజీవీబీ పాఠశాల వద్ద ఎస్ఓ సుగంధలత జాతీయజెండాను ఎగురవేశారు. కాగా మండలంలోని ఆయా గ్రామాల లో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఎగరవేశారు, కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులసాంస్కృతిక నృత్యాలకు ఆకర్షితులయ్యారు. పాఠశాలలో జరిగిన క్రీడా పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ కుమ్మరి లావణ్య, ఆర్ఐ , ఐకేపీ ఏపీఎం యాదగిరి, గ్రామపంచాయతీ కార్యదర్శి శివకుమార్, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, బిజెపి పార్టీ నాయకులు బాగన్నగారి రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పెట సుధాకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తుగారి కిష్ట రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల రామా గౌడ్ మాజీ ఎంపీటీసీ రాజు గౌడ్, మాజీ సర్పంచులు సింగరపోయిన స్వామి , ఫార్మసిస్ట్ లింగం పూర్వ విద్యార్థులు ,మంగలినరేష్,తుప్పత్తి ప్రవీణ్ పాఠశాల ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, మండల ప్రజా పరిషత్ సిబ్బంది, ఐకెపి సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిమ కల్పించిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందచేశారు.

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

- త్యాగదనుల ఫలితమే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- తహసిల్దార్ శ్రీనివాస్ చారి - ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా





కొల్చారం (ప్రజాజ్యోతి) ఆగస్టు 15 : 79 సంవత్సరాల క్రితం స్వాతంత్రం వచ్చిన దేశంలో అక్కడక్కడ ఇప్పటికి సంఘటనలు జరుగుతున్నాయని వాటిని పారదోలెందుకు ప్రతి పౌరుడు మేధావులంతా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల తహసిల్దార్ శ్రీనివాస్ చారి మండల అభివృద్ధి అధికారి రఫిక్ ఉన్నిసా లు స్పష్టం చేశారు. శుక్రవారం నాడు స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను వారి ప్రాంగణాలలో ఆవిష్కరించారు. అలాగే కొల్చారం పంచాయతీ వద్ద స్పెషలాఫీసర్ తహసీల్దార్ జెండా ఏగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 200 ఏళ్ళ క్రితం నుండి బ్రిటిష్ వారితో పోరాడి ప్రాణం పోయినా సరే దేశ స్వాతంత్రం ముఖ్యమని పోరాడి సాధించిన త్యాగదనులందరికీ నివాళు లర్పిస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు పదిహేను భారతదేశపు స్వాతంత్ర్య దినోత్సవంగా జరుపుకోబడుతోంది. 1947 ఆగస్టు పదిహేనున భారతదేశం వందల ఏళ్ళ బానిసత్వాన్నుంచి విడుదలయింది. దానికి గుర్తుగా, స్వాతంత్ర్యానంతరం కేంద్ర ప్రభుత్వం ఆగస్టు పదిహేనుని భారత స్వాతంత్ర్య దినోత్సవంగా, జాతీయ శెలవు దినంగా ప్రకటించి అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమం లో ఎంఈఓ సత్యనారాయణ రావు, డిప్యూటీ తహశీల్దార్ నాగవర్ధన్, ఏవో శ్వేత, ఏపీఎం లక్ష్మీనారాయణ,సిబ్బంది రాకేష్, భూమయ్య, స్రవంతి, సొసైటీ చైర్మన్ మనోహర్, సంఘ మేశ్వర్, రాజగౌడ్, ప్రభాకర్, చిన్న రాములు, యాదగిరి, భాస్కర్, ఆంజనేయులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మారెడ్డి వర్ధంతి సందర్భంగా మేఘ రక్తదాన శిబిరం

- వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న వెల్దుర్తి బిఆర్ఎస్ నాయకులు






వెల్దుర్తి ప్రజాజ్యోతి ఆగస్టు 15 మెదక్ జిల్లా నర్సాపూర్‌లో దివంగత మాజీ జడ్పీటీసీ వాకిటి లక్ష్మారెడ్డి 26వ వర్ధంతిని శుక్రవారం ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. లక్ష్మారెడ్డి విగ్రహానికి ఎమ్మె ల్యే సునీతాలక్ష్మారెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తదానం చేశారు. వెల్దుర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి రక్తదానం చేశారు. లక్ష్మారెడ్డిపై అభిమానంతో అశేష సంఖ్యలో తరలివచ్చి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని రక్తదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అభిమానులకు, కార్యకర్తలకు, నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

# 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



చిన్నశంకరంపేట (ప్రజా జ్యోతి) చిన్నశంకరంపేట మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాలలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐ నారాయణ, మండల విద్యా వనరులయందు ఎంఈఓ పుష్ప వేణి, తాసిల్దార్ కార్యాలయం ముందు తాసిల్దార్ మాలతి, ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు ప్రిన్సిపాల్ శశిధర్, అమరవీరుల స్థూపం యందు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాన సత్యనారాయణ, లక్ష్మారెడ్డి, జడ్పీ పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు దీప్లా రాథోడ్, పంచాయతీ కార్యాలయం ఈవో ప్రదీప్, లైబ్రరీ గణేష్, పతాకావిష్కరణ చేశారు.వాడ వాడల మువ్వన్నెల జెండా రేపరెపలాడింది

# ఘనంగా ఎమ్మెల్యే కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండా ఎగురవేసిన శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు
- పాల్గొన్న నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు



జహీరాబాద్,ఆగస్టు 15( ప్రజా జ్యోతి న్యూస్ ) నియోజకవర్గ పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహిస్తూ ప్రజలకు ఎమ్మెల్యే మాణిక్ రావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... బ్రిటిష్ వారు భారతదేశానికి వ్యాపార సామ్రాజ్య విస్తరణ కోసం వచ్చి భారతీయులపై పెత్తనం చెలాయించారు. దేశ సంపదను కొల్లగొట్టడమే కాకుండా ప్రజల మాన ప్రాణాలను బలి తీసుకోవడంతో ఎందరో వీరులు తమ ప్రాణలను పణంగా పెట్టి దేశ స్వాతంత్రం కోసం పోరాటం సాగించారన్నారు. ఈ పోరాటంలో ఎంతోమంది దేశ నాయకులు తమ ప్రాణాలను అర్పించి దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చారన్నారు. గాంధీ, సుభాష్ చంద్ర బోస్, భగత్ సింగ్, నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, అల్లూరి సీతారామరాజు వంటి వీరుల త్యాగాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని దేశం కోసం సేవ చేయాలన్నారు. కార్యక్రమంలో మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, మాజి మున్సిపల్ చైర్మన్ లు అల్లాడి నర్సింలు, తంజిమ్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, పాక్స్ చైర్మన్ మచ్చెందర్, సీనియర్ నాయకులు నామ రవి కిరణ్, రైల్వే బోర్డు మెంబర్ షేక్ ఫరీద్, మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్, మొహియుద్దీన్ మాజి కౌన్సిలర్ అబ్దుల్లా, మాజి సర్పంచ్ లు ఎంపీటీసీ లు, అధ్యక్షులు, మున్సిపల్ వార్డ్ అధ్యక్షులు, ఉద్యమకారులు, బి ఆర్ ఎస్వీ నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా టోకెన్ల కోసం క్యూ లైన్‌లో రైతులు



చిన్న శంకరంపేట (ప్రజా జ్యోతి) మండలంలోని మదూర్ ప్రాథమిక వ్యవసాయ కేంద్రం వద్ద యూరియా లారీ రావడంతో రైతులందరూ యూరియా కోసం అధిక సంఖ్యలో క్యూలైన్లో నిలబడి ఉన్నారు వరి నాట్లు కలుపు తీసిన నేపథ్యంలో రైతులు వినియోగించే యూరియా కొరత ఉండడంతో యూరియా కొరత తీర్చాలని వ్యవసాయ శాఖ అధికారులను రైతులు కోరుతున్నారు.

# శ్రీనిధి పాఠశాలలో వినూత్నంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



ఆందోలు, ఆగస్టు 15, (ప్రజాజ్యోతి): జోగిపేట శ్రీనిధి పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు వినూత్నంగా నిర్వహించారు. ఈ సంవత్సరం స్వాతంత్రం సిద్ధించిన రోజు, శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు వెను వెంటనే రావడంతో జోగిపేట లోని శ్రీనిధి పాఠశాలలో శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ వేడుక, శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు కలిపి వినూత్నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు భరతమాతగా దేశ సైనికులు గా, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్, రాధా కృష్ణులు వంటి వివిధ వేషధారణలో అలరించారు. పాఠశాల ఆవరణలో ప్రిన్సిపాల్ సూర్య ప్రకాష్ జండా ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నేటి మన దేశ స్వాతంత్ర్యం నాటి జాతీయ నాయకుల త్యాగాల ఫలితమే అని, స్వాతంత్ర పోరాటంలో జాతీయ నాయకుల పోరాట పటిమను విద్యార్థులకు వివరించి చెప్పారు. భరత గడ్డపై మువ్వన్నెల జెండాను రెపరెపలాడించిన జాతీయ నాయకులను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# పదో తరగతిలో మెరిట్ మార్కులు పొందిన విద్యార్థులకు నగదు బహుమతి



చిన్నశంకరంపేట (ప్రజా జ్యోతి) పదో తరగతిలో 2024- 25 సంవత్సరంగాను జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల శేరిపల్లిలో నీ విద్యార్థి టీ. కళ్యాణికి రూ.1000, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థి అనసూయ రూ 500 రూపాయలు నగదును కాంగ్రెస్ నాయకుడు గజ్వేల్ లక్ష్మీనరసింహులు అందించారు. 79 వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరుపుకున్న అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పాఠశాలకు మంచి పేరు తెచ్చినందున ఈ నగదును ప్రోత్సాహంగా అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు జంగర్ల గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీరామ్ భారత్, సిహెచ్ బాలాజీ, బాబు, బాలకృష్ణ, భాను, బాబు, విజయ్, గ్రామ యూత్ ఎస్ అరుణ్ యాదవ్, ప్రశాంత్, రాశేఖర్, సురాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండా ఆవిష్కరించిన మంత్రి దామోదర్



అందోలు, ఆగస్టు 15, (ప్రజాజ్యోతి): 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బంజారాహిల్స్‌లోని తన నివాసంలో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు మంత్రి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన అమరవీరులను, ఉద్యమకారుల పోరాటాలను ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేసుకున్నారు. నాయకుల పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని, ప్రజలంతా దేశ సేవలో ముందుండాలని సూచించారు.

# తెలంగాణను సగర్వంగా నిలబట్టే సంకల్పంతో ప్రభుత్వం పని చేస్తుంది







రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 15(ప్రజాజ్యోతి) :** ప్రపంచ వేదికపై తెలంగాణను సగర్వంగా నిలబెట్టే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో జరిగిన ఉత్సవాలలో ముఖ్య అతిధిగా పాల్గొని జాతీయ జెండాను తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యుడు గడ్డం ప్రసాద్ కుమార్ ఎగురవేశారు. మొదటగా జిల్లా సాయుధ బలగాల గౌరవ వందనం స్పీకర్ ప్రసాద్ కుమార్ స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి సభాపతి మాట్లాడుతూ.. చరిత్రలో ఆగస్టు 15వ తేదీకి విశిష్టమైన స్థానం ఉందని, రెండు శతాబ్దాలపాటు విదేశీయుల నిరంకుశ పాలనలో నలిగిన మన జాతి, స్వేచ్ఛా వాయువులు పీల్చిన మహత్తరమైన రోజు ఇదన్నారు. మహానుభావుల నాయకత్వంలో, ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్రం లభించిందన్నారు. ?డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న మన రాజ్యాంగం, ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచేలా భారతదేశాన్ని నిలబెట్టిందని, మన ఆకాంక్షలకు అనుగుణంగా సమస్యలను పరిష్కరించుకునే ప్రజాస్వామ్య భారతదేశాన్ని మనము నిర్మించుకున్నామన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యవసాయ చరిత్రను తిరగ రాసి అన్నదాతల సంక్షేమానికి గత ఏడాదిన్నరలోనే 1 లక్ష 13 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసిందని అన్నారు. గత ఏడాది ఇదే ఆగస్టు 15న రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టి రాష్ట్రంలోని 25 లక్షల 35 వేల మంది రైతులకు 20 వేల 616 కోట్ల రుణమాఫీ చేసి ఈ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం రాయని కొత్త చరిత్ర రాసిందని ఆయన అన్నారు. జిల్లాలో రైతు రుణ మాఫీ పథకం క్రింద మొత్తం 1 లక్ష 358 మంది రైతన్నలకు 8 వందల 49 కోట్ల రూపాయలు రుణ మాఫీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయాన్ని అందజేస్తుట్లు, కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేయడం జరిగిందని, ?ఈ పథకం క్రింద వికారాబాద్ జిల్లాలో ఈ వానాకాలంలో 2 లక్షల 76 వేల 537 మంది రైతులకు గాను 363 కోట్ల 10 లక్షల రూపాయలు ఆయా రైతుల ఖాతాలో జమ చేయబడినదని స్పీకర్ తెలిపారు. ?వ్యవసాయానికి ఉచిత విద్యుత్ లో భాగంగా 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తూ దీని కోసం ఏడాదికి 16 వేల 691 కోట్ల సబ్సిడీని విద్యుత్తు సంస్థలకు చెల్లిస్తున్నట్లు ఆయన తెలిపారు. ?నిరుపేదల ప్రతి ఒక్కరి సొంత ఇంటి కల నిజం చేయాలని జిల్లాకు మంజూరైన 13 వేల 640 ఇళ్ళలో ఇప్పటివరకు 10 వేల 885 గృహాలు నిర్మించడానికి ఆమోదించడం జరిగిందని, ఇప్పటివరకు బేస్మెంట్ నిర్మాణం పూర్తి చేస్తుకున్న ఒక వెయ్యి 227 మంది లబ్ధిదారులకు 8 కోట్ల 58 లక్షల రూపాయల చెల్లింపులు జరిగినట్లు ఆయన తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద ఇటీవలే 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటడం రాష్ట్ర ప్రభుత్వం విజయాలలో మరో మైలురాయని , ఈ పథకం కింద ఆడబిడ్డలకు 6 వేల 790 కోట్లు ఆదా అయ్యాయన్నారు. సబ్సిడీపై కేవలం 500 రూపాయలకే వంట గ్యాస్ సిలెండర్ సరఫరా చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా వికారాబాద్ జిల్లాలో ఇప్పటివరకు 1 లక్ష 4 వేల 300 సిలిండర్లను పంపిణీ చేసినట్లు స్పీకర్ తెలిపారు. గృహ జ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగం జిల్లాలోని మొత్తం 1 లక్ష 39 వేల 812 కుటుంబాలకు ఇప్పటి వరకు 47 కోట్ల 93 లక్షల రూపాయల సబ్సిడీని ప్రభుత్వం అందజేసినట్లు ఆయన తెలిపారు. 13 వేల కోట్ల రూపాయల వ్యయంతో, మూడు కోట్ల పది లక్షల మందికి సన్నబియ్యం అందించడం జరుగుతుందని అర్హులైన వారందరికీ ఈ ఏడాది జూలై 14 నుంచి రాష్ట్రం వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించారని,జిల్లాలో కొత్తగా 25 వేల 669 కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రతి రైతు మరణానికి సంబంధించి 5 లక్షల రూపాయల చొప్పున మొత్తం 49 కోట్ల రూపాయలు వారి కుటుంబ సభ్యుల నామినీ ఖాతాల్లో రైతు బీమా జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పథకం వల్ల వికారాబాద్ జిల్లాలో గడిచిన ఏడాదిన్నర కాలంలో 25 వేల 45 మందికి శస్త్ర చికిత్సలు అందించగా ఇందుకు గాను 65 కోట్ల 29 లక్షలు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. సీఎంఆర్ పథకం ద్వారా వికారాబాద్ జిల్లాలో 9808 మంది లబ్ధిదారులకు 56 కోట్ల 24 లక్షల 63 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగిందని



తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద జిల్లాలో 19 వేల 888 కుటుంబాలకు 11 కోట్ల 93 లక్షల చెల్లింపులు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయించడం, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టించడం, పెట్రోల్ బంక్ ల నిర్వహణ, సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్టీసీకి అద్దె బస్సులు ఇప్పించడం వంటివి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఆడబిడ్డల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం మొత్తంగా 46 వేల 689 కోట్లను సమకూర్చిందని ఆయన పేర్కొన్నారు. తాండూరు పట్టణంలో అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పనకు 7 కోట్ల 32 లక్షలతో అంచనాలు రూపొందించగా గత నెలలో శంఖుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో గత యాసంగిలో మొత్తం 13 వేల 877 మంది రైతుల నుండి 98 వేల 343 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 230 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో నేరుగా జమ చేయడం జరిగిందని అలాగే సన్న రకం వరి ధాన్యంకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లించడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ కమిటిల ఆధ్వర్యంలో 58 వేల 650 మెట్రిక్ టన్నుల సామర్థ్యము కల్గిన 25 గోదాములు ఉన్నాయని, నాబార్డు స్కీం కింద మరో 40 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యము కల నూతన గోదాములు జిల్లాకు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి 30 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించి అభివృద్ధి పనులను ప్రారంబించటం జరిగిందని, వికారాబాద్ పట్టణంలో 50 లక్షలతో రైతు బజారు నిర్మాణం జరుగుతున్నదని ఆయన అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజవర్గానికి 200 కోట్లతో ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను మంజూరు చేసిందని, కొడంగల్‌లో మెడికల్, నర్సింగ్, ఫిజియోథెరపీ కాలేజీ నిర్మాణానికి 197 కోట్ల 50 లక్షలు మంజూరై పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. జిల్లాలోని గిరిజన విద్యాలయాలలో మొత్తం 3 వేల 737 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, నలుగురు గిరిజన విద్యార్థులకు డాక్టర్ అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా పథకం కింద ఒక్కొక్కరికి 20 లక్షల రూపాయల చొప్పున మొత్తం 80 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది అన్నారు. ఐటిఐలను టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ వారి సహకారంతో అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్లుగా మార్చడానికి 23 కోట్లతో నిర్మిస్తున్న భవనాలు పూర్తి దశలో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు మొత్తం ఒక వెయ్యి పదకొండు పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం అమలవుతుందని ఈ పథకం క్రింద 93 వేల 151 విద్యార్థిని విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని ఆయన తెలిపారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద 19 పాఠశాలల్లో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా విద్య భోధనను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో వివిధ శాఖలలో మొత్తం ఒక వెయ్యి 620 నూతన ఉద్యోగాలు నియామకాలు చేపట్టామని అన్నారు. భూభారతి చట్టాన్ని తెచ్చి రాష్ట్ర స్థాయిలో జిల్లాకు సంబంధించిన 14000 భూ భారతి దరఖాస్తులకు గాను 9500 దరఖాస్తులు పరిష్కరించడం జరిగిందని, మిగిలినవి పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు. 236 రెవెన్యూ క్లస్టర్లకు గ్రామ పాలన అధికారుల నియామకం జరుగుతోందని, ?భూ భారతి చట్టం-2025 క్రింద, భూ మార్పిడికి సంబంధించి సర్వే స్కెచ్ లు తయారుచేయుటకు జిల్లాలో 139 మంది అర్హులైన అభ్యర్థులకు మొదటి విడత శిక్షణ పూర్తి చేయడం జరిగిందని అంతే కాకుండ మరొక 128 మంది అర్హులైన అభ్యర్థులకు రెండో విడత క్రింద శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 496 మందికి 4 కోట్ల 96 లక్షలు పంపిణీ చేయడం జరిగిందని షాది ముబారక్ పథకం కింద 111 మంది లబ్దిదారులకు ఒక కోటి 11 లక్షలు అందజేయడం జరిగిందని ఆయన అన్నారు. ??మిషన్ భగీరథ పథకం క్రింద జిల్లాలో 2 లక్షల 2 వేల 120 ఇళ్లకు నల్లాలను బిగించి ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీటిని అందించడం జరుగుతున్నదని ఆయన అన్నారు. ?జిల్లాలో 55 కోట్ల రూపాయల వ్యయంతో 17 కొత్త 33/11 కె.వి. సబ్ స్టేషన్లు మంజూరు చేశామని తెలిపారు. ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్‌లో భాగంగా 615 ఎకరాల్లో 35,000 ఆయిల్ పామ్ మొక్కలు ఒకే రోజు జిల్లా వ్యాప్తంగా నాటడం జరిగిందని తెలిపారు.?వన మహోత్సవంలో భాగంగా 2 లక్షల 55 వేల మొక్కలు ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ ద్వారా నాటడం జరిగిందని, ఆయన తెలిపారు. జిల్లాలో స్త్రీ నిధి బ్యాంకు ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరంలో 468 సంఘాలకు 13 కోట్ల 82 లక్షల రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. చేయూత పథకం ద్వారా జిల్లాలో మొత్తం 1 లక్షా 9 వేల 695 మంది లబ్దిదారులకు ప్రతి నెలా 24 కోట్ల 63 లక్షల రూపాయలు చెల్లించబడుతోందని ఆయన తెలిపారు. జిల్లాలో పశు సంవర్ధక శాఖ ద్వారా హైబ్రిడ్ జాతి గడ్డి విత్తనాలు 75 శితం సబ్సిడీపై రైతులకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 778 చెరువుల్లో ఒక కోటి 29 లక్షల చేప పిల్లలు పంపిణీ చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్నామని స్పీకర్ తెలిపారు. ?జిల్లాలో 23 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, నాలుగు బస్తీ దవఖానాలు, రెండు పట్టణ ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలను అందించడం జరుగుతున్నదని, 4 లక్షల 27 వేల 955 మంది ఔట్ పేషెంట్లకు వైద్య సేవలు అందించడం జరిగిందని అన్నారు. పట్టణంలో 300 పడకల జనరల్ హాస్పిటల్ ప్రారంభోత్సవం, పరిగి పట్టణం లోని 30 పడకల హాస్పిటల్‌ను 100 పడకల హాస్పిటల్‌గా శంకుస్థాపన చేయడం జరిగిందని తాండూరులో 250 పడకలతో జిల్లా ఆసుపత్రి, 150 పడకలతో మాతా శిశు హాస్పిటల్ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లాలో మొత్తం 1179 చిన్న, పెద్ద చెరువులు ఉండగా కోట్ పల్లి వాగు ప్రాజెక్ట్ ఆధునీకరణకు 90 కోట్లు, జుంటుపల్లి వాగు ప్రాజెక్ట్‌కు 12 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని, పాలమూరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు ఒక వెయ్యి 470 కోట్లు మంజూరై టెండర్ దశలో ఉందని ఆయన తెలిపారు.?సర్పన్‌పల్లి ప్రాజెక్టు ఆధునీకరణకు 3 కోట్ల 60 లక్షల మంజూరుకై పరిపాలన ఆమోదం కోసం సమర్పించామని స్పీకర్ తెలిపారు. మోమిన్ పేట్ మండలం ఎన్కతలలో 45 కోట్లతో ఇండస్ట్రియల్ పార్కును అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ?2 కోట్ల రూపాయలతో ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా నాలుగు కాటేజీలతో పాటు నైట్ క్యాంపింగ్, జంగిల్ సఫారీ వసతులు అనంతగిరి లో ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ?పర్యాటక అభివృద్ధి కోసం ?అనంతగిరి గుట్టను వెయ్యి కోట్ల రూపాయలతో అంతర్జాతీయ ప్రమాణాలతో పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మెగా సంస్థతో ఒప్పందం కుదుర్చుకుందని అన్నారు. ?అదేవిధంగా వికారాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణం కోసం 235 కోట్ల రూపాయలు మంజూరు చేయగా, ఈ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు.

జిల్లాలో పంచాయత్ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా బిటి రోడ్లు, ఆరోగ్య కేంద్రాలు, సీసీ రోడ్లు, అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి మొత్తం 1,475 పనులు మంజూరు చేయగా, ఇప్పటివరకు 997 పనులు పూర్తయ్యాయని వీటికి మొత్తం 144 కోట్ల 37 లక్షల రూపాయల వ్యయం కాగా, మిగిలిన పనులు వేగంగా పురోగతిలో ఉన్నాయని తెలిపారు. కోడంగల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ లో భాగంగా 2024-25 మరియు 2025-26 సంవత్సరానికి గాను 150 కోట్లు మంజూరు కాగా 713 పనులకు గాను 142 కోట్ల పనులకు మంజూరు ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన చెప్పారు. ?స్థానిక సంస్థలలో విద్యా, ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లులను ఈ ఏడాది మార్చి 17న రాష్ట్ర శాసనసభ ఆమోదించిందని ఆయన తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ అధికారులకు సభాపతి చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ ఉత్సవాలలో పరిగి, తాండూర్ శాసనసభ్యులు టి. రాంమోహన్ రెడ్డి, బి. మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ ట్రైని కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఆర్ఓ మంగీలాల్, ఆర్డీవో వాస్తు చంద్ర, జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ బాలుర వసతి గృహంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**తాండూర్ ఆగస్టు 15 ప్రజాజ్యోతి :** తాండూర్ పట్టణ శివారులో గల ఎస్సి బాలుర వసతి గృహములో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ సిడిఓ పాండు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడిచినా సందర్భంగా కుల మతాలకు అతీతంగా అందరూ ఏకాభిప్రాయంతో జాతీయ పండుగను జరుపుకోవడం సంతోషకరమన్నారు. ప్రతి విద్యార్థి కూడా జాతీయ భావాలు అలవర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే విద్యార్థులకు ఇతర సిబ్బందికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్సీ బాలుర వసతి గృహం హెచ్ డబ్లుఓ గోవింద్, విద్యార్థులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుక



**కొడంగల్ ఆగస్టు 15 ప్రజాజ్యోతి :** కొడంగల్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ అధ్యక్షతన ఉదయం 9 గంటలకు తాసిల్దార్ బి.విజయ్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు, అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు, పుర ప్రముఖులు, పోలీసులు, ఎన్.సి.సి విద్యార్థులు పుర ప్రజలు, మరియు తాసిల్దార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో ఆఫీసులో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**కొడంగల్ ఆగస్టు 15 ప్రజాజ్యోతి :** కోడంగల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీసులో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో ఆఫీసులో జెండా వందనం గావించారు అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణారెడ్డి, ఎంపీ ఓ జగదీష్, ఏపీవో రాములు తదితర ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



**పరిగి, ఆగష్టు 15 (ప్రజాజ్యోతి) :** దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహానుభావుల, త్యాగాలను స్మరించుకుంటూ, 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పరిగి మాజీ శాసన సభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి జాతీయ పథకాన్ని ఆవిష్కరణ చేసి, ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పరిగి పట్టణ ప్రజలు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో నష్ట పోయిన రైతులు

ఆదుకునేందుకు నేరుగా రైతుల పొలాల్లో మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి





**పరిగి, ఆగష్టు 15 (ప్రజాజ్యోతి) :** పరిగి మండల కేంద్రంలోనీ పోల్కంపల్లి రైతులతో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి శుక్రవారం కలిసారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎంతో మంది రైతుల పొలాలు వాగులకు మునిగిపోయి పంట పొలాల్లో నీరు చేరింది, తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ, సంబంధిత వ్యవసాయ అధికారులతో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఫోన్‌లో మాట్లాడి రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

## సహకార సంఘాల పదవీకాలం మరో ఆరు నెలలు పొడిగింపు

- వ్యవసాయ శాఖ మంత్రి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి కృతజ్ఞతలు చెప్పిన డిసిసిబి వైస్ చైర్మన్



**తాండూర్ ఆగస్టు 15 ప్రజాజ్యోతి :** వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గం గడువు ముగిసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మరో ఆరు నెలల గడువు పెంచడం పట్ల ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్, ఎల్మకన్న కోఆపరేటివ్ సహకార సంఘం డైరెక్టర్ల బృందం ప్రభుత్వానికి అలాగే వ్యవసాయ శాఖ మంత్రితో పాటు తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్ మాట్లాడుతూ సహకార సంఘాల పదవి కాలం ఆరు నెలల క్రితమే పూర్తి అయినప్పటికీ అప్పట్లో ఆరు నెలల పాటు పదవి కాలాన్ని ప్రభుత్వం పొడిగించిన విషయం గుర్తు చేశారు. అలాగే సహకార సంఘాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడంతో పాటు రైతులకు కూడ ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించడంతోనే రాష్ట్ర ప్రభుత్వం మరో ఆరు నెలల పాటు పదవి కాలాన్ని పొడిగించడం చాలా సంతోషకరమన్నారు. రైతులకు మరింత ఉత్సాహంతో సేవలందిస్తామని చెప్పారు. సంఘం అభివృద్ధి కి సహకరించిన తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి ప్రభుత్వానికి అన్నివేళలా రుణపడి ఉంటామని చెప్పారు.

## ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్దాలి

- విద్యార్థులకు షూజ్, సాక్సు పంపిణీ చేసిన మాజీ సర్పంచ్
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రధానోపాధ్యారాలు లీలవతి





**తాండూర్ ఆగస్టు 15 ప్రజాజ్యోతి :** ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్దాలని గౌతాపూర్ మాజీ సర్పంచ్ రాజప్ప గౌడ్ సూచించారు. శుక్రవారం రోజు 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు లీలావతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులకు షూజ్, సాక్సులను ప్రధానోపాధ్యాయురాలు లీలావతి సమక్షంలో గ్రామ మాజీ సర్పంచ్ రాజప్ప గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలను ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్దడం కోసం ఉపాధ్యాయులు అందరూ కూడ బాధ్యతగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. మంచి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందం ఈ గ్రామములో నీ పాఠశాలలో ఉండడం సంతోషకరమన్నారు. అన్ని అరతలు ఉన్నటువంటి ఉపాధ్యాయ బృందం ఈ పాఠశాలను ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్దరంలో ఆదర్శవంతంగా నిలుస్తుందని ఆశాభవం వ్యక్తం చేశారు.ఇట్టి కార్యక్రమంలో పంచాయతీ కార్య దర్శి పక్రోజి, గ్రామ పెద్దలు జెన్నే నాగప్ప, రామచంద్రారెడ్డి, సాయిరెడ్డి, పురుషోత్తం రెడ్డి, ఉపాధ్యాయులు సుశీల,ఉమారాణి,రమాదేవి, మాధురి దేవి, కల్పన,గ్రామా యువజన సభ్యులు గ్రామ ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియల కోసం ఆర్సి గౌడ్ 5వేల ఆర్థిక సహాయం



**తాండూర్ ఆగస్టు 15 ప్రజాజ్యోతి :** తాండూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన మ్యాతరి మానెప్ప అనే వ్యక్తి అనారోగ్యం కారణంగా మృతిచెందారు. ఇట్టి విషయాన్ని ఆర్సీ గౌడ్ యువసేన సభ్యుల ద్వారా తెలుసుకున్న తాండూర్ మండల బీ.ఆర్.ఎస్ పార్టీ బీ.సి సెల్ అధ్యక్షుడు ఆర్.సి గౌడ్( చంద్రశేఖర్ గౌడ్) మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన అయన మృతుడు మ్యాతరి మానెప్ప అంత్యక్రియల కోసం తన వంతుగా రూ 5000 వేల రూపాయల సహాయం అందించడం జరిగిందని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో మల్కాపూర్ గ్రామస్తులు, యువ నాయకులు, ఆర్.సీ గౌడ్ యువసేన సభ్యులు, మృతుడి కుటుంబ సభ్యులు బంధువులు ఉన్నారు.

## ఉత్తమ పోలీసు ఉద్యోగ అవార్డును అందుకున్న రూరల్ పోలీసులు

- అభినందించిన డిఎస్పి, సిఐలు - ప్రశంస పత్రం అందజేసిన అసెంబ్లీ స్పీకర్, జిల్లా కలెక్టర్



**తాండూర్ ఆగస్టు 15 ప్రజాజ్యోతి :** భారత స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పలువురు ఉద్యోగులకు ఉత్తమ ఉద్యోగ అవార్డులను అందజేశారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ నారాయణరెడ్డి, ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి మనోహర్ రెడ్డిల చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగ ప్రశంస పత్రాన్ని తాండూర్ రూరల్ సర్కిల్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్స్ దస్తప్ప, ప్రతాప్ సింగ్ లు అందుకున్నారు. దీంతో తాండూర్ డిఎస్పి బాలకృష్ణారెడ్డి రూరల్ సీఐ నగేష్, పట్టిన సీఐ సంతోష్ కుమార్ దస్తప్ప, ప్రతాప్ సింగ్ లను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశానుసారం విధినిర్వహణలో భాగంగా పెద్దేముల్, నావల్గ లో జరిగిన హత్య కేసులో పురోగతి సాధించడం కోసం విధులు బాధ్యతయుతంగా నిర్వహించడం మూలంగానే మాకు ఈ అవార్డు లభించిందని చెప్పారు. అప్పగించిన ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించడం కోసమే మేము నిరంతరం పనిచేస్తామని చెప్పారు. పోలీసు ఉద్యోగంలో పనిచేస్తున్న క్రమంలో ఆ శాఖకే వన్నె తెచ్చే విధంగా మరింత బాధ్యతగా పనిచేస్తామాని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువర ప్రజా ప్రతినిధులు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## అంతారంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన యూత్ నాయకుడు జె మోహన్ దాస్



**తాండూర్ ఆగస్టు 15 ప్రజా జ్యోతి :** తాండూరు మండలం అంతారం గ్రామంలో గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ఏర్పాటుచేసిన జాతీయ పథకాన్ని స్థానిక యువకుడు జంగని మోహన్ దాస్ ఆవిష్కరించారు. శుక్రవారం రోజు జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తాండూరు మండలం అంతారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రాములు పలువురు యువకుల ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడిచిందని నేడు ఇంత స్వేచ్ఛ యూతంగా జాతీయ పండుగలు జరుపుకోవడం సంతోషకరమని గుర్తు చేశారు. నాటి మహనీయులు సాధించి పెట్టిన ఈ స్వతంత్రం ప్రతి ఒక్కరికి పండుగ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పుల్ల ప్రభాకర్ రెడ్డి, బొడ్డే అనంతయ్య, ఎల్ రాజేందర్, కోస్గి ఆశప్ప, టి నర్సప్ప, సంగెమ్ శ్రీనివాస్, ప్రభాకర్, పలువురు యువకులు ఉన్నారు.

# యమధర్మరాజు కి ప్రత్యేక అభిషేకాలు

ధర్మపురి,ఆగస్ట్15, ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లాలోని ధర్మపురి ఆలయంలో 2025 ఆగస్ట్ 15 శుక్రవారం రోజు భరణి నక్షత్రం సందర్భంగా ధర్మపురి ఆలయంలోని అనుభంద దేవాలయంఅయినశ్రీయమధర్మరాజు వారి ఆలయంలో





శ్రీ యమధర్మరాజు వారికి పురుషసూక్తం , శ్రీ లక్ష్మీ సూక్తం , మన్య సూక్తంతో అభిషేకం ఆయుష్యహెూమం తో ప్రత్యేక పూజలు హారతి మంత్రపుష్పం కార్యక్రమములు నిర్వహించారు
ఈ కార్యక్రమములో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ , వేద పండితులు బొజ్జా రమేష్ శర్మ ధర్మకర్తల మండలి సభ్యులు రాపర్తి సాయికిరణ్, సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు నేరెళ్ల వంశీకృష్ణ , వొద్దిపర్తి కళ్యాణ్ కుమార్ అభిషేకం పురోహితులు బొజ్జ సంపత్ కుమార్, రాజగోపాల్,సిబ్బంది అర్చకులు మరియు అధిక సంఖ్యలో భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కొడిమ్యాల,ఆగస్ట్ 15,(ప్రజాజ్యోతి):



మండల వ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి.అన్ని ప్రభుత్వ కార్యాలయాలు,విద్యా సంస్థలలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు.మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కిరణ్,పోలీస్ స్టేషన్లో ఎస్సై సందీప్,మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ శ్యామ్ ప్రసాద్,వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ జ్యోతి,టీయూడబ్ల్యూజే హెచ్143 ప్రెస్ క్లబ్ కార్యాలయంలో అధ్యక్షుడు బూర్ల రమేష్,వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# ఘనంగా కుంకుమ పూజలు

జగిత్యాల అర్బన్, ఆగస్ట్ 15, ప్రజాజ్యోతి

శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో, చింత కుంట చెరువు దగ్గర, జగిత్యాల కుంకుమ పూజలు.
జగిత్యాల పట్టణ చింతకుంట సమీపంలో కొలువైవున్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో శుక్రవారం 2025 ఆగస్ట్ 15, శ్రావణ మాసం, శుక్ల పక్షం, నాల్గవ శ్రావణ శుక్రవారం సప్తమి పర్వదినం పురస్కరించుకొని కుంకుమ పూజలో 50 మంది మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక





కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్థోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం, మరొక్క మాతను ఎంపిక చేసిన వారి కి చీరను ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించారు ఈ శ్రావణ మాసంలో వచ్చె ఐదు శుక్రవారంలు, ప్రతి శుక్రవారం ఒక చీర బహుకరించడం జరుగుతుంది ఆలయ కమిటీ తెలియచేశారు.యిట్టి చీరలను గెలుపొందిన వారికి బహుకరించిన వడ్లగట్ట గోపి – స్వాతి దంపతులు.
ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ వొడ్నాల శ్రీనివాస్, అర్చకుల,చిలుకముక్కు నాగరాజు, మహిళా సమితి సభ్యులు స్వాతి, గీత, లత, ప్రసన్న, రజిత, పద్మావతి, తార, తదితరులు పాల్గొన్నారు.ఓ

# పుస్తక పఠనంతో పుష్కల లాభాలు

డా. అవనపు శ్రీనివాసరావు

జగిత్యాల, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి) – %మానవ నాగరికతను ముందుకు నడిపించిన నిశ్శబ్ద శక్తి పుస్తక పఠనం. ప్రతిరోజూ కొద్దిసేపైనా పుస్తకం కోసం కేటాయించే సమయం మనసుకు సాధన, మేధస్సుకు శిక్షణ, సమాజానికి సేవగా మారుతుంది. డిజిటల్ యుగంలోని అలజడుల మధ్య పఠనం మనలో ప్రశాంతతను నింపి, జీవనాన్ని సవ్యంగా నడిపించే శక్తిని ఇస్తుంది. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం, ప్రజాహితం దృష్ట్యా, పఠనం వల్ల కలిగే ముఖ్య లాభాలు, పాటించదగిన జాగ్రత్తలు, అలవాటు మలచుకునే మార్గాలను వివరంగా ఇక్కడ తెలియజేస్తున్నాను.
పఠనం ఏకాగ్రతను పెంచుతుంది. పుస్తకంలోని కథ, విషయం, విశ్లేషణపై మనసును నిలిపి ఉంచడానికి దృష్టి కేంద్రీకరణ అవసరం. నిరంతర పఠనం మన ఆలోచనను సజావుగా ప్రవహించేలా చేస్తుంది. దీనివల్ల చదువు, ఉద్యోగం, వృత్తి నిర్ణయాలలో లోతైన ఆలోచనతో నిర్ణయాలు తీసుకోవడం సాధ్యమవుతుంది.
పఠనం ఒంటరితనాన్ని తగ్గిస్తుంది. మంచి పుస్తకం మనతో మాట్లాడే స్నేహితుడిలా మారుతుంది. రచయిత అనుభవాలు, పాత్రల జీవన పరిస్థితులు మన హృదయంతో మమేకమై మనలోని ఖాళీలను నింపుతాయి. వాచనశాలలు, పుస్తక క్లబ్బులు సాన్నిహిత్యాన్ని పెంపొందించి సృజనాత్మక సంభాషణలకు వేదికవుతాయి.
పుస్తకాలు ధృవీకృత, నాణ్యమైన సమాచారాన్ని అందిస్తాయి. పరిశోధనాధారిత గ్రంథాలు, చరిత్ర, విజ్ఞాన ప్రాచుర్య రచనలు మనకు ఆధారాలతో కూడిన జ్ఞానాన్ని ఇస్తాయి. వాస్తవం–అభిప్రాయం మధ్య తేడాను గుర్తించడం నేర్పుతాయి. మూలాలను సూచించడం, అంశాన్ని రెండు వైపులా చూడటం వంటి అలవాట్లు పాఠకుని



బాధ్యతతో కూడిన వ్యక్తిగా తీర్చిదిద్దుతాయి.
పఠనం ఇతరులను అర్థం చేసుకునే గుణాన్ని పెంచుతుంది. భిన్న సంస్కృతులు, భిన్న జీవితాలు, విభిన్న అభిప్రాయాలు మన ముందు వచ్చినప్పుడు మన హృదయంలో అనుకంప పెరుగుతుంది. కుటుంబం, సమాజం, కార్యాలయం వంటి వేదికలలో సహనంతో వ్యవహరించేందుకు ఇది సహాయపడుతుంది.
పఠనం సామాజిక మాధ్యమాల వ్యసనపు దుష్ప్రభావాల నుండి రక్షిస్తుంది. అంతులేని స్క్రోలింగ్ మన దృష్టిని చీల్చివేస్తే, పఠనం మన ఏకాగ్రతను నిలబెడుతుంది. అబద్ధ ప్రచారాలు, అవాస్తవ సమాచారం వ్యాప్తి వంటి సమస్యల నుంచి దూరంగా ఉంచుతుంది.
పఠనం భాషా సంపదను పెంచుతుంది. కొత్త పదాలు, శైలి, భావవ్యక్తీకరణలోని నిగూఢతలు మనలో స్థిరపడతాయి. రచనా నైపుణ్యం, వక్తృత్వం, సంభాషణ శైలి మెరుగవుతాయి.
పఠనం సృజనాత్మకతను పెంపొందిస్తుంది. కథల ఊహాజనితం, విజ్ఞాన పుస్తకాల ప్రశ్నలు, జీవచరిత్రల పోరాటాలు మనలో కొత్త ఆలోచనలకు దారితీస్తాయి. సమస్యలను కొత్త రీతుల్లో పరిష్కరించే సామర్థ్యం పెరుగుతుంది.
పఠనం ఒత్తిడిని తగ్గిస్తుంది. కొద్దిసేపు పుస్తకంతో గడిపితే మనస్సు ప్రశాంతమవుతుంది, నిద్ర నాణ్యత మెరుగవుతుంది.
పఠనం పౌరజాగృతిని పెంచుతుంది. రాజ్యాంగ విలువలు, చరిత్ర, సమకాలీన సమస్యలపై అవగాహన కల్పిస్తుంది. ప్రజాహితం కోసం ఆధారాలతో మాట్లాడే అలవాటు పెంపొందుతుంది.
పఠనం అలవాటుగా మారాలంటే రోజూ ఒక నిర్ణీత సమయాన్ని కేటాయించాలి. కుటుంబంలో కలిసి చదివే సంస్కృతిని ఏర్పరచాలి. మాతృభాషతో పాటు ఇతర భాషల పుస్తకాలను కూడా చదివి దృష్టి విస్తరించాలి.
పుస్తకాల పట్ల ధర్మబద్ధ నడవడిక పాటించాలి. కాపీరైట్ హక్కులను గౌరవించాలి, చౌర్య ముద్రణలను ప్రోత్సహించకూడదు. వాస్తవాలు–అభిప్రాయాల మధ్య స్పష్టత ఉండాలి.ఇలా పఠనం ఒక్కొక్కరి జీవితాన్ని మాత్రమే కాదు, సమాజాన్నీ మార్చగల శక్తివంతమైన అలవాటు. ఈ రోజు నుంచే ఒక మంచి పుస్తకాన్ని ఎంచుకుని పఠనయాత్రను ప్రారంభించండి.

# టియుఎమ్ డబ్లుడబ్లుడబ్లుఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 15,(ప్రజాజ్యోతి)
(టియుఎమ్ డబ్లుడబ్లుడబ్లుఎఫ్) ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శోభాయమానంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా సంఘం ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్గా నూతనంగా ఎంపికైన చామనపల్లి రమేష్ను ఘనంగా సన్మానించారు.కోర్టు సమస్య యూనియన్ అధ్యక్షుడు లింగంపల్లి ఆంజనేయులు, దుర్గా ఏజెన్సీ కిషన్ సేటు, వెంకట సాయి ఎలక్ట్రికల్స్ రాజి రెడ్డి కూడా హాజరయ్యారు. దేశ భక్తి గీతాలతో, జెండా ఆవిష్కరణతో కార్యక్రమం ఉత్సాహభరితంగా ముగిసింది.
ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉపాధ్యక్షులు పామరాజు రామారావు, జిల్లా అధ్యక్షులు




దొంత రవీందర్, ప్రధాన కార్యదర్శి తిప్పర్తి రత్నాకర్, ఉపాధ్యక్షులు వొల్లల వీరేశం, దొంతమల్ల రవి, అనుముల నాగులు, వెంకట గంగాధర్, ఎస్.కే. గౌసుద్దీన్, కార్యవర్గ సభ్యులు తిప్పారపు నాగరాజు, కొత్తపల్లి రమేష్, తాళ్లపల్లి వేణు, గుగ్గిళ్ల సత్యనారాయణ, ఎండి జాఫర్, మైపాల్ రెడ్డి, దొంత రాజు, కంది రామ్ రెడ్డి, కంది శ్యాంసుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరణ

చొప్పదండి, ఆగస్టు 15(ప్రజా జ్యోతి):

79 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను పురస్కరించుకుని చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలం, మరెందరో సమర యోధుల పోరాట ఫలితం ద్వారా సిద్ధించిన స్వాతంత్ర్య స్వేచ్ఛా వాయువులను జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నో దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్న మన ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలని, రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. దేశంలో కులమత



బేధాలు లేకుండా అందరూ సోదర భావంతో మెలగాలని ఆకాంక్షించారు. స్థానిక ఎన్టీఆర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో, వ్యవసాయ మార్కెట్టులో చైర్మన్ కొత్తూరు మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామశాఖ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల కొనుగోలు అప్పులపై వడ్డీ శాతం తగ్గించాం

సింగిల్ విండో చైర్మన్ వెల్మ మల్లారెడ్డి

చొప్పదండి, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి):

రైతులకు ఇదివరకు ఇచ్చే ఎరువుల కొనుగోలుపై అప్పుల పై ఇదివరకు 12 శాతంగా ఉన్న వడ్డీని రెండు శాతం తగ్గించి 10 శాతానికి చేశామని చొప్పదండి సింగిల్ విండో చైర్మన్ వెల్మ మల్లారెడ్డి తెలిపారు. 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సంఘ ఆవరణలో చైర్మన్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. రైతులందరూ ఇట్టి అవకాశాన్ని వినియోగించుకొని సంఘంలో ఎరువులు, పురుగుమందులు అరువుపై కొనుగోలు చేసుకోవచ్చని సూచించారు. అన్ని రకాల ఎరువులు సంఘంలో, సంఘ పరిధిలోని అన్ని గోదాములలో అందుబాటులో ఉ




న్నాయని తెలిపారు. అదేవిధంగా సంఘ పరిధిలోని అన్ని గ్రామాలకు డ్రోన్ ద్వారా ఎరువులు, పురుగు మందులు పిచికారి చేయడం జరుగుతుందని తెలిపారు. నానో యూరియా, నానో డి ఏ పి కొనుగోలు చేసి డ్రోన్ తో ఎరువులు, పురుగు మందులు పిచికారి చేసుకుంటే ఎకరాకు కేవలం 300 రూపాయలు మాత్రమే తీసుకోవడం జరుగుతుందని ఇట్టి అవకాశాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని కోరారు. వివరాలకు సంఘ కార్యాలయంలో సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ముద్దం మహేష్ గౌడ్, డైరెక్టర్లు ఆనంద రెడ్డి , లక్ష్మారెడ్డి,మల్లయ్య, కొమురయ్య, నర్సయ్య, మాజీ అధ్యక్షులు గుంటి మల్లయ్య , పురుషోత్తం సొసైటీ కార్యదర్శి కళ్ళెం తిరుపతిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# దుబ్బరాజేశ్వర స్వామి ఆలయంలో జెండా వందన కార్యక్రమం

జగిత్యాల అర్బన్, ఆగస్ట్15, ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలం పెంబట్ల కొనపూర్
శ్రీ దుబ్బరాజేశ్వరస్వామి దేవస్థానం పెంబట్ల కోనాపూర్ నందు దేవాలయ ఆవరణలో 15 ఆగస్ట్ సందర్భంగా 79వ జెండా వందన కార్యక్రమం నిర్వహించారు 2025 ఆగస్ట్ 15శుక్రవారం రోజున ఉదయం గం 8:15 నిలకు దేవాలయ కార్యనిర్వాహణాధికారి శ్రీమతి



వి.అనూష 79వ.స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఎగరవేసి జెండావందన కార్యక్రమం నిర్వహించారు ముఖ్యఅతిథిగా దేవాదాయ ధర్మాదాయ శాఖ జగిత్యాల్ డివిజన్ ఇన్స్పెక్టర్ శ్రీ రాజమొగిలి పాల్గొనగా, వీరి వెంట ఈ కార్యక్రమంలో దేవాలయ రెనవేషన్ కమిటీసభ్యులు వాసంశ్రీనివాస్, పంగకిష్టయ్య, పిన్నముసత్యం, గ్రామపెద్దలు, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు

# జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 15, (ప్రజాజ్యోతి)
కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు.బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జి.వి. రామకృష్ణారావు ఆధ్వర్యంలో మొదటగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, వందనాలు అర్పించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల



త్యాగాలను స్మరించుకుంటూ, దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, సీనియర్ నాయకుడు నారదాసు లక్ష్మణరావు, నగర అధ్యక్షుడు చల్ల హరి శంకర్,పార్టీ

# కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చొప్పదండి, ఆగస్టు 15(ప్రజా జ్యోతి):
స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా చొప్పదండి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ నాగరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పారిశుద్ధ, మంచినీటి సరఫరా సిబ్బందికి డ్రస్సులు, రైన్ కోట్లు అందజేశారు. తహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ పి.నవీన్ కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో వేణుగోపాలరావు, సింగిల్ విండోలో చైర్మన్ వెల్మ మల్లారెడ్డి, నవోదయలో ప్రిన్సిపల్



పీ.మంగతాయారు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అన్ని ప్రభుత్వ ,ప్రైవేటు కార్యాలయాల్లో, పాఠశాలల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా జరుపుకున్నారు.

# సమరయోధులను స్ఫూర్తిగా తీసుకోవాలి.

చొప్పదండి, ఆగస్టు 15 ( ప్రజాజ్యోతి): విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో చదువులో ముందుండాలని, దేశ సమగ్రతను కాపాడాలని చొప్పదండి ఎస్ఐ నరేష్ రెడ్డి అన్నారు. పోలీస్ స్టేషన్ లో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎస్ఐ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల త్యాగాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గీతా విద్యాలయం విద్యార్థులు పాల్గొన్నారు.



## స్వాతంత్ర్యం మన బాధ్యత - డాగుండాల ధాత్రి

### యన్.బి.ఐ.టి. కళాశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక స్వాతంత్ర్యం హక్కు కంటే బాధ్యతను గుర్తు చేస్తుందని యస్.బి.ఐ.టి. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. శుక్రవారం కళాశాల ఆవరణలో








79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులను, అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడుతూ మహనీయుల త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవించే స్వాతంత్ర్యం అని గుర్తు చేశారు.స్వాతంత్ర్యం అనుభవించటం అంటే మరింత బాధ్యతగా మెలగాలని, ప్రతి విద్యార్థి,అధ్యాపకుడు తమ పనులలో నిజాయితీ, నిబద్ధత కలిగియుండటం ద్వారా దేవాభివృద్ధికి తోడ్పడతారని తెలిపారు.కళాశాల మేనేజ్మెంట్ మెంబర్ కె. శ్రీచైతన్య మాట్లాడుతూ సాధించిన స్వాతంత్ర్యం భవష్యత్ తరాలు ఫలప్రదం చేసుకోవాలని సూచించారు. ఈ తరం విద్యార్థుల కృషే వికసిత భారతదేశానికి మార్గదర్శకం చూపుతుందని అభిప్రాయపడ్డారు.కళాశాల ప్రిన్సిపాల్ డా జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ,స్వాతంత్ర్యం కోసం పోరాడే స్థాయి నుండి ప్రపంచంతో పోటీ పడే స్థాయికి ఎదిగామని, ఈ క్రమంలో ఎంతో నేర్చుకొని ప్రపంచంలో బలమైన శక్తిగా తయారయామని,భవిష్యత్తు మనదేనని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, డా జె.రవీంద్రబాబు, హెచ్.ఒ.డి.లు,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యతోనే భవిష్యత్తు బంగారం

### దాసరి చిట్టి నాయన

సత్తుపల్లి ఆగస్టు15(ప్రజా జ్యోతి).

మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల దాసరి వీరారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి



నాయన) హాజరైనారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణలో పాల్గొని, విద్యార్థులకు పలు రకాల వ్యాసరచన,ఆటల,పాటల పోటీలను తిలకించారు. 2024.. 25 సంవత్సరంలో 10వ తరగతి మొదటి, ద్వితీయ ర్యాంక్ సాధించిన విద్యార్థులకు సన్మానించి మెమొంటో,నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ తోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, విద్యను ఎవరు వాటా అడగరని, మంచిగా చదువుకుంటే భవిష్యత్తు చాలా బాగుంటుంది అని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, సెల్ ఫోన్ ఉపయోగపడే అంతవరకే చూడాలని,ఉపాధ్యాయులు తల్లిదండ్రులు మాట విని భవిష్యత్తును స్థిరపరచుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులకు అండగా మా కుటుంబం ఉన్నదని, విద్యార్థుల విషయంలో, పాఠశాల నిర్మాణ విషయాలు ఎన్నో రకాలుగా వారికి సహాయ చేసే విధంగా ఉన్నామని అన్నారు. ప్రభుత్వం అందించే పథకాలు,మేము అందించే సహాయ సహకారాలతో ఒక గోల్ పెట్టుకుని విద్యార్థులు చదివి,జీవితంలో స్థిరపడాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జయరాజు, ఉపాధ్యాయులు, కోలగట్ల చెన్నారావు, కావేటి అప్పారావు, ముప్పన రామ్ మోహన్ రెడ్డి, మాదిరాజు వెంకటేశ్వరరావు,బత్తుల నారాయణ, బత్తుల కోటయ్య,చల్లారి సత్యనారాయణ,కాలసాని నాగేశ్వరరావు,చిన్ని వెంకటేశ్వరరావు, ఎస్.కె హుస్సేన్, బండారు రవి విద్యార్థులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి జిల్లా ఏర్పాటుకు సంపూర్ణంగా కృషిచేస్తా: ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి ఆగస్టు15(ప్రజా జ్యోతి):

సత్తుపల్లి కేంద్రంగా జిల్లాను ఏర్పాటు చేయాలనే సంకల్పంతో తమవంతు ప్రయత్నం చేస్తున్నామని, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



అన్నారు.శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం కలసిన జిల్లా సాధన ఉద్యమకారులు ప్రత్యేక జిల్లా ఏర్పాటు విషయం ప్రస్థావించారు.పత్రికలలో వచ్చిన జిల్లాల మార్పులు-చేర్పుల వార్తలను ప్రస్థావించారు.వివిధ సంఘాలు, ప్రజల సహకారంతో జరిగిన 129రోజుల సత్తుపల్లి జిల్లా సాధన రిలే దీక్షలు,ఆమరణ దీక్షల వివరాలు,2023 శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ ఇచ్చిన హామీని ఎమ్మెల్యే రాగమయి దయానంద్ కు గుర్తుచేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉద్యమకారులతో మాట్లాడుతూ,ఇప్పటికే తాను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడినట్లు తెలిపారు.అవసరమైతే జిల్లా సాధన ఉద్యమకారులతోనే ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇప్పిస్థామని అన్నారు. మళ్ళీ ఒకసారి ఉద్యమకారులతో మాట్లాడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల తరపున కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు,కాంగ్రెస్ నాయకులు పింగిలి సామ్యేలు,సిపిఐ పార్టీ జిల్లా నాయకులు దండు ఆదినారాయణ, ఉద్యోగుల తరపున మధుసూదన రాజు తదితరులు ఉన్నారు.

## ఖమ్మం రీజినల్ లో ఉత్తమ విబిఓగా కిన్నెర ఆనంద్

### ప్రశంస పత్రం, నగదు బహుమతి అందించిన రీజనల్ మేనేజర్ సరిరామ్

సత్తుపల్లి ఆగస్టు15(ప్రజా జ్యోతి):

స్వతంత్ర దినోత్సవం 79 వ సందర్భంగా ఖమ్మం రీజన పరిధిలో ఉత్తమ ఉద్యోగులకు రీజినల్ మేనేజర్ ఏ. సరిరాం ఖమ్మం అత్యధిక ప్రతిభ కనబరిచిన వారికి శుక్రవారం ప్రశంసా పత్రం నగదు బహుమతులు అందించారు.

ఖమ్మం రీజన్ పరిధిలో సత్తుపల్లి డిపో నుండి ఉత్తమ వి బి ఓ గా ఎంపిక అయిన సత్తుపల్లి డిపో విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు కు ప్రశంసాపత్రం అందించి, నగదు బహుమతితో సత్కరించారు. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ ఏ సరిరాం మాట్లాడుతూ సత్తుపల్లి డిపో లో వి బి ఓ గా పనిచేసే ఆనంద్ 365 రోజులు సంస్థ అభివృద్ధి కొరకు నిరంతరం పాటుపడుతున్నారు అని అన్నారు. టూర్ ప్యాకేజీలలో అత్యధిక బస్సులు బుకింగ్ చేసి సంస్థకు ఎక్కువ ఆదాయం తీసుకు తీసుకురావడము లో కీలక భూమిక పోషించినట్లు ఆయన వివరించారు. అదేవిధంగా ప్రయాణికులకు వేసవిలో కల్లూరు బస్టాండ్ నందు దాతల సహకారంతో



90 రోజులు మజ్జిగ పంపిణీ గత నాలుగు సంవత్సరాలుగా చేయడం హర్షించదగిన విషయమని అన్నారు. సత్తుపల్లి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి సహకారం మరియు ప్రోత్సాహంతో ప్రభుత్వ ఆసుపత్రి వారి సహకారంతో వేసవిలో ప్రయాణికులు మరియు ఆర్టీసీ ఉద్యోగులు వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు ఓఆర్ఎస్ పాకెట్ల పంపిణీ కార్యక్రమం రాష్ట్రంలో ఎక్కడ జరగని విధంగా కల్లూరు బస్టాండ్ నందు చేయడం చాలా గొప్ప విషయం అన్నారు. దాతల సహకారంతో కల్లూరు మరియు సత్తుపల్లి బస్టాండ్లలో సీసీ కెమెరాల ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన ఆర్టీసీ ఆనంద్ ను సన్మానించడం సంతోషకరంగా ఉందని,ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ప్రతి ఒక్కరూ సంస్థ అభివృద్ధికి అమౌంటుగా కృషి చేయాలని సమిష్టి కృషితోనే సంస్థ అభివృద్ధి సాధ్యమని అన్నారు.

## ఖమ్మం త్రివేణి లో అంబరానంటిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

శుక్రవారం ఖమ్మం నగరంలోని త్రివేణి




పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ తాటిపల్లి సుధీర్ సింగర్ అజయ్ ఏసుదాస్ పాల్గొన్నారు.కార్యక్రమంలో ముఖ్య అతిథి మాట్లాడుతూ జనని జన్మభూమిశ్చ స్వర్గాదపీ గరీయేసి అన్న రామాయణ సూత్రాన్ని ప్రస్తావిస్తూ ఏ మానవుడికైనా కన్నతల్లి ఉన్న ఊరు కంటే స్వర్గం మరొకటి లేదని విద్యార్థులు భావి భారత పౌరులుగా బాధ్యతలు గుర్తించాలని ఆయన సూచించారు.విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మరియు దేశం పట్ల భక్తితో ఎదగాలని అన్నారు. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పాఠశాల విద్యార్థిని,విద్యార్థులకు సిబ్బందికి 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం యోగ భూమి కర్మభూమి వేద భూమి ప్రపంచానికి విద్యని వెలుగుని పంచిన ఈ పుణ్యభూమిలో జన్మించడం మన పూర్వజన్మ సుకృతంగా ఆయన అభివర్ణించారు. త్రివేణి పాఠశాల విద్యార్థులు కేవలం మార్కుల్లోనే కాదు సామాజికపరమైన అంశాల్లోనూ వారు ముందుంటారని దేశభక్తి ఈతులైన పౌరులుగా ఎదుగుతారని ఆయన అన్నారు.పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ 79 సంవత్సరాల భారతదేశపు అనేక



రంగాల్లో అభివృద్ధి చెందిందని భూమి నుంచి అంతరిక్షం వరకు అన్ని రంగాల్లోనూ భారతదేశ అభివృద్ధి ప్రపంచానికి తలమానికంగా మారిందని అంత గొప్ప అభివృద్ధిని సాధించడం ఏ ఒక్కరి వల్ల సాధ్యమవుదని భారత దేశ ప్రజలందరూ దేశభక్తి తో ప్రతిక్షణం దేశం కోసం తమ యొక్క జీవితాన్ని దేశ అభివృద్ధి కోసం వెచ్చించడం వలన ఇది సాధ్యమైందని అన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 60 డివిసిబన్ లో రాష్ట్ర నాయకుడి అద్వర్యం లో జాతీయ జెండా ఆవిష్కరణ .

కొత్తగూడెం మున్సిపాలిటీ ఆగస్టు15, ప్రజాజ్యోతి.

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణలో 60 వ డివిజన్ నందు ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఈ సందర్భాన్ని పురస్కరించు కొని భావి భారత పౌరుడుకాసుల



ఈశ్వర్ నారాయణ చే జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్ర నాయకుడు జీవీకే మనోహర్ మాట్లాడుతూ భారత దేశ స్వతంత్ర ఫలాలు భావిభారతల పౌరులకి తెలియజేయడం లో భాగంగా హర్ గర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది అన్నారు భారతీయ జనతా పార్టీ లిసబ్కా సాత్,సబ్కా వికాస్,సబ్కా విశ్వాస్, సబ్ కప్ రాయాస్ అనే నినాదంతో ముందుకు వెళుతుందని ఆ దిశగా ప్రజలందరూ ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గుంపుల మహేష్,మడ కృష్ణారెడ్డి,రేఖా రాజశేఖర్,కాసర్ల గోవిందా చారి,ముత్యకుర్తి కిరణ్ గౌడుగు శ్రీధర్ యాదవ్ మరియు పార్టీ అభిమానులకు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జెండాను ఆవిష్కరించిన హెచ్ యం

ఇల్లందు టౌన్, ఆగస్ట్ 15, ప్రజాజ్యోతి:

79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని జెబిఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు కె. లలిత జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం కోసం ప్రతి ఒక్కరూ నిరంతరం కృషి చేయాలన్నారు. నేటి యువత గాంధీ చూపిన సన్మార్గంలో నడుస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రెస్ క్లబ్ లో జెండావిష్కరణ

ఇల్లందు, ఆగస్ట్ 15, ప్రజాజ్యోతి:

79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శు



క్రవారం ఇల్లందు ప్రెస్ క్లబ్ వద్ద ప్రజాజ్యోతి అర్సీ ఇంచార్జ్ బత్తుల రాధాకృష్ణ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుగ్గం రాజేష్, ప్రధాన కార్యదర్శి సరికొండ ప్రసాద్, కోశాధికారి మాటేటి మధుబాబు, పాత్రికేయులు అన్నారపు వెంకటేశ్వర్లు, డానియల్, పాశం రాకేష్, తాడూరి శేఖర్, ధరావత్ వీరన్న, నందు, భాస్కర్, ఏఎస్ రావు, చాగర్ల సంతోష్, శేషు, బొమ్మగాని రమేష్, విజ్ఞాన్, శివ, రజినీకాంత్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

### ఉత్తమ అవార్డు అందుకున్న ఎక్సైజ్ కానిస్టేబుల్

భద్రాద్రికొత్తగూడెం బ్యూరో, ఆగష్టు15,ప్రజాజ్యోతి:

భద్రాద్రి కొత్తగూడెం ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ లో,ఎక్సైజ్ స్టేషన్



విధుల్లో ప్రభుత్వం నిషేధిత గంజాయి,గుడుంబా, మాదకద్రవ్యాల రవాణా చేస్తున్న నిందితులను పట్టుకొని ప్రభుత్వంచే శిక్ష పడే విధంగా కృషి చేసిన హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ గౌడ్ కు 79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొన్న అనంతరం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, డిపిఈఓ ఎస్. జానయ్య ల చేతుల మీదుగాఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ గౌడ్ ప్రశంస పత్రం అందుకున్నారు. ఉన్నతాధికారులు, తోటి సిబ్బంది రామకృష్ణ గౌడ్ అభినందనలు తెలియజేశారు.

## ముదిగొండ ఉత్తమ జూనియర్ అసిస్టెంట్గా జాన్ పాషా

ముదిగొండ: (ప్రజాజ్యోతి) ఆగస్టు 15:

స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని



ప్రభుత్వ శాఖల అధికారులకు విధి నిర్వహణలో వారు చూపిన ప్రతిభ ఆధారంగా ఉత్తమ జూనియర్ అసిస్టెంట్ అవార్డులకు ఎంపికయ్యారు ఖమ్మంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ఈరోజు జరగనున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్న షేక్ జాన్ పాషా

## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

ముదిగొండ (ప్రజాజ్యోతి), ఆగస్టు 15:

హైదరాబాద్ లోని నాంపల్లి లోని గిడ్డంగుల సంస్థ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ఘనంగా జరిగాయి.. వేడుకల్లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు జెండాను ఆవిష్కరించి వందనం చేశారు.. స్వాతంత్ర్య సమర యోధులకు నివాళులు అర్పించారు..అనంతరం మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యాధికారుల నుండి దాస్య విముక్తి గావించడం కోసం ఎందరో వీరాధివీరులు మహనీయులు తమ ప్రాణాలొడ్డి జీవితాలను అర్పించారని వారి సేవలను కోనియాడారు..తెలంగాణ అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉందన్నారు.. తెలంగాణ లో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని వెల్లడించారు.

## వాడవాడల ఎగిరిన మువ్వన్నెల జెండా

ఇల్లందు, ఆగస్ట్ 15, ప్రజాజ్యోతి:

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, పాత బస్టాండ్, కొత్త బస్టాండ్ వద్ద ఎమ్మెల్యే కోరం కనకయ్య, కోర్టులో జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కోట రవికుమార్,






మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ చింత శ్రీకాంత్, యంపిడిఓ కార్యాలయంలో యంపిడిఓ దన్ సింగ్, డిఎస్పి కార్యక్రమంలో డిఎస్పి ఎన్. చంద్రభాను, పోలీస్ స్టేషన్ లో సీఐ తాటిపాముల సురేష్, ఏటిడిఓ కార్యాలయంలో ఏటిడిఓ రాధమ్మ, జగదాంబ సెంటర్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ కో ఆర్డినేటర్ ముద్రగడ వంశీ, జగదాంబ సెంటర్ వైఎస్ఆర్ విగ్రహం వద్ద మాజీ టిపిసిసి సభ్యుడు ఎస్. కె. జానీ, కొత్త కాలనీ ఆర్ అండ్ ఆర్ కాలనిలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్, శివశక్తి దండు సారయ్య ( సారిక చౌదరి) లు జెండాలను ఆవిష్కరించారు. ఎందరో అమరుల త్యాగ ఫలమే స్వాతంత్ర్య దినోత్సవం అన్నారు. అమరుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.



## క్రీడలలో సత్తా చాటిన ఎస్ వినోద్ కుమార్

### క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలుగజేస్తాయి
### ఆటలు ఆడడంతో దృఢత్వాన్ని పెంపొందిస్తాయి
### క్రీడలు ఆడడంతో జ్ఞానం అభివృద్ధి చెందుతుంది

వికారాబాద్ ఆగస్టు 15 (ప్రజా జ్యోతి )
క్రీడలు ఆడటంతో మానసిక ఉల్లాసాన్ని కలుగజేస్తాయని పాఠశాల ప్రిన్సిపాల్ పేర్కొన్నారు శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా సోషల్ వెల్ఫేర్ వికారాబాద్ శివారెడ్డి పెట్ హాస్టల్లో క్రీడలలో రన్నింగ్ జంపింగ్ షాట్ పుట్ పోటీలలో పోటీపడి నాలుగు బహుమతులనుసద్వినియోగం చేసుకున్న వినోద్ కుమార్. 8 క్లాస్ %ూ%. సెక్షన్. స్టూడెంట్స్ ను అభినందించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వివిధ గ్రామాల నుంచి విద్యాబుద్ధులు నేర్చుకోవడానికి విద్యార్థులు హాస్టల్లో ఉండి చదువుకోవడం సమంజసమే హాస్టల్లో చదువుకొని ఆటలలో







పాటలలో ఉన్నత చదువులు చదువుకోవడానికి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యార్థులకు అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేసి ప్రభుత్వ హాస్టల్లో చదువుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని భావి భారత పౌరులుగా తయారు కావాలని అన్నారు ఆటలలో పాటలలో విద్యార్థులు క్రీడలలో పాల్గొని బహుమతులను అందుకుంటున్న దుర్గం చెరువు గ్రామానికి చెందిన ఎస్ వినోద్ కుమార్ ను అభినందించడం ఆనందదాయకమని అన్నారు హాస్టల్లో చదువుకునేటప్పుడు విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని అన్నారు క్రమశిక్షణతో విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకుంటారని వారు కోరారు విద్యార్థిని తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగ అవార్డుతో మరింత బాధ్యత పెరిగింది

### –బీసీ వసతి గృహం వార్డెన్ శ్రీశైలం

తాండూర్ ఆగస్టు 15 ప్రజా జ్యోతి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా జాతీయ పండుగలను పురస్కరించుకొని అందజేసే ఉత్తమ ఉద్యోగ అవార్డును తాండూరు బిసి బాలుర వసతి గృహం వార్డెన్ శ్రీశైలం వికారాబాద్ జిల్లా



కేంద్రంలో జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి లు ఉత్తమ ఉద్యోగ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా బిసి బాలుర వసతి గృహం వార్డెన్ శ్రీశైలం మాట్లాడుతూ వసతి గృహములోని విద్యార్థులకు ప్రతిభావంతమైన సేవలు అందించడంతోనే ఉన్నతాధికారులు గుర్తించి తనకు ఉత్తమ ఉద్యోగ అవార్డులో భాగంగా ప్రశంస పత్రాన్ని అందజేయడం జరిగిందన్నారు. వసతి గృహంలో మరింతగా సేవలందించడంతోపాటు ఉన్నతాధికారుల ఆదేశాలను తప్పకుండా పాటిస్తూ వసతి గృహాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ జిల్లా అధికారి (డిబిసిడిఓ) ఉపేందర్, పలు శాఖ అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## ఉత్తమ వైద్యుడు అవార్డు అందుకున్న కొండాపూర్ డాక్టర్ జి అనురాగిణి రెడ్డి

శేరిలింగంపల్లి,ఆగస్టు15 (ప్రజాజ్యోతి):
శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండపర్ డివిజన్ పరిధిలో కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి నుండి కలెక్టరేట్ రంగారెడ్డి జిల్లా నుండి ఉత్తమ వైద్యుడు అవార్డును అందుకున్నందుకు మా ప్రియమైన సూపరింటెండెంట్ మేడమ్ డాక్టర్ జి అనురాగిణి రెడ్డి, జిల్లా ఆసుపత్రి కొండాపూర్‌కు అభినందనలు తెలియజేసిన కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి స్టాఫ్. ఈ కార్యక్రమంలో వైద్యులు స్టాఫ్ నర్సులు, నర్సులు తదితరులు పాల్గొన్నారు.



# సైబరాబాద్ సిపిఓ వద్ద 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### – జాతీయ జెండాను ఎగురవేసిన సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి
### – అత్యుత్తమ సేవకు గుర్తింపుగా సైబరాబాద్ సీపీ ఏడుగురి అధికారులకు ఉత్తమ సేవా పథకాలు

శేరిలింగంపల్లి,ఆగస్టు15 (ప్రజాజ్యోతి):
సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్



పరేడ్ మైదానంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి, ఐపీఎస్, జాతీయ జెండాను ఎగురవేసి, భారతదేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన స్వాతంత్ర్య సమరయోధులకు ఆయన నివాళులు అర్పించారు. తన ప్రసంగంలో, సిపి అన్ని సిబ్బంది,పౌరులకు హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మహంతి మాట్లాడుతూ.. నేడు మనం ఎంతో గౌరవించే స్వేచ్ఛ, స్వాతంత్ర్యాన్ని మనకు ప్రసాదించిన లెక్కలేనన్ని గొప్ప వ్యక్తులు చేసిన అపారమైన త్యాగాలను ఆయన ప్రతిబింబించారు. ఈ త్యాగాల నుండి నిరంతరం ప్రేరణ పొంది, అచంచలమైన సంకల్పం నిబద్ధతతో ముందుకు సాగాలని ఆయన ప్రతి ఒక్కరినీ కోరారు. శాంతిభద్రతలను కాపాడటంలో, జాతీయ సమగ్రతను కాపాడటంలో అంకితభావంతో ప్రజలకు సేవ చేయడంలో పోలీసు దళం కీలక పాత్రను కమిషనర్ నొక్కి చెప్పారు. సామాజిక సామరస్యం,శాంతి కోసం కృషి చేయాలని,సమాజ శ్రేయస్సు కోసం శ్రద్ధగా పనిచేయాలని ఆయన పోలీసు అధికారులను ప్రోత్సహించారు. కమిషనర్ మొహంతి పోలీసులను ప్రశంసించారు, అంకితభావంతో పనిచేసే పోలీసు అధికారులను మాత్రమే కాకుండా, వారి సేవ ద్వారా సమాజానికి స్ఫూర్తినిచ్చే ఆదర్శవంతమైన పౌరులను కూడా ప్రశంసించారు. ఈ సందర్భంగా, 2025 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వారి అత్యుత్తమ సేవకు గుర్తింపుగా సైబరాబాద్ సీపీ 7 మంది అధికారులను ఉత్తమ సేవా పథకంతో ప్రశంసించి ప్రదానం చేసింది. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ జడ్. సీపీ (ట్రాఫిక్) డాక్టర్ గజరావు భూపాల్, ఐపీఎస్, ఎల్ అండ్ ఓ డీసీపీలు మాదాపూర్ డీసీపీ డాక్టర్ వినీత్ కుమార్ జి, ఐపీఎస్, మేడ్చల్ డీసీపీ కోటి రెడ్డి, ఐపీఎస్, బాలంగనగర్ డీసీపీ కె. సురేష్ కుమార్, ఐపీఎస్, డీసీపీ రాజేంద్రనగర్ చ.శ్రీనివాస్, ఐపీఎస్., శంషాబాద్ డిసిపి బి.రాజేష్, సైబరాబాద్ క్రైమ్స్ డిసిపి ముత్యం రెడ్డి, ఎస్ బి డిసిపి సాయి శ్రీ, డబ్లు %డ% సి ఎస్ డబ్ల్యూ డిసిపి సృజన కర్ణం, మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్, మాదాపూర్ ఎస్ ఓ టి డిసిపి శోభన్ కుమార్, సైబరాబాద్ సిఎఆర్ హెడ్క్స్ షమీర్, సీఎస్‌డబ్ల్యూ ఏడీసీపీ శ్రీనివాస్‌రావు, ఇతర ఏడీసీపీలు,





డిసిపి సంజీవ్, డిసిపి రఫ్హాన్.నాయక్, ఏడీసీపీ(అడ్మిన్) రవిచందన్‌రెడ్డి, సీఏఆర్‌హెచ్‌సీఏడీసీపీ ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు,సెక్షన్ సిబ్బంది, మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు.


## శేరిలింగంపల్లి డివిజన్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి,ఆగస్టు 15 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ లోని పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన 79వ స్వాతంత్ర్య




దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం 07:30 గంటలకు శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి జోనల్ కార్యాలయ ఆవరణలో జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే గారు, తదితర డివిజన్ల కార్పొరేటర్లతో, జిహెచ్ఎంసి అధికారులతో, పురప్రముఖులతో, సీనియర్ నాయకులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం కార్పొరేటర్ వార్డు కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను కార్పొరేటర్ ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం సుదర్శన్ నగర్ కాలనీ,మారుతీ నగర్, గోపినగర్ కాలనీ, ఆదర్శనగర్, ఆదర్శ నగర్ కమిటీ హాల్, జెడ్పిహెచ్ఎస్ శేరిలింగంపల్లి, లింగంపల్లి బోరింగ్ వద్ద,తారానగర్ సన్ షైన్ స్కూల్,హుడా ట్రేడ్ సెంటర్, అంబేద్కర్ సర్కిల్ ఆర్జికే, ఎంపీపీఎస్ సురభి కాలనీ, హనుమాన్ యూత్ బాపునగర్, ఇందిరానగర్,గచ్చిబౌలి స్ట్రీట్ నం. 1,గచ్చిబౌలి సర్కిల్ ఆటో యూనియన్, చిన్న అంజయ్య నగర్, ఆయా కాలనీలలో స్థానిక నాయకులతో, ప్రజా ప్రతినిధులతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. లింగంపల్లి విలేజ్ రాప్స్ జిమ్ వద్ద ప్రెసిడెంట్ రవి యాదవ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెఖపూడి గాంధీ తో కలిసి జాతీయ పతకాన్ని ఎగురవేసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. గచ్చిబౌలి ఓ.ఆర్.ఆర్ సర్కిల్ వద్ద జెండా వందనం అనంతరం ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆటో యూనియన్ డ్రైవర్ లకు షర్ట్ లను పంపిణి చేసిన కార్పొరేటర్. ఈ సందర్భంగా మిఠాయిలు పంచుకుంటూ సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. మన ప్రియమైన మాతృభూమిని విముక్తి చేయడానికి అవిశ్రాంతంగా పోరాడిన అసంఖ్యాక ధైర్యవంతుల కోసం మన హృదయాలు గర్వంతో,కృతజ్ఞతతో ఉప్పొంగుతున్నాయని అన్నారు. స్వాతంత్ర దినోత్సవం భారతీయ ప్రజల ధైర్య సాహసాలు జట్టుకృషి మరియు దృఢమైన స్ఫూర్తిని సూచిస్తుందని అన్నారు. మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ,భగత్ సింగ్,చంద్రశేఖర్ ఆజాద్, బాలా గంగాధర్ తిలక్, సుభాష్ చంద్రబోస్,లాలా లజపతిరాయ్, సర్దార్ వల్లభాయ్ పటేల్, సరోజినీ నాయుడు,



మొదలైన నాయకుల సంకల్పంతో స్వాతంత్ర్య పోరాటాన్ని నడిపి మనకు అద్భుతమైన బహుమతిని అందించిన మహానుభావులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ లోగల పురప్రముఖులు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, ప్రధాన కార్యదర్శి, సీనియర్ నాయకులు, వార్డ్ మెంబర్లు, యువ నాయకులు, బస్తీ కమిటీ అధ్యక్షులు, బస్తీ కమిటీ మెంబర్లు, బూత్ కమిటీ మెంబర్లు,కాలనీ అసోసియేషన్ అనుబంధ సంఘ ప్రతినిధులు, మహిళా నాయకురాళ్లు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## అల్లాపూర్ పాఠశాలకు పది వేయిలు విరాళం

ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది ఆగస్ట్ 15
పిట్లం మండలంలోని అల్లాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అభివృద్ధి కోసం అల్లాపూర్ గ్రామానికి చెందిన, కిసాన్ ట్రేడర్స్ ఫర్టిలైజర్ యజమాని పోచయ్య పదివేల రూపాయలను నగదు



విరాళంగా ప్రధానోపాధ్యాయులు రమేష్ కు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు రమేష్ మాట్లాడుతూ... పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతుగా సహాయ సహకారాలు అందించి పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. పాఠశాల తరఫున విద్యను అందించడానికి ఎల్లవేళలా ముందుంటామని ఆయన అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మన పాఠశాలలో విద్యాబోధన అందిస్తున్నామన్నారు. పోచయ్య మాట్లాడుతూ.... పాఠశాల అభివృద్ధికి తన వంతుగా సహాయం అందించడం జరిగింది అని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయలు బస్వరాజ్, గ్రామ పెద్దలు పాపిరెడ్డి, మల్లేష్, రాములు, రవి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ

కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 15.(ప్రజాజ్యోతి)
కామారెడ్డి జిల్లా కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పాల్గొన్న రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు ఇలియాస్ , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్ల రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొనె శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్' మైనార్టీ సెల్ అధ్యక్షులు సిరాజ్,మాజీ గ్రంధాలయ చైర్మన్ పున్న రాజేశ్వర్, కారంగుల



అశోక్ రెడ్డ్ , ప్రవీణ్, మాజీ కౌన్సిలర్లు అన్వర్, అంజద్ , జొన్నల నరసిమ్ములు ,బట్టు మోహన్ , కన్నయ్య, దుద్దెలి సూర్యం,పాక రావిప్రసద్ , పంపరి లక్ష్మన్, జమీల్ ,సర్వర్,అత్తీక్, ఖదీర్ , అజ్మత్ , సత్యం, ఇర్ఫాన్ , కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రెసోనెన్స్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

శేరిలింగంపల్లి,ఆగస్టు15 (ప్రజాజ్యోతి):
రెసోనెన్స్ పటాన్‌చెరు క్యాంపస్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని రైజింగ్ విత్ ప్రైడ్ లీడింగ్ విత్ పర్పస్ అనే అంశంతో జరిపారు. ఈ వేడుకలో భారత్ దర్శన్ చక్ర నిర్మాణం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ ప్రదర్శనలో విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో రంగు రంగుల వర్ణ చిత్రాలతో






భారత దేశ సాంస్కృతిక వైవిధ్యాన్ని, ఐక్యతను అద్భుతంగా ఆవిష్కరించారు. దేశం సహనశక్తి,ప్రగతి, భవిష్యత్తు పట్ల ఉన్న దృక్పథాన్ని ఇది ప్రతిబింబించింది. పరేడ్ ఆఫ్ ఆనర్ మార్చ్ పాస్ట్ అండ్ సెల్యూట్' కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు జాతీయ పతాకానికి వేదికపై ఉన్న అతిథులకు వందనం చేశారు. ఈ వేడుక దేశం పట్ల, సాయుధ దళాల పట్ల గౌరవాన్ని ప్రతిబింబిస్తూ ప్రేక్షకులను ఉత్సాహపరిచింది. ఈ సందర్భంగా రెసోనెన్స్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ఎన్ పూర్ణ చంద్రరావు మాట్లాడుతూ దేశాభివృద్ధికి దోహదపడే బాధ్యతాయుత పౌరులను రూపొందించడంలో విద్య పాత్ర ఎనలేనిదన్నారు. విలువలకు కట్టుబడి ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. ఈ వేడుకలకు 1500 మందికి పైగా విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు. ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సాంస్కృతిక ప్రదర్శనలు,దేశభక్తి గీతాలు విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

గాంధారి, ఆగష్టు 15 (ప్రజాజ్యోతి)
గాంధారి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఎంసీ వైస్ చైర్మన్ ఆకుల లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ తూర్పు రాజులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి తూర్పు రాజులు మాట్లాడుతూ, విద్యార్థులు ప్రాథమిక దశ నుంచే ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానిని సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల భవిష్యత్తుపై ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని తెలిపారు. ఈ వేడుకలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించారు. పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన కస్తూరి సృజనకు కాంగ్రెస్ పార్టీ తరఫున శాలువాతో సత్కరించి, నగదు పారితోషికాన్ని అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రంగ వెంకన్నకు జిల్లా యువజన సర్వీసు, క్రీడా శాఖల అదనపు బాధ్యతలు అప్పగించినందుకు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ అహ్మద్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ శారద, ఏఎంసీ డైరెక్టర్ సురేష్ గుప్తా, మధు, ప్రశాంత్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967